RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం – ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 229, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, గురువారం - 27 - నవంబర్ - 2025 , వెల రూ.5/-



## స్థానిక పోరుకు
# మోగిన నగారా

**1-11..14..17.. డిసెంబరులో**

**మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు**

**– నేటి నుంచే తొలి విడతకు నామినేషన్ల స్వీకరణ**

**– ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్**

**– అదే రోజు ఫలితాలు... షెడ్యూలు విడుదల**

హైదరాబాద్: తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల నగారా మోగింది. మూడు విడతల్లో డిసెంబరు 11, 14, 17 తేదీల్లో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూలు విడుదల చేసింది. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 వరకు పోలింగ్, అదే రోజు రెండు గంటల నుంచి ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడితో పాటు ఉప సర్పంచి ఎన్నికను సైతం నిర్వహిస్తారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని మంగళవారం తమ కార్యాలయంలో ఎన్నికల షెడ్యూలు, నిర్వహణ ప్రక్రియను వెల్లడించారు. ఎన్నికలకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ కూడా విడుదల చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి (కోడ్) అమల్లోకి వచ్చినట్లు తెలిపారు. అభ్యర్థులందరూ కోడ్‌ను కచ్చితంగా పాటించాలన్నారు. రాష్ట్రంలో 31 జిల్లాల్లోని 564 మండలాల్లో గల 12,728 పంచాయతీలు,



వివరాలు 2లో..

**రాష్ట్రంలోని ఓటర్లు**

| | |
|---|---|
| పురుషులు | 81,42,231 |
| స్త్రీలు | 85,12,455 |
| ఇతరులు | 500 |
| మొత్తం | 1,66,55,186 |

## హైదరాబాద్ దేశంలోనే ప్రధాన ఎయిరోస్పేస్,
# డిఫెన్స్ హబ్‌గా మారింది

- హైదరాబాద్‌లో సాఫ్రన్ ఎయిరోస్పేస్ ఫెసిలిటీ సెంటర్‌ను నెలకొల్పడం తెలంగాణ అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలుస్తుంది
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఢిల్లీ నుంచి వర్చువల్ గా ఈ సెంటర్‌ను ప్రారంభించారు
- బెంగుళూరు – హైదరాబాద్‌ను డిఫెన్స్ మరియు ఎయిరోస్పేస్ కారిడార్‌గా ప్రకటించాలని ప్రధానమంత్రి గారికి విజ్ఞప్తి చేశారు




హైదరాబాద్: హైదరాబాద్‌లో సాఫ్రన్ ఎయిరోస్పేస్ ఫెసిలిటీ సెంటర్‌ను నెలకొల్పడం తెలంగాణ అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఫ్రాన్స్‌కు చెందిన సాఫ్రన్ సంస్థ ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఇండియా హైదరాబాద్ జీఎంఆర్ ఎయిరోపార్క్ (ఎస్ఈజెడ్) లో నెలకొల్పిన ఫెసిలిటీ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. మిగతా.. 2లో



2లో

**తిరుమలకు రూ.9 కోట్ల**
## భారీ విరాళం..

**మరోసారి దాతృత్వం చాటుకున్న రామలింగరాజు మంతెన**

- తిరుమల పీఏసీల ఆధునికీకరణకు రూ.9 కోట్ల విరాళం
- ఎన్నారై రామలింగరాజు మంతెన నుంచి టీటీడీకి విరాళం
- కుమార్తె నేత్ర, అల్లుడు వంశీ పేరిట విరాళం అందజేత

# వేచి ఉండండి..
# మీకు నేను కాల్ చేస్తా

- సీఎం మార్పు ఊహాగానాలు.. మీకు నేను ఫోన్ చేస్తానని డీకే శివకుమార్‌కు రాహుల్ గాంధీ మెసేజ్
- రాహుల్ గాంధీని కలిసేందుకు డీకే శివకుమార్ ప్రయత్నాలు
- మరోసారి ఢిల్లీ వెళ్లనున్న డీకే శివకుమార్



కర్ణాటక : కర్ణాటకలో ముఖ్యమంత్రి పదవి అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రంగంలోకి దిగారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అధిష్ఠానం నిర్ణయమే అంతిమమని చెబుతున్నప్పటికీ, ఆ పదవిని దక్కించుకునేందుకు తీవ్రంగా ప్రయత్నాలు మిగతా.. 2లో

**42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి,**
# 17 శాతానికి తగ్గించారు

రిజర్వేషన్ల తగ్గింపు, ప్రజాధనం దుర్వినియోగంపై రాహుల్ గాంధీ స్పందించాలని డిమాండ్

కులగణన ఆదర్శమని రాహుల్ గాంధీ చెప్పారు

కానీ ఉన్న రిజర్వేషన్లు తగ్గించారని వ్యాఖ్య

హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ దందా చేస్తున్నారని ఆరోపణ



హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి, ఉన్న 24 శాతం నుంచి 17 శాతానికి తగ్గించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రిజర్వేషన్ల తగ్గింపు, ప్రజాధనం దుర్వినియోగంపై మిగతా.. 2లో




# ఎమ్మెల్యేగా నవీన్ కుమార్ ప్రమాణస్వీకారం

హైదరాబాద్: ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి వి. నవీన్ యాదవ్ ఈ రోజు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. శాసనసభలో రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ నవీన్ కుమార్ యాదవ్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం పనిచేస్తానని ఎలక్షన్ల సందర్భంగా తానిచ్చిన హామీలన్నీ నెరవేరుస్తానని తెలిపారు. రాజ్యాంగ దినోత్సవం రోజు ప్రమాణస్వీకారం చేయడం తన అదృష్టమని తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. ఎన్నికల్లో తనకు మద్ధతుగా నిలిచిన ఎంఐఎం పార్టీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, అజారుద్దీన్, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మిలతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

**వైట్‌హౌస్‌లో థ్యాంక్స్‌గివింగ్ వేడుక..**
## రెండు టర్కీ కోళ్లకు క్షమాభిక్ష పెట్టిన ట్రంప్

శ్వేతసౌధంలో ఘనంగా థ్యాంక్స్‌గివింగ్ డే వేడుకలు



2లో

రెండు టర్కీ కోళ్లకు క్షమాభిక్ష ప్రసాదించిన అధ్యక్షుడు ట్రంప్

వాడిల్, గోబుల్ అనే టర్కీలకు దక్కిన అభయం

# ఏపీ అసెంబ్లీలో
# అదరగొట్టిన విద్యార్థులు..

**నిజమైన సభను తలపించిన 'మాక్ అసెంబ్లీ'**

- రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమరావతిలో 'మాక్ శాసనసభ'
- 175 నియోజకవర్గాల నుంచి విద్యార్థులు పాల్గొని అసెంబ్లీ కార్యకలాపాలు నిర్వహణ
- స్పీకర్ ఎన్నిక, ప్రశ్నోత్తరాలు, బిల్లుల ఆమోదంతో ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన సభ
- రెండు కీలక బిల్లులపై వాడివేడి చర్చ.. ఆందోళనకు దిగిన ప్రతిపక్ష సభ్యులు
- పిల్లల కోసం భారత రాజ్యాంగం పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు





అమరావతి: చట్టాలు చేయడం ముఖ్యం కాదు, వాటిని పాటించడమే అత్యంత ప్రధానం. ప్రతిపక్షం లేవనెత్తిన సమస్యలకు ప్రభుత్వం నిర్మాణాత్మకంగా పరిష్కారం చూపినప్పుడే అది ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఈ స్ఫూర్తిని చాటుతూ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరావతిలోని రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్ పాఠశాల శాసనసభ' మిగతా.. 2లో



2లో

**లెక్చరర్ కాను.. ఎమ్మెల్యే అవుతానని చెప్పి గెలిచా**

- అసెంబ్లీలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు
- మాక్ అసెంబ్లీ నిర్వహించిన 175 నియోజకవర్గాల విద్యార్థులు
- మా ఎమ్మెల్యేల కన్నా మీరే బాగా చేశారన్న సీఎం చంద్రబాబు
- 28 ఏళ్లకే ఎమ్మెల్యే అయ్యానని గుర్తుచేసుకున్న సీఎం
- ఓటు హక్కు వజ్రాయుధంలాంటిదని విద్యార్థులకు పిలుపు

**అప్పుడు గూగుల్ తెచ్చారు...**
# ఈసారి ఏంటి?

**డిసెంబరు 6 నుంచి అమెరికాలో**
## మంత్రి లోకేశ్ పర్యటన...

మరోసారి అమెరికాలో మంత్రి నారా లోకేశ్ పర్యటన

డల్లాస్‌లో 8 వేల మంది ప్రవాసాంధ్రులతో భారీ సమావేశం

8, 9 తేదీల్లో అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కోలో పలు కంపెనీల ప్రతినిధులతో భేటీ.

ఏపీకి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఈ పర్యటన



అమరావతి: గత అమెరికా పర్యటనలో టెక్ దిగ్గజం గూగుల్‌ను ఆంధ్రప్రదేశ్‌కు తీసుకొచ్చిన రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, ఇప్పుడు మరోసారి అమెరికా పయనమయ్యారు. డిసెంబర్ 6 నుంచి ఆయన పర్యటన మిగతా.. 2లో

## ఆస్ట్రేలియా పార్లమెంట్ లో బురఖా వివాదం

దేశంలో బురఖాను నిషేధించాలని డిమాండ్ తో మహిళా సెనేటర్ వినూత్న నిరసన



2లో

బురఖా ధరించి పార్లమెంట్ కు హాజరైన సెనేటర్ పౌలిన్ హాన్ సన్

హాన్ సన్ తీరుపై మండిపడ్డ స్పీకర్..

ఫిబ్రవరి వరకు ఆమెపై సస్పెన్షన్ వేటు

## తాలిబన్లపై ఆశలు వదులుకున్నాం

**పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్**



2లో

- ఆఫ్ఘన్ తో ఉద్రిక్తతలు తగ్గేలా లేవన్న ఖవాజా ఆసిఫ్
- సంబంధాల పునరుద్ధరణ ప్రయత్నాలు విఫలమయ్యాయని వెల్లడి
- తాము బాంబు దాడులు చేశామన్న ఆరోపణల్లో నిజం లేదని వ్యాఖ్య

### గ్రామ పంచాయతీ ఎన్నికల

# నగారా మోగింది

రాష్ట్రంలో 31 జిల్లాల్లోని 564 మండలాల్లో గల 12,728 పంచాయతీలు, 1,12,242 వార్డులకు జరిగే ఎన్నికల్లో మొత్తం 1,66,55,186 మంది తమ ఓటు హక్కును వినియోగించుకుంటారన్నారు. బ్యాలట్ పద్ధతిలో జరిగే ఈ ఎన్నికల్లో నోటా కూడా ఉంటుందని చెప్పారు. హైకోర్టులో స్థానిక సంస్థల ఎన్నికలపై విచారణ పూర్తి కాకుండానే పంచాయతీ ఎన్నికల షెడ్యూలు జారీ చేయడం వల్ల న్యాయపరమైన చిక్కులు రావా అని రాణీ కుముదినిని విలేకరులు ప్రశ్నించగా ఆమె మౌనం దాల్చారు. అలాగే బీసీ రిజర్వేషన్లు తక్కువగా ఉన్నాయంటూ.. రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్నాయని కూడా ప్రస్తావించగా ఆమె జవాబివ్వలేదు.

ఎన్నికలు ఇలా...

తొలివిడతలో నవంబరు 27న సర్పంచి, వార్డు సభ్యుల ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ.. 27 నుంచి 29 వరకు నామినేషన్ల స్వీకరణ.. 30న పరిశీలన.. వీటిపై డిసెంబరు 1న వినతుల స్వీకరణ.. 2న పరిష్కారం. మూడో తేదీన నామినేషన్ల ఉపసంహరణ.. అభ్యర్థుల జాబితా వెల్లడి. 11న పోలింగ్, అదే రోజు ఫలితాల వెల్లడి. రెండో విడతకు నవంబరు 30న నోటికేషన్ జారీ.. అదే రోజు నుంచి డిసెంబరు 2 వరకు నామినేషన్ల స్వీకరణ... 3న పరిశీలన.. వీటిపై వినతులకు 4న అవకాశం.. 5న పరిష్కారం. ఆరో తేదీన నామినేషన్ల ఉపసంహరణ.. అభ్యర్థుల జాబితా వెల్లడి. 14న పోలింగ్, అదే రోజు ఫలితాల వెల్లడి.

మూడో విడతకు డిసెంబరు 3న నోటిఫికేషన్ జారీ.. అదే రోజు నుంచి 5 వరకు నామినేషన్ల స్వీకరణ.. 6న నామినేషన్ల పరిశీలన.. 7న వినతుల స్వీకరణ, 8న పరిష్కారం. తొమ్మిదో తేదీన నామినేషన్ల ఉపసంహరణ, అభ్యర్థుల జాబితా వెల్లడి. 17న పోలింగ్, అదే రోజు ఫలితాల వెల్లడి.

ప్రతి విడతలో వార్డు సభ్యుల ఫలితాలు ప్రకటించిన వెంటనే 2018, తెలంగాణ పంచాయతీ చట్టం, 15 (10) విభాగం మేరకు అదే రోజు ఉప సర్పంచి ఎన్నిక నిర్వహణ.

32 పంచాయతీలు, 292 వార్డులకు ఎన్నికల్లేవ్

న్యాయస్థానాలు వివిధ కేసుల్లో జారీ చేసిన స్టే ఆర్డర్లతో 32 గ్రామపంచాయతీలు, 292 వార్డుల్లో ఎన్నికల నిర్వహణను రాష్ట్ర ఎన్నికల సంఘం నిలిపివేసింది.. ములుగు జిల్లా మంగపేట మండలంలోని 25, కరీంనగర్ జిల్లా వి.సైదాపూర్ మండలంలోని రెండు, ఖమ్మం జిల్లా ఎన్కూరు మండలంలోని నాలుగు గ్రామ పంచాయతీలను, పెనుబల్లి మండలంలోని ఒక గ్రామ పంచాయతీని ఎన్నికల నోటిఫికేషన్ నుంచి మినహాయించింది. రాష్ట్రంలో 2019 జనవరిలో పంచాయతీ ఎన్నికలను నిర్వహించారు. వాటికి 2024 జనవరిలో పదవీకాలం పూర్తయింది. ఫిబ్రవరి నుంచి ప్రత్యేకాధికారులకు పాలనా బాధ్యతలు అప్పగించారు. బీసీలకు రిజర్వేషన్లను 42 శాతం పెంపుదలతో సెప్టెంబరు 29న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. అక్టోబరు 9న రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులతో ఎన్నికలు నిలిచిపోయాయి. తదుపరి సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 50 శాతం రిజర్వేషన్ల పరిమితి మేరకే ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి ఈ మేరకు ఎన్నికల సంఘానికి ఆదేశాలు ఇచ్చింది. దాంతో రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికలకు సమాయత్తమయింది. తెలంగాణ పల్లెల్లో మళ్లీ ఎన్నికల సందడి మొదలయింది.

పంచాయతీ ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేస్తున్న రాణీ కుముదిని ఏ దశలో ఎన్నంటే...

మొదటి దశలో 189 మండలాల్లోని 4,236 గ్రామాలు, 37,440 వార్డుల్లో.

రెండో దశలో 193 మండలాల్లోని 4,333 గ్రామాలు, 38,350 వార్డుల్లో.

మూడో విడతలో 182 మండలాల్లోని 4,159 గ్రామాలు, 36,452 వార్డుల్లో.

ఫిర్యాదుల స్వీకరణకు ఫోన్ నంబర్ 92400 21456

గ్రామ పంచాయతీల ఎన్నికలను పురస్కరించుకొని ఫిర్యాదులను, అర్జీలను స్వీకరించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసింది. గ్రీవెన్స్ మాడ్యూల్ పేరిట ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు చేయవచ్చని తెలిపింది. ఫిర్యాదుల స్వీకరణకు 92400 21456 ఫోన్ నంబర్ నిరంతరం పనిచేస్తుందని వెల్లడించింది.

### 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి,

# 17 శాతానికి తగ్గించారు

మొదటి పేజి తరువాయి

రిజర్వేషన్ల తగ్గింపు, ప్రజాధనం దుర్వినియోగంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో కులగణన దేశానికి ఆదర్శమని రాహుల్ గాంధీ అన్నారని, కానీ ఇప్పుడున్న రిజర్వేషన్లు కూడా తగ్గించారని విమర్శించారు. కేటీఆర్ వరంగల్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరంగల్ జిల్లా అంటేనే పత్తి పంటకు, అజంజాహీ మిల్లుకు పేరుగాంచిందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఈ జిల్లా పూర్వవైభవం కోల్పోయిందని అన్నారు. అలాంటి వరంగల్ జిల్లాలో కేసీఆర్ అతిపెద్ద టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేశారని తెలిపారు. వరంగల్‌కు మళ్లీ టెక్స్‌టైల్ హబ్ గుర్తింపు తెచ్చిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ దందా చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. 9,300 ఎకరాల పారిశ్రామిక భూములను విక్రయించి, రాహుల్ గాంధీకి తెలంగాణను ఏటీఎంగా చేయాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. హైదరాబాద్ నగరం లోపల ఉండే కాలుష్య కారక పరిశ్రమలను, ఫార్మా పరిశ్రమను తరలించడానికి ఫార్మా సిటీని తమ ప్రభుత్వం హయాంలో ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి రూ.5 లక్షల కోట్ల భూకుంభకోణానికి పాల్పడాలని చూస్తున్నారని మండిపడ్డారు. దీనిని తాము ఎట్టి పరిస్థితుల్లోనూ చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు.

# ఏపీ అసెంబ్లీలో అదరగొట్టిన విద్యార్థులు..

మొదటి పేజి తరువాయి

'ఆంధ్రప్రదేశ్ పాఠశాల శాసనసభ' ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. రాజ్యాంగ విలువలు, చట్టసభల కార్యకలాపాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్న విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వినూత్న ఆలోచనకు ఇది రూపం దాల్చింది. నిజమైన అసెంబ్లీని తలపించేలా సాగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ వాగ్ధాటితో, విషయ పరిజ్ఞానంతో అందరినీ ఆకట్టుకున్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల నుంచి 175 మంది విద్యార్థులను ఎంపిక చేసి ఈ మాక్ అసెంబ్లీని నిర్వహించారు. ఇందులో ముఖ్యమంత్రిగా ఎం. లీలా గౌతమ్, ప్రతిపక్ష నేతగా సౌమ్య, ఉపముఖ్యమంత్రిగా కోడి యోగి, విద్యాశాఖ మంత్రిగా చిన్మయి, స్పీకర్‌గా స్వాతి వ్యవహరించారు. సభాపతి ఎన్నిక నుంచి బిల్లుల ఆమోదం వరకు అన్ని ప్రక్రియలను విద్యార్థులే స్వయంగా నిర్వహించారు. అధికార, ప్రతిపక్షాల మధ్య వాదోపవాదాలు, సమస్యలపై చర్చలతో సభా కార్యక్రమాలు హోరాహోరీగా సాగాయి.

స్పీకర్ ఎన్నిక.. సభా గౌరవంపై హామీ

ముందుగా ప్రొటెం స్పీకర్ ఆధ్వర్యంలో సభ ప్రారంభమైంది. జాతీయ గీతాలాపన అనంతరం స్పీకర్ ఎన్నిక ప్రక్రియ చేపట్టారు. కోడూరు ఎమ్మెల్యేగా ఉన్న విద్యార్థి కే. లోకేశ్వర్ రెడ్డి.. కుమారి స్వాతి పేరును స్పీకర్ పదవికి ప్రతిపాదించగా, మరో సభ్యుడు బి. అనిల్ కుమార్ బలపరిచారు. స్వాతి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించగానే, ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత ఆమెను గౌరవంగా స్పీకర్ కుర్చీ వద్దకు తోడ్కొని వెళ్లారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. స్పీకర్ అధికార, ప్రతిపక్షాలకు సమానమని, సభా నిర్వహణలో పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ప్రతిపక్ష నేత స్పందిస్తూ.. "ప్రభుత్వం మెజారిటీతో మా గొంతు నొక్కాలని చూస్తే, మీరే మాకు రక్షణగా నిలవాలి" అని కోరారు. దీనికి స్పీకర్ బదులిస్తూ.. "ఈ కుర్చీకి కుడి, ఎడమలు ఉండవు. కేవలం రాజ్యాంగం, సభా నియమాలు మాత్రమే ఉంటాయి. ప్రతిపక్షానికి తగిన సమయం ఇస్తాను. సభా గౌరవాన్ని కాపాడటం మనందరి బాధ్యత" అని స్పష్టం చేశారు.

వాడివేడిగా ప్రశ్నోత్తరాలు.. మొబైల్ వ్యసనంపై చర్చ

స్పీకర్ ఎన్నిక తర్వాత ప్రశ్నోత్తరాల సమయం, జీరో అవర్ నిర్వహించారు. వ్యవసాయం, విద్య, హోం, క్రీడలు, పట్టణాభివృద్ధి వంటి పలు శాఖలకు సంబంధించి సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులుగా ఉన్న విద్యార్థులు సమాధానాలు ఇచ్చారు. ముఖ్యంగా, విద్యార్థుల్లో మొబైల్ వ్యసనంపై ఈ ఏడాది ఎన్ని కేసులు నమోదయ్యాయనే ప్రశ్నకు, వందల్లో కేసులు నమోదయ్యాయని విద్యాశాఖ మంత్రి తెలిపారు. బాధితులకు కౌన్సిలింగ్ ఇస్తున్నామని, డీ-అడిక్షన్ సెంటర్ల ఏర్పాటు పరిశీలనలో ఉందని చెప్పారు. అయితే, మంత్రి సమాధానంపై ప్రతిపక్ష సభ్యుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "ప్రభుత్వం వద్ద కచ్చితమైన లెక్కలు లేవు. మీరు పైలట్ సెంటర్లు తెరిచేలోగా విద్యార్థుల భవిష్యత్తు స్విచ్ ఆఫ్ అయిపోతుంది" అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. దీంతో సభలో కాసేపు గందరగోళం నెలకొంది. మంత్రి స్పందిస్తూ, "మేం విద్యార్థులను బాధితులుగా చూస్తున్నాం, మీరు అల్లరి మీద దృష్టిపెట్టారు" అంటూ బదులిచ్చారు.

బిల్లులపై రగడ.. రంగంలోకి మార్షల్స్

అనంతరం సభలో 'ఆంధ్రప్రదేశ్ పిల్లల ఆన్‌లైన్ భద్రత-సోషల్ మీడియా నియంత్రణ బిల్లు-2025', 'ఆంధ్రప్రదేశ్ విద్యార్థి పర్యావరణ పరిరక్షణ చట్టం-2025' అనే రెండు బిల్లులను ప్రవేశపెట్టారు. పర్యావరణ పరిరక్షణ బిల్లుపై ప్రతిపక్షం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటాలనే నిబంధన పిల్లలపై భారం మోపడమేనని ఆరోపిస్తూ ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లి నిరసన తెలిపారు. స్పీకర్ ఎంతగా విజ్ఞప్తి చేసినా వారు వెనక్కి తగ్గకపోవడంతో మార్షల్స్‌ను పిలవాల్సి వచ్చింది. మార్షల్స్ రంగప్రవేశం చేసి ఆందోళన చేస్తున్న సభ్యులను సభ నుంచి బయటకు పంపించారు. అనంతరం మూజువాణి ఓటింగ్ ద్వారా రెండు బిల్లులకు సభ ఆమోదం తెలిపింది.

పుస్తకావిష్కరణ.. విద్యార్థులతో మమేకమైన నేతలు

మాక్ అసెంబ్లీ ముగిసిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు సభకు హాజరయ్యారు. పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'భారత రాజ్యాంగం' పుస్తకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులతో కలిసి రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. మంత్రి నారా లోకేశ్ స్వయంగా విద్యార్థులకు శాసనసభ, శాసనమండలి హాళ్లను చూపించి, వాటి ప్రాముఖ్యతను వివరించారు. వారితో కలిసి భోజనం చేసి, ఫోటోలు దిగి వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ప్రజాస్వామ్య ప్రక్రియపై మరుపురాని అనుభూతిని అందించింది.

# వేచి ఉండండి.. మీకు నేను కాల్ చేస్తా

మొదటి పేజి తరువాయి

తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సమయంలో డీకే శివకుమార్‌కు రాహుల్ గాంధీ పంపిన సందేశం ఆసక్తికర చర్చకు దారితీసింది. రాహుల్ గాంధీ విదేశాల్లో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి మార్పుపై ఊహాగానాలు ఎక్కువయ్యాయి. డీకే శివకుమార్ కూడా ఈ విషయంపై రాహుల్ గాంధీతో నేరుగా మాట్లాడేందుకు ప్రయత్నించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే, 'వేచి ఉండండి. నేను మీకు కాల్ చేస్తాను' అని రాహుల్ గాంధీ ఆయనకు సందేశం పంపినట్టుగా వార్తలు వచ్చాయి. సిద్ధరామయ్య పూర్తికాలం ముఖ్యమంత్రిగా కొనసాగుతారని డీకే శివకుమార్ చెబుతున్నప్పటికీ, ఆయన ముఖ్యమంత్రి పదవి కోసం ప్రయత్నాలు చేస్తునే ఉన్నారు. మరోసారి ఆయన ఢిల్లీకి వెళ్లేందుకు సిద్ధమైనట్లు సమాచారం. సోనియా గాంధీని కలిసేందుకు ఆయన ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. కర్ణాటకలో నాయకత్వ మార్పుపై ఊహాగానాలు వస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ ఢిల్లీ పెద్దలు ఈ ప్రచారాన్ని ఖండించారు. ఈ ఊహాగానాలకు ముగింపు పలకాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా ఢిల్లీ పెద్దలకు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో డిసెంబర్ 1వ తేదీలోపు అధిష్ఠానం ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకుంటుందని తెలుస్తోంది. ఈ అంశంపై చర్చించేందుకు పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ త్వరలో సమావేశం కానున్నారని సమాచారం.

### హైదరాబాద్ దేశంలోనే ప్రధాన ఎయిరోస్పేస్,

# డిఫెన్స్ హబ్‌గా మారింది

మొదటి పేజి తరువాయి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఢిల్లీ నుంచి వర్చువల్ గా ఈ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, హైదరాబాద్ దేశంలోనే ప్రధాన ఎయిరోస్పేస్, డిఫెన్స్ హబ్‌గా మారిందని చెప్పారు. ఈ అంశాలను పరిగణలోకి తీసుకుని బెంగుళూరు - హైదరాబాద్‌ను డిఫెన్స్ మరియు ఎయిరోస్పేస్ కారిడార్‌గా ప్రకటించాలని ప్రధానమంత్రి గారికి విజ్ఞప్తి చేశారు. ఎయిరోస్పేస్ రంగంలో ముఖ్యంగా వాటి నిర్వహణ, మరమ్మత్తులు, ఓవర్‌హాల్ వంటి సదుపాయాలతో పాటు పరికరాల తయారీ, పరిశోధన, అభివృద్ధి రంగాల్లో సాఫ్రన్, బోయింగ్, ఎయిర్ బస్, టాటా, భారత్ ఫోర్జ్ వంటి సంస్థలు హైదరాబాద్‌ను కేంద్రంగా ఎంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. "తెలంగాణపై ఎంతో నమ్మకంతో Safran గ్రూపు తన ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటుకు హైదరాబాద్‌ను ఎంపిక చేసుకున్నందుకు ఆ సంస్థకు మా అభినందనలు. ఈ సెంటర్ ఏర్పాటు ఎయిరోస్పేస్, రక్షణ రంగంలో తెలంగాణ అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలుస్తుంది. ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసులను అందించడంలో దేశంలోనే ఇది మొట్టమొదటి సెంటర్. ఈ ఫెసిలిటీ సెంటర్‌తో పాటు సాఫ్రన్‌కు చెందిన ఎం88 మిలటరీ ఇంజిన్ల నిర్వహణ, మరమత్తులు, ఓవర్ హాల్ (ఎంఆర్ఓ) కు శంకుస్థాపన చేసుకోవడం సంతోషకరమైన పరిణామం. ఈ ఎంఆర్ఓ భారత వైమానిక దళం, నావికాదళానికి ఎంతో ఉపయోగపడుతుంది. సాఫ్రన్ దాదాపు 1300 కోట్ల రూపాయల ప్రారంభ పెట్టుబడితో ఏర్పాటు చేసిన ఈ సెంటర్ ద్వారా వెయ్యి మందికిపైగా నైపుణ్యం కలిగిన సాంకేతిక నిపుణులు, ఇంజనీర్లకు ఉపాధి లభిస్తుంది. పెట్టుబడులను ఆహ్వానించడం, పారిశ్రామికాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రగతిశీల విధానాలను అవలంభిస్తోంది. తెలంగాణ అమలు చేస్తోన్న ఎస్ఎంఈ విధానం దేశంలోనే అత్యుత్తమమైన వాటిల్లో ఒకటిగా నిలిచింది. ఇక్కడి ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు, ఎయిరోస్పేస్ పార్కులు, ఎస్ఈజెడ్‌లు ప్రపంచ స్థాయి ప్రముఖ కంపెనీల నుంచి భారీ పెట్టుబడులను ఆకర్షించాయి. ఎయిరోస్పేస్ రంగంలో గతేడాది ఎగుమతులు రెట్టింపయ్యాయి. గడిచిన 9 నెలల కాలంలో ఎగుమతులు 30 వేల కోట్లకు పైగా చేరుకుని, మొదటిసారి ఫార్మా ఎగుమతులను అధిగమించడం గమనార్హం. ఎయిరోస్పేస్ రంగంలో తెలంగాణ కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నుంచి అవార్డును పొందింది. రాష్ట్రంలో నెలకొల్పిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా విమానాల నిర్వహణ అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చే అంశంపై ప్రభుత్వం దృష్టి పెడుతోంది. నైపుణ్యతను మెరుగుపరచడానికి టాటా టెక్నాలజీస్ సంస్థ భాగస్వామ్యంతో రాష్ట్రంలోని 100 ఐటీఐలను అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్లుగా తీర్చిదిద్దాం. ప్రపంచ దేశాల్లోనే అగ్రశ్రేణి నగరాలతో పోటీ పడాలన్న సంకల్పంతో హైదరాబాద్ విమానాశ్రయం సమీపంలో 30 వేల ఎకరాల విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం. తెలంగాణ సమగ్ర అభివృద్ధి కోసం స్పష్టమైన ప్రణాళికను ఆవిష్కరించడానికి డిసెంబర్ 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు అందరినీ ఆహ్వానిస్తున్నాం. భారత లక్ష్యాలను చేరుకోవడంలో భాగస్వామిగా ఉండాలని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం.." అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సాఫ్రన్ గ్రూప్ చైర్మన్ రాస్ మెకలెన్స్, సీఈఓ, డైరెక్టర్ ఒలివర్ అంద్రీస్, ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్స్ సీఈవో స్టీఫేన్ క్యూయెల్, జీఎంఆర్ గ్రూపు సంస్థల చైర్మన్ జీఎం రావు తో పాటు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## అప్పుడు గూగుల్ తెచ్చారు... ఈసారి ఏంటి?

మొదటి పేజి తరువాయి

డిసెంబర్ 6 నుంచి ఆయన పర్యటన ప్రారంభం కానుండటంతో, ఈసారి రాష్ట్రానికి ఏ భారీ పరిశ్రమను తీసుకువస్తారనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఈ పర్యటన సాగనుంది. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెట్టుబడుల ఆకర్షణపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సు దీనికి నిదర్శనంగా నిలుస్తోంది. ఈ సదస్సు ద్వారా రాష్ట్రానికి ఏకంగా రూ.13 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు సాధించడంలో మంత్రి లోకేశ్ కీలక పాత్ర పోషించారు. అదే స్ఫూర్తితో ఇప్పుడు మరిన్ని అంతర్జాతీయ కంపెనీలను ఏపీ వైపు చూసేలా చేసేందుకు ఆయన అమెరికాలో పర్యటించనున్నారు. గత పర్యటనలో సాధించిన గూగుల్ పెట్టుబడి (రూ.1.25 లక్షల కోట్లు) రాష్ట్ర పారిశ్రామిక వర్గాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈసారి కూడా అలాంటిదే మరో విజయం సాధిస్తారనే అంచనాలున్నాయి. ఖరారైన షెడ్యూల్ ప్రకారం, డిసెంబర్ 6 నుంచి 9వ తేదీ వరకు లోకేశ్ అమెరికాలో పర్యటిస్తారు. తొలిరోజు డల్లాస్‌లో 'తెలుగు కమ్యూనిటీ విత్ నారా లోకేశ్' అనే కార్యక్రమంలో పాల్గొంటారు. డల్లాస్ సమీపంలోని గార్లాండ్‌లో ఉన్న కర్టిస్ కల్వెల్ సెంటర్‌లో సుమారు 8 వేల మంది ప్రవాసాంధ్రులతో ఒక భారీ సభను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి అమెరికాలోని వివిధ నగరాలతో పాటు కెనడా నుంచి కూడా పలువురు హాజరవుతారని అంచనా. ఈ సమావేశానికి ఎన్నారై టీడీపీ, బీజేపీ, జనసేన శ్రేణులు కీలక పాత్ర పోషిస్తున్నాయి. అనంతరం డిసెంబర్ 8, 9 తేదీల్లో శాన్‌ఫ్రాన్సిస్కోలో పలు దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో లోకేశ్ సమావేశమవుతారు. గత పర్యటనలో మైక్రోసాఫ్ట్, టెస్లా, అమెజాన్, యాపిల్, ఎన్విడియా వంటి 100కు పైగా దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో ఆయన భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలు, ప్రభుత్వ ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ విధానాలను వారికి వివరించారు. పారిశ్రామికవేత్తలతో సమావేశమైన ప్రతిసారీ, ఏపీలో ఉన్న వనరులను లోకేశ్ ప్రముఖంగా ప్రస్తావించారు. 974 కిలోమీటర్ల సువిశాల తీరప్రాంతం, దానికి అనుసంధానంగా ఉన్న రోడ్డు, వాయు మార్గాలు, రాబోయే 18 నెలల్లో ప్రారంభం కానున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, కొత్తగా అందుబాటులోకి రానున్న మూలపేట, కాకినాడ గేట్‌వే, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టుల గురించి వివరించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నిపుణులను తయారు చేసేందుకు దేశంలోనే తొలిసారిగా చేపట్టిన 'స్కిల్ సెన్సస్', అమరావతిలో ఏర్పాటు చేయనున్న ఏఐ యూనివర్సిటీ వంటి అంశాలు పెట్టుబడిదారులను ఆకర్షించాయి.

## నెంబర్ 1గా ఉన్న ఏపీ ఈ పరిస్థితికి దిగజారింది: వైఎస్ జగన్

వైఎస్సార్ జిల్లా: ఏపీలో రైతుల పరిస్థితి దారుణంగా ఉందని.. కూటమి పాలనలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదని.. అరటి పంట రైతుల పరిస్థితి మరీ అధ్వాన్నంగా తయారైందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం పులివెందుల బ్రహ్మణపల్లిలో అరటి తోటలను పరిశీలించిన ఆయన.. రైతుల నుంచి పంట నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.. "మా హయాంలో అరటి పంట టన్ను రూ.30 వేలకు పలికింది. 3 లక్షల టన్నుల పంటను ఎక్స్‌పోర్ట్ చేశాం(కరోనా టైంలోనూ పంట ఉత్పత్తితో లాభాలతో మీసం మెలేశామని కొందరు రైతులు చెప్పడం గమనార్హం). అరటి ఎక్స్‌పోర్ట్ కోసం అనంతపురం-ఢిల్లీ, తాడిపత్రి-ముంబైకి రైళ్లు నడిపాం. కేంద్రం నుంచి అవార్డులు తీసుకున్నాం. కానీ, ఇప్పుడు ఆ ఊసే లేదు. టన్ను రూ.2 వేలకు కూడా కొనేవాడు లేడు. పంట చెట్టు మీదే మాగిపోతోంది. నెంబర్ వన్‌లో ఉన్న రాష్ట్రం ఈ పరిస్థితికి ఎందుకు దిగజారింది?.. కూటమి ప్రభుత్వానికి రైతులపై ప్రేమ లేదు. ఈ 17 నెలల కాలంలో 16 విపత్తులొచ్చాయి. కానీ, రైతులకు కనీస సాయం కూడా అందలేదు. గతంలో మా హయాంలో సీజన్ ముగిసేలోపు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చేవాళ్లం. చంద్రబాబు ప్రభుత్వం ఇప్పటిదాకా ఇన్‌పుట్ సబ్సిడీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఏపీలో రైతుల పరిస్థితి దారుణంగా తయారైంది అని ఆవేదన వ్యక్తం చేశారాయన. "వ్యవసాయమే దండగ అని చంద్రబాబు నమ్ముతున్నారు. అన్నదాత సుఖీభవ కింద రూ.40 వేలు ఇస్తామని.. రూ.10 వేలు కూడా ఇవ్వడం లేదు. ఆఖరికి ఎరువులు సైతం బ్లాక్‌లో కొనాల్సిన పరిస్థితి నెలకొంది. ఇందుకుగానూ ఆయనకు తప్పకుండా రైతుల ఉసురు తలుగుతుందన్నారు. కూటమి సర్కార్ బంగాళాఖాతంలో కలిసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి" అని జగన్ ధ్వజమెత్తారు. ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజ్‌ను విద్యుత్ ఆదా పేరిట మూసివేయడంపై వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్న కోల్డ్‌స్టోరేజ్‌లు కూడా వాడుకోవడం లేదని అన్నారు. వైస్సార్సీపీ హయాంలో వ్యవసాయం అనేది ఒక పండుగలా జరిగిందని.. చంద్రబాబు సీఎం అయ్యాక ఈ రంగం తిరోగమనంలో పయనిస్తోందని అన్నారు.

## లెక్చరర్ కాను.. ఎమ్మెల్యే అవుతానని చెప్పి గెలిచా

అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ప్రాంగణంలో ఈరోజు సంవిధాన్ దివస్ (రాజ్యాంగ దినోత్సవం) వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా 175 నియోజకవర్గాల నుంచి ఎంపికైన విద్యార్థులు నిర్వహించిన 'మాక్ అసెంబ్లీ' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మాక్ అసెంబ్లీని తిలకించిన అనంతరం సీఎం చంద్రబాబు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు సభను నడిపిన తీరు అద్భుతంగా ఉందని ప్రశంసించారు. "మా ఎమ్మెల్యేలు కొన్నిసార్లు తడబడతారు. కానీ, మీరు మాత్రం ఏమాత్రం తడబడకుండా ఎంతో ఆత్మవిశ్వాసంతో మాట్లాడారు. మీ ప్రతిభ అభినందనీయం" అని అన్నారు. బాధ్యత, చైతన్యం పెంచేందుకే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా తన రాజకీయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్నారు. "28 ఏళ్లకే నేను ఎమ్మెల్యే అయ్యాను. లెక్చరర్ ఉద్యోగంలో చేరమని మా వైస్ ఛాన్సలర్ అడిగితే, నేను ఎమ్మెల్యే అవుతానని చెప్పి 1978లో గెలిచి చూపించాను" అని తెలిపారు. నిరంతర శ్రమ, సంక్షోభాలను ధైర్యంగా ఎదుర్కోవడం వల్లే తొమ్మిదిసార్లు ఎమ్మెల్యేగా, చిన్న వయసులోనే మంత్రిగా, ముఖ్యమంత్రిగా ఎదిగానని వివరించారు. రాజ్యాంగం దేశానికి ఆత్మలాంటిదని చంద్రబాబు పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ముందుచూపుతో అద్భుతమైన రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు. "రాజ్యాంగం ఎంత గొప్పదైనా దాన్ని అమలు చేసేవారు మంచివారు కాకపోతే చెడు ఫలితాలు వస్తాయి. అమలు చేసేవారు మంచివారైతే చెడు రాజ్యాంగమైనా మంచి ఫలితాలను ఇస్తుంది" అని అంబేద్కర్ చెప్పిన మాటలను ఆయన గుర్తుచేశారు. ప్రతి ఒక్కరికీ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ఒక వజ్రాయుధమని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

# తాలిబన్లపై ఆశలు దులుకున్నాం

పాకిస్థాన్: పాకిస్థాన్, అఫ్ఘనిస్థాన్ మధ్య సంబంధాలు మరింత క్షీణించాయి. తాలిబన్లపై తమకు ఇక ఎలాంటి ఆశలు లేవని, ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గే అవకాశాలు కనిపించడం లేదని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జియో న్యూస్‌కు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాలు వెల్లడించారు. 2021లో అఫ్ఘానిస్థాన్‌లో తాలిబన్లు అధికారం చేపట్టిన నాటి నుంచి వారితో సంబంధాలను పునరుద్ధరించుకోవడానికి చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయని ఆసిఫ్ అంగీకరించారు. సరిహద్దుల్లో కాల్పుల విరమణ, ఉగ్రవాదం వంటి కీలక అంశాలపై ఇటీవల జరిగిన శాంతి చర్చలు కూడా ఎలాంటి ఫలితం ఇవ్వలేదని ఆయన గుర్తుచేశారు. ఇదిలా ఉండగా, బుధవారం తెల్లవారుజామున పాకిస్థాన్ తమ భూభాగంపై బాంబు దాడులు చేసిందంటూ అఫ్ఘన్ తాలిబన్ ప్రభుత్వ ప్రతినిధి జబీవుల్లా చేసిన ఆరోపణలను ఖవాజా ఆసిఫ్ తీవ్రంగా ఖండించారు. ఈ ఆరోపణల్లో ఏమాత్రం వాస్తవం లేదని కొట్టిపడేశారు. శాంతి చర్చలు విఫలం కావడం, ఇరుపక్షాల నుంచి వస్తున్న ఆరోపణలు, ప్రత్యారోపణలతో పాక్-అఫ్ఘాన్ మధ్య సంబంధాలు ఇప్పట్లో చక్కబడే సూచనలు కనిపించడం లేదని తాజా పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి.

## ఆస్ట్రేలియా పార్లమెంట్ లో బురఖా వివాదం

ఆస్ట్రేలియా: ఆస్ట్రేలియా పార్లమెంట్ లో బురఖాపై వివాదం నెలకొంది. దేశంలో బురఖాను నిషేధించాలని డిమాండ్ చేస్తూ ఓ మహిళా సెనేటర్ బురఖా ధరించి పార్లమెంట్ కు హాజరుకావడంపై తోటి సభ్యులు అభ్యంతరం తెలిపారు. బురఖాను నిషేధించాలన్న ఆమె ప్రతిపాదనను తిరస్కరించారు. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన స్పీకర్.. సదరు సెనేటర్ ను మూడు నెలల పాటు సస్పెండ్ చేశారు.

అసలు ఏం జరిగిందంటే..

ఆస్ట్రేలియాలో బురఖాను, ముఖాన్ని పూర్తిగా కప్పి ఉంచే వస్త్రాలను నిషేధించాలని డిమాండ్ చేస్తూ సెనేటర్ పౌలిన్ హాన్ సన్ (71) పార్లమెంట్ లో ఓ బిల్లును ప్రవేశ పెట్టారు. ఈ బిల్లుపై చర్చకు కూడా తోటి సెనేటర్లు అంగీకరించకపోవడంపై మండిపడ్డ హాన్ సన్.. దీనికి నిరసనగా తల నుంచి పాదం వరకు కప్పి ఉంచే బురఖా ధరించి పార్లమెంట్ కు వచ్చారు. అయితే, బురఖాలో సమావేశాలకు హాజరుకావడం పార్లమెంట్ తో పాటు తోటి సెనేటర్లను అవమానించడమేనని, హాన్ సన్ తీరు తీవ్ర అభ్యంతరకరంగా ఉందని మిగతా సెనేటర్లు విమర్శించారు. హాన్ సన్ తీరుపై స్పీకర్ కూడా మండిపడ్డారు. వెంటనే సభకు క్షమాపణ చెప్పాలని ఆదేశించారు. దీనికి హాన్ సన్ ససేమిరా అనడంతో స్పీకర్ ఆమెను ఫిబ్రవరి వరకూ సస్పెండ్ చేశారు.

## వైట్‌హౌస్‌లో థ్యాంక్స్‌గివింగ్ వేడుక.. రెండు టర్కీ కోళ్లకు క్షమాభిక్ష పెట్టిన ట్రంప్

అమెరికా: అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్‌లో థ్యాంక్స్‌గివింగ్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఏటా కొనసాగే సంప్రదాయంలో భాగంగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండు టర్కీ కోళ్లకు క్షమాభిక్ష ప్రసాదించారు. నార్త్ కరోలినాకు చెందిన వాడిల్, గోబుల్ అనే పేరున్న ఈ రెండు టర్కీలకు ఆయన అభయమిచ్చారు. అధ్యక్ష భవనంలోని రోజ్‌గార్డెన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ట్రంప్ తన అర్ధాంగి మెలానియాతో కలిసి హాజరయ్యారు. 'ది నేషనల్ థ్యాంక్స్‌గివింగ్ టర్కీ' పేరుతో నిర్వహించిన ఈ వేడుకకు వాడిల్, గోబుల్ ప్రత్యేక అతిథులుగా రావాల్సి ఉంది. అయితే, కార్యక్రమంలో వాడిల్ మాత్రమే ప్రత్యక్షంగా పాల్గొంది. అయినప్పటికీ, అధ్యక్షుడు ట్రంప్ ఈ రెండు టర్కీలకూ క్షమాభిక్ష మంజూరు చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ వేడుకల్లో ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ దంపతులు, ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. అమెరికాలో థ్యాంక్స్‌గివింగ్ సందర్భంగా అధ్యక్షులు టర్కీలకు క్షమాభిక్ష పెట్టడం చాలా ఏళ్లుగా ఒక ఆనవాయతీగా వస్తోంది. ఈ క్షమాభిక్షతో ఈ రెండు కోళ్లను వధించకుండా వాటిని సంరక్షిస్తారు. అబ్రహం లింకన్ కాలం నుంచి వస్తున్న ఈ సంప్రదాయాన్ని 1963లో జాన్ ఎఫ్ కెన్నడీ అధికారికంగా ప్రారంభించారు. అప్పటి నుంచి ప్రశాంతంగా జరిగే ఈ వేడుకను ట్రంప్ తన రాజకీయ ప్రసంగానికి వేదికగా మార్చుకున్నారు. ఈ సందర్భంగా ట్రంప్ డెమొక్రాట్లను, నేరాలను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇల్లినాయిస్ గవర్నర్ జేబీ ప్రిట్జ్‌కర్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేస్తూ, చికాగోలో నేరాలను అరికట్టడానికి తనకు అవకాశం ఇవ్వడం లేదని ఆరోపించారు. గత ఏడాది అధ్యక్ష హోదాలో జో బైడెన్ టర్కీకి క్షమాభిక్ష పెట్టింది స్వయంగా కాదని, ఆటోపెన్ (యంత్రం) ద్వారా సంతకం చేశారని, కాబట్టి ఆ క్షమాభిక్ష చెల్లదని ఒక కుట్ర సిద్ధాంతాన్ని లేవనెత్తారు. టర్కీలకు డెమొక్రాటిక్ నేతలు చక్ షూమర్, నాన్సీ పెలోసీ పేర్లు పెట్టాలనుకున్నానని, కానీ ఒకవేళ అలా పెడితే "వారిద్దరినీ నేను ఎప్పటికీ క్షమించలేను" కాబట్టి విరమించుకున్నానని వ్యంగ్యంగా అన్నారు. అనంతరం ఆర్థిక వ్యవస్థపై మాట్లాడుతూ, "గుడ్ల ధరలు మార్చి నుంచి 86 శాతం తగ్గాయి. గ్యాసోలిన్ ధర త్వరలో గ్యాలన్‌కు 2 డాలర్లకు చేరువవుతుంది" అని ప్రకటించారు. అయితే, గుడ్ల ధరలు రికార్డు స్థాయి నుంచి తగ్గినా, ఇతర నిత్యావసరాల ధరలు ఇంకా పెరుగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం గ్యాసోలిన్ సగటు ధర 3.10 డాలర్లుగా ఉంది.

## తిరుమలకు రూ.9 కోట్ల భారీ విరాళం..

### మరోసారి దాతృత్వం చాటుకున్న రామలింగరాజు మంతెన

తిరుపతి: తిరుమల శ్రీవారికి ప్రవాస భారతీయుడు రామలింగరాజు మంతెన రూ.9 కోట్ల భారీ విరాళాన్ని అందజేశారు. తిరుమలలోని పీఏసీ 1, 2, 3 యాత్రికుల వసతి సముదాయాల ఆధునికీకరణ పనుల కోసం ఈ విరాళాన్ని అందించినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) తెలిపింది. తన కుమార్తె నేత్ర, అల్లుడు వంశీ పేరిట ఆయన ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు మాట్లాడుతూ, సామాన్య భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే గొప్ప సంకల్పంతో ముందుకు వచ్చిన దాతకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ రామలింగరాజు నుంచి ఇలాంటి గొప్ప విరాళాలు అందుతాయని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అప్పల నాయుడు, టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు. రామలింగరాజు మంతెన టీటీడీకి భారీగా విరాళం ఇవ్వడం ఇది రెండోసారి. గతంలో 2012వ సంవత్సరంలోనూ ఆయన రూ.16 కోట్లను విరాళంగా అందజేశారు. కాగా, ఇటీవల ఆయన కుమార్తె నేత్ర, ఎన్నారై వంశీ గాదిరాజుల వివాహం ఉదయ్‌పూర్‌లో అంగరంగ వైభవంగా జరిగిన విషయం తెలిసిందే.

## జీహెచ్ఎంసీలో 27 నగర, పురపాలికల విలీనం

హైదరాబాద్: హైదరాబాద్ మహా నగరం మరింత విస్తరించి బృహత్ నగరంగా మారనుంది. బాహ్య వలయ రహదారి(ఓఆర్ఆర్) లోపల, దాన్ని ఆనుకుని బయట ఉన్న 27 నగర, పురపాలక సంఘాలను గ్రేటర్ హైదరాబాద్ నగరపాలక సంస్థ(జీహెచ్ఎంసీ)లో విలీనం చేయాలని రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. వీటిని విలీనం చేసేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలంది. అందుకు అవసరమైన జీహెచ్ఎంసీ చట్టం, తెలంగాణ మున్సిపల్ చట్టాలకు సవరణలు చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. విలీన ప్రక్రియ ముగిశాక... ఐదు జిల్లాలు, 47 మండలాలు, 311 గ్రామాల పరిధిలో ఆరు పార్లమెంటు స్థానాలు, 28 అసెంబ్లీ స్థానాలతో దేశంలోనే అతి పెద్ద నగరంగా హైదరాబాద్ విస్తరించబోతోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయాలు తీసుకున్నట్లు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... "తెలంగాణ కోర్ అర్బన్ ఏరియా పరిధిలో ఉన్న పురపాలక, నగరపాలక సంస్థలన్నింటినీ విలీనం చేసి జీహెచ్ఎంసీని బృహత్ నగరంగా విస్తరిస్తాం. ఈ ప్రతిపాదన చాలా సంవత్సరాలుగా ఉంది. ప్రజాప్రభుత్వం దాన్ని అమలు చేస్తోంది. నగరంలో ప్రజల నుంచి వసూలు చేస్తున్న పన్నులు, వారికి కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, అందిస్తున్న పరిపాలన పూర్తిగా ఒకేవిధంగా ఉండాలనే సంకల్పంతోనే ఈ మహా విలీనం ప్రక్రియ చేపట్టాం. విలీనం పూర్తయ్యాక బృహత్ నగరాన్ని ఎన్ని కార్పొరేషన్లు విభజించాలి... ఏవిధంగా చేయాలనే నిర్ణయాలను ప్రస్తుతం ఏమీ తీసుకోలేదు. జీహెచ్ఎంసీ ప్రస్తుత నగరపాలక సంస్థ పదవీ కాలం వచ్చే ఏడాది ఫిబ్రవరితో ముగుస్తుంది. అనంతరం 27 పట్టణ స్థానిక సంస్థల విలీనానికి చట్ట సవరణలు చేస్తాం. ఆ తర్వాతే ఎన్నికలు ఉంటాయి" అని శ్రీధర్‌బాబు వివరించారు. బృహత్ నగరంలో పరిపాలన సాఫీగా జరిగేందుకు తీసుకోవాల్సిన ఏర్పాట్లు చేయాలని మంత్రివర్గం ఉన్నతాధికారులను ఆదేశించింది.

### సువిశాల నగరం

ప్రస్తుతం జీహెచ్ఎంసీ జనాభా 1.45 కోట్లు. ఓఆర్ఆర్ వరకు నగరాన్ని విస్తరిస్తే దాదాపు 1.70 కోట్లకు చేరుతుంది. త్వరలో కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న జనగణనలో అది రెండు కోట్లుగా తేలే అవకాశముందని నిపుణుల అంచనా. అప్పుడు దేశంలోని పలు చిన్న రాష్ట్రాలతో పోలిస్తే కొత్తగా ఏర్పడే బృహత్ హైదరాబాద్ నగర జనాభానే అధికంగా ఉంటుంది. మరోవైపు ఓఆర్ఆర్ వరకు ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తుల వివరాలపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అధ్యయనం ప్రారంభించింది. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతం విలీన ప్రక్రియ రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం కోసం ఎదురు చూస్తుండగానే... శివారు ప్రాంతాల విలీన ప్రక్రియ పట్టాలెక్కడం గమనార్హం

## బాధ్యతలు చేపట్టిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ పాలక వర్గం బాధ్యులు





ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన పాలకవర్గ సభ్యులు బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. తొలుత పూజ కార్యక్రమాన్ని నిర్వహించి బాధ్యతలు స్వీకరించారు. అధ్యక్షులుగా కురువెళ్ళ ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా సోమ నరసింహారావు( జీ వై నరేష్ ), ఉపాధ్యక్షులుగా బత్తిని నరసింహారావు( బి ఎన్ ), సహాయ కార్యదర్శిగా బాదె రమేష్(రవి), కోశాధ్యక్షులుగా తల్లాడ రమేష్ , సెంట్రల్ ఈసీ సభ్యులుగా మాటేటి కిరణ్ కుమార్ , రాయపూడి రవికుమార్ , వంగవీటి హరీష్ ,సుఖాసి శేషగిరిరావు , పోట్ల రామనాథం లు పదవీ బాధ్యత స్వీకరించారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు చిన్ని కృష్ణారావు , కొప్పు నరేష్ కుమార్ ,మాజీ ప్రధాన కార్య దర్శులు మెంతుల శ్రీశైలం, గుర్రం ఉమామహేశ్వర రావు , భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి లు , అన్ని శాఖల అధ్యక్ష,కార్యదర్శులు జనరల్ కార్యవర్గ సభ్యులు,సర్వ సభ్యులు పాల్గొన్నారు.





## భారతదేశం లో రాజ్యాంగానికి పరమోన్నత స్థానం

### ' విజ్ఞాన్ ' లో రాజ్యాంగ దినోత్సవం




ఖమ్మం , ఇల్లందు, నేటి శుభోదయ ::: ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగమైన భారత రాజ్యాంగం మహోన్నతమైనదని, దేశం లో రాజ్యాంగానిది పరమోన్నత స్థానమని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి సూర్యనారాయణ పేర్కొన్నారు. నవంబర్ 26 వ తేదీ రాజ్యాంగ దినోత్సవం ( సంవిధాన్ దివస్ ) సందర్భంగా ఇల్లందు లోని 13 వ నెంబర్ బస్తీ లో గల ' 'విజ్ఞాన్ ' విద్యా సంస్థ లో బుధవారం నిర్వహించిన సమావేశం లో సూర్యనారాయణ మాట్లాడుతూ భారతదేశంలో ప్రతీ సంవత్సరం నవంబర్ 26 వ తేదీన రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటామని, దేశ సర్వోత్కృష్ట చట్టమైన రాజ్యాంగాన్ని స్వీకరించిన రోజును గుర్తుచేసుకోటానికి ఈ దినోత్సవాన్ని పాటిస్తామని తెలిపారు. 1949 నవంబర్ 26 న రాజ్యాంగసభ రాజ్యాంగాన్ని ఆమోదించి స్వీకరించిందని, తదుపరి 1950 జనవరి 26 వ తేదీన పూర్తిగా అమలులోకి వచ్చిందని, ఆ రోజున గణతంత్ర దినోత్సవం గా ( రిపబ్లిక్ డే ) జరుపుకుంటామని ఆయన అన్నారు. ఈ రాజ్యాంగ నిర్మాణానికి రాజ్యాంగసభ కు రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల సమయం పట్టిందని, రాజ్యాంగ నిర్మాత డా బి ఆర్ అంబేద్కర్ ముసాయిదా కమిటీ కి అధ్యక్షత వహించారని, ప్రభుత్వ నిర్మాణం, పరిపాలన, శాసన, కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థ ల ఏర్పాటు వాటి అధికార బాధ్యతలు , వాటి మధ్య సమన్వయం రాజ్యాంగం నిర్దేశిస్తుందని తెలిపారు.' విజ్ఞాన్' విద్యాసంస్థ చీఫ్ సంతోష్ కుమార్ తివారి మాట్లాడుతూ పది సంవత్సరాలక్రితం వరకు ఈ రోజుని న్యాయ దినోత్సవం గా జరిపేవారని, 2015 నుండి డా అంబేద్కర్ జయంతి సందర్భంగా రాజ్యాంగ దినోత్సవం గా జరుపుకోవాలని భారతప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. సామాజిక ఆర్థిక రాజకీయ భేదాలు లేకుండా దేశప్రజలందరికీ స్వేచ్ఛ , సమానత్వం , ప్రాథమిక హక్కులు కల్పించి ఆధునిక ప్రపంచ ముఖచిత్రం లో దేశ గౌరవాన్ని ఇనుమడింపజేసిందని తెలియజేసారు. ప్రాథమిక హక్కులతో పాటు పౌరుల బాధ్యతలు పరస్పర పూరకాలని, ఆదేశసూత్రాలు దేశ ప్రగతి కి మార్గం చూపుతాయని స్పష్టం చేశారు. విద్యాసంస్థ కరెస్పాండంట్ జి వి నర్సయ్య మాట్లాడుతూ విద్యార్థిదశ నుండేవిద్యార్థులు రాజ్యాంగస్ఫూర్తిని కలిగిఉండాలని, ప్రజాస్వామ్యవ్యవస్థ పరిఢవిల్లటానికి విద్యార్థులే కీలకం అని అన్నారు. ప్రతీవిద్యార్థి వివిధ సందర్భాల్లో రాజ్యాంగవైశిష్ట్యాన్ని తెలిపే పోటీల్లో పాల్గొనాలని తెలిపి రాజ్యాంగ పీఠిక ( ప్రియాంబుల్ ) చదివి వినిపించటం తో ఈ సమావేశం ముగిసింది.

## బాలకృష్ణ సినిమా వేడుకకు చీఫ్ గెస్ట్ గా సీఎం రేవంత్ రెడ్డి

### 'అఖండ 2' ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా సీఎం రేవంత్

### 28న ఘనంగా జరగనున్న వేడుక

### షూటింగ్ బిజీ వల్ల రాలేకపోతున్న అల్లు అర్జున్

### డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల

### డిసెంబర్ 4న ప్రీమియర్ షోలకు ప్లాన్ చేస్తున్న నిర్మాతలు



హైదరాబాద్, నేటి శుభోదయ ::: నందమూరి బాలకృష్ణ, డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న భారీ చిత్రం 'అఖండ 2'. డిసెంబర్ 5న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానున్న నేపథ్యంలో చిత్ర బృందం ప్రమోషన్ కార్యక్రమాలనువేగవంతం చేసింది. ఇందులో భాగంగా ఈ నెల 28న నిర్వహించనున్న ప్రీ రిలీజ్ ఈవెంట్ కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో రానుంది. ఈ వేడుకను చాలా గ్రాండ్‌గా నిర్వహించేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ఈవెంట్‌కు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌ను కూడా మరో అతిథిగా ఆహ్వానించినట్లు సమాచారం. అయితే, ప్రస్తుతం ఆయన అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా షూటింగ్‌లో బిజీగా ఉండటంతో ఈవెంట్‌కు రాలేకపోతున్నారని తెలిసింది. సినిమా విడుదలయ్యాక జరిగే సక్సెస్ మీట్‌లో బన్నీ పాల్గొనే అవకాశం ఉందని అంటున్నారు. భారీ అంచనాల మధ్య వస్తున్న ఈ చిత్రాన్ని 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ అచంట, గోపీ అచంట నిర్మిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్, 'జాజికాయ జాజికాయ' పాట ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మరోవైపు, డిసెంబర్ 4వ తేదీ రాత్రి నుంచే పెయిడ్ ప్రీమియర్ షోలు ప్రదర్శించాలని నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన అనుమతుల కోసం చిత్ర బృందం ఎదురుచూస్తోంది.

## రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిద్దాం

### – టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: భారత రాజ్యాంగం ఆవిష్కృతమైన రోజునీ పురస్కరించుకొని, ఈ రోజు రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జడ్పీ మీటింగ్ హాల్లో జరిగిన కార్యక్రమంలో టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో అలంకరించి, ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన భారత రాజ్యాంగం చూపించిన విలువలు, సూత్రాలు, హక్కులు–బాధ్యతలు, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి గొప్ప భావాలను మనం ఎప్పటికప్పుడు కాపాడుతూ, వాటిని పాటిస్తూ ముందుకు సాగుదాం అని, భారత రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలని చెప్పారు. టిఎన్జీవోస్ రాష్ట్ర కార్యదర్శి జెడ్ ఎస్ జైపాల్ మాట్లాడుతూ రాజ్యాంగం కేవలం పుస్తకం కాదు, ప్రతి భారతీయుడి గౌరవాన్ని కాపాడే శక్తి. ప్రజాస్వామ్యం బలపడాలంటే ప్రతి పౌరుడు తన హక్కులతో పాటు బాధ్యతలను కూడా నిర్వర్తించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు తదితరులు పాల్గొన్నారు.





# రైతు కంట కన్నీరు రేవంత్ సర్కార్‌కు పెనుముప్పు

- కాంగ్రెస్ తీరు మారకపోతే కేసీఆర్ గతే పడుతుంది
- 'అహ నా పెళ్లంట' సినిమాను తలపిస్తున్న రేవంత్ పాలన
- రాజ్యాంగ స్ఫూర్తిని మంటగలిపిన పాలకులు
- ఖమ్మం రైతు దీక్షలో భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి ఆగ్రహం
- కేంద్రం నిధులు ఇస్తున్నా రాష్ట్రం విఫలం
- కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి
- ఫ్యూచర్ సిటీ పేరుతో లక్షల కోట్ల దందా
- బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు
- రైతు దీక్షలో గోడు వెళ్ళబుచుకున్న రైతులు






ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్రంలో అన్నం పెట్టే రైతన్న ఆవేదనలో కూరుకుపోతుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం చోద్యం చూస్తూ కాలం గడుపుతోందని భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ దగ్గర బీజేపీ , కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన రైతు దీక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సాక్షిగా ప్రమాణం చేసిన పాలకులు, నేడు రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి పక్షపాత వైఖరిని అవలంబిస్తున్నారని ఆయన మండిపడ్డారు. బాబాసాహెబ్ ఆశయాలకు విరుద్ధంగా పాలన సాగిస్తూ, రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. అన్నదాతల ఉసురు పోసుకున్న ఏ ప్రభుత్వమూ మనుగడ సాగించలేదని, గతంలో కేసీఆర్ సర్కార్ కూడా రైతులను మోసం చేసే కుప్పకూలిందని గుర్తు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే తప్పు చేస్తూ పతనానికి బాటలు వేసుకుంటోందని, రైతుల జోలికొస్తే కాంగ్రెస్ పార్టీకి కూడా కేసీఆర్ గతే పడుతుందని ఆయన జోస్యం చెప్పారు.



### ఆర్థిక గణాంకాల గారడీ, హామీల అమలులో డొల్లతనం

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్న లెక్కలకు, క్షేత్రస్థాయి వాస్తవాలకు పొంతన లేదని పొంగులేటి సుధాకర్ రెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి నెలకు 18 వేల కోట్ల ఆదాయం వస్తుందని గొప్పలు చెబుతున్న సీఎం, అందులో 14 వేల కోట్లను కేవలం ఉద్యోగుల జీతాలకు, గత ప్రభుత్వం చేసిన అప్పుల వడ్డీలకే వెచ్చిస్తున్నారని గణాంకాలతో సహా వివరించారు. ఇక మిగిలిన అరకొర 4 వేల కోట్లతో రైతులకు బోనస్, రుణమాఫీ, రైతు భరోసా వంటి భారీ పథకాలను ఎలా అమలు చేస్తారని ఆయన సర్కారును సూటిగా ప్రశ్నించారు. చేతిలో చిల్లిగవ్వ లేకుండా ఆరు గ్యారెంటీలు ఎలా నెరవేరుస్తారని నిలదీశారు. కేవలం మాయమాటలతో కాలం వెళ్లదీస్తూ, హామీల అమలును అటకెక్కించారని, ఇది ముమ్మాటికీ రైతులను వంచించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### సినీ ఫక్కీలో సర్కార్ తీరు - 'కోట' పాత్రతో ఎద్దేవా

రాష్ట్ర ప్రభుత్వ పనితీరును వివరిస్తూ బీజేపీ నేతలు 'అహ నా పెళ్లంట' సినిమాలోని కోట శ్రీనివాసరావు పాత్రతో పోల్చి చేసిన వ్యాఖ్యలు సభలో ఆలోచింపజేశాయి. సినిమాలో పిసినారి పాత్రధారి ప్లేటులో అన్నం లేకుండా కేవలం కోడిని చూపించి కడుపు నింపుకోమన్నట్లుగా, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతులకు ఏమీ చేయకుండానే అన్నీ చేసినట్లు భ్రమ కల్పిస్తోందని ఎద్దేవా చేశారు. క్షేత్రస్థాయిలో పథకాలు అందకపోయినా, పేపర్లలో మాత్రం ప్రకటనలు గుప్పిస్తూ సినిమా చూపిస్తున్నారని సెటైర్లు వేశారు. ప్రజలను మాయమాటలతో మభ్యపెట్టే రోజులు పోయాయని, రైతులు అన్నీ గమనిస్తున్నారని, తగిన సమయంలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

### కేంద్రం సహకారం, రాష్ట్ర సర్కార్ వైఫల్యం : కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి

వ్యవసాయ రంగానికి కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా నిలుస్తోందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకుంటూ కేంద్రంపై నిందలు వేస్తోందని కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం అడిగిన దానికంటే ఎక్కువగా, సుమారు 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి మంజూరు చేసిందని గుర్తు చేశారు. అయినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ వ్యవస్థలోని లోపాల వల్ల రైతులు ఎరువుల కోసం చెప్పులు క్యూలైన్లలో పెట్టి పడిగాపులు కాయాల్సిన దుస్థితి దాపురించిందని మండిపడ్డారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఏటా రూ. 6,000 నేరుగా రైతుల ఖాతాల్లో వేస్తూ మోదీ భరోసా ఇస్తుంటే, రేవంత్ సర్కార్ మాత్రం రైతు బంధు (రైతు భరోసా) ఇవ్వకుండా దాటవేస్తోందని విమర్శించారు. ఖమ్మం జిల్లాలో ప్రధానంగా ధాన్యం, పత్తి కొనుగోళ్లలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మార్కెట్ యార్డుల్లో దళారులదే రాజ్యంగా మారిందని నేతలు ఆరోపించారు. సీసీఐ కేంద్రాల్లో తేమ శాతం పేరుతో, తాలు పేరుతో మిల్లర్లు, అధికారులు కుమ్మక్కై రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్వింటాల్‌కి రూ. 500 బోనస్ ఇస్తామని ఎన్నికల ముందు చెప్పిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమేనంటూ మెలికలు పెట్టి రైతులను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ పేరుతో కొందరికి మాత్రమే లబ్ధి చేకూర్చి 'మామా' అనిపించుకున్నారని, మిగతా మెజారిటీ రైతులను దగా చేశారని, బ్యాంకుల చుట్టూ తిప్పుకుంటున్నారని విమర్శించారు.

### రియల్ ఎస్టేట్ దందా . ఫ్యూచర్ సిటీ స్కామ్ ఆరోపణలు : బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు

కాంగ్రెస్ పాలకులు ప్రజా సేవను వదిలేసి రియల్ ఎస్టేట్ వ్యాపారుల అవతారమెత్తారని బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు ఆరోపణ చేశారు. 'ఫ్యూచర్ సిటీ' పేరుతో పారిశ్రామికవేత్తలకు విలువైన భూములు కట్టబెడుతూ సుమారు 6 లక్షల కోట్ల భారీ కుంభకోణానికి తెరలేపారని ఆరోపించారు. పేదలకు ఇవ్వాల్సిన భూములను లాక్కుని, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని విమర్శించారు. మరోవైపు గ్రామాల్లో స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారని, సర్పంచులకు నిధులు ఇవ్వకపోవడంతో కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లే పరిస్థితి కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కూడా నాసిరకంగా సాగుతోందని, పక్క జిల్లాలో గోడ కూలితే ఇల్లు మొత్తం కుప్పకూలిన ఘటనలే ఇందుకు నిదర్శనమని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయంగా ఎంతో చైతన్యవంతమైనదని, ఇక్కడి నుండే ఉప ముఖ్యమంత్రితో పాటు మరో




ఇద్దరు కీలక మంత్రులు ఉన్నప్పటికీ, రైతుల బతుకులు మాత్రం మారలేదని బీజేపీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. సొంత జిల్లాలో రైతులు కన్నీరు పెడుతుంటే మంత్రులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మార్కెట్ యార్డు సాక్షిగా గతంలో బీఆర్ఎస్ హయాంలో రైతులకు సంకెళ్లు వేసిన చరిత్ర ఉందని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే మార్గంలో నడుస్తూ రైతులపై కేసులు పెడుతోందని ఆరోపించారు. సీఎం సొంత నియోజకవర్గంలోనే భూ సేకరణ పేరుతో రైతులను భయభ్రాంతులకు గురిచేయడం సిగ్గుచేటన్నారు. జిల్లా మంత్రులు తక్షణమే నిద్ర మేల్కొని రైతుల సమస్యలు పరిష్కరించకపోతే, రాబోయే రోజుల్లో వారిని అడ్డుకుంటామని హెచ్చరించారు.

### రైతు దీక్షలో కోడు వెళ్లవచ్చుకున్న రైతులు

ఈ కార్యక్రమం కేవలం రాజకీయ విమర్శలకే పరిమితం కాకుండా, రైతుల కష్టసుఖాలను పంచుకునే రైతు దీక్ష సాగింది. ముఖ్యంగా వేదికపైకి రైతులైన పుల్లయ్య, వెంకట్, కిరణ్, వీరస్వామి, వెంకట నారాయణ, రాములు, గోపి (రామవరం), బాలకృష్ణ, రమేష్ గుప్తా, ప్రసాద్, సుబ్బారావు, చింతకాని రామారావు, భద్రం , కృష్ణ తదితరులను సాదరంగా ఆహ్వానించి, వారు పడుతున్న బాధలను నాయకులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు రేవంత్ రెడ్డి పాలనలో పడుతున్న కష్టాలను దీక్షలో తెలియజేశారు. రుణమాఫీ, ధాన్యానికి బోనస్, పంట నష్టపరిహారం, పత్తి కొనుగోలలో నష్టాలు తైతరాంశాలు స్థానిక నేతలకు వివరించారు. ఈ రైతు దీక్షలో నాయకులు సన్నీ ఉదయ్ ప్రతాప్, మండడపు సుబ్బారావు, చిలివేరి రమేష్, నున్నా రవి కుమార్, నాయుడు రాఘవరావు, గుత్తా వెంకటేశ్వర్లు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, రవి రాథోడ్,పెరుమాళ్ళ విజయ రాజు, నరుకుల వెంకటేశ్వర్లు,మంద సరస్వతి, వీరెల్లి రాజేష్, కందుల శ్రీకృష్ణ, ఆర్ వి ఎస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి నిర్మాణాలు సరే, బిల్లు లేవి...?

### పెరిగిన ఇంటి నిర్మాణ వస్తువుల ధరలు

### అప్పులు తెచ్చి కట్టుకుంటున్న వైనం

### సకాలంలో అందని బిల్లులు

### ఆవేదన చెందుతున్న లబ్ధిదారులు

వైరా, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదోడికి గూడు కల్పించాలని లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసింది. సొంత జాగా ఉండి అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇళ్లను కేటాయించింది. ఒక్కొక్క ఇంటికి రూ 5 లక్షలు. విడతల వారీగా లబ్ధిదారుడికి ఖాతాలో జమ చేస్తుంది. దీంతో ఇల్లులు వచ్చిన లబ్ధిదారులు ఇంటి నిర్మాణం పనులకు పూనుకున్నారు, కానీ పనులను మొదలు పెట్టాలంటే చేతి నుంచి కొంత నగదు అప్పుచేసి మరి ఇల్లులు కట్టుకుంటున్నారు. అటో ఇటో బేస్ మట్టం, స్లాబ్ దశలకు చేరుకున్న ప్రభుత్వం నుంచి బిల్లులు సకాలంలో పడకపోవడంతో తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక లబ్ధిదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు.





### విడతలవారీగా బిల్లులు

రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ఐదు లక్షలు నగదును విడతల వారీగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమచేస్తుంది. బేస్ మట్టం, భీములు ముగిసిన తర్వాత తొలి దశ బిల్లు లక్ష , స్లాబ్ దశకు చేరితే రెండు లక్షలు, స్లాబ్ ముగిసిన తర్వాత గతంలో రెండు లక్షలు బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని ప్రస్తుతం 1.40 లక్షల మాత్రమే వేస్తున్నారు. మిగిలిన నగదును ఉపాధి హామీ పథకం ద్వారా ఇల్లు పూర్తి అయిన తర్వాత గృహప్రవేశన్నాడు చెల్లించే రూ లక్ష నగదుకు రూ 60 వేలు జోడించి జమ చేస్తామని అధికారులు చెబుతున్నట్లు లబ్ధిదారులు తెలుపుతున్నారు. ఇదంతా బాగానే ఉన్నప్పటికీ లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో బిల్లులు సకాలంలో జమ కావడం లేదు. అధికారులు ఆన్లైన్ చేసే క్రమంలో పేరు తప్పుగా అప్లోడ్ చేసిన బిల్లులు పడటం లేదు. ఇదేంటి అని ప్రశ్నిస్తే పేరు తప్పు పడింది రెండో విడత లో వస్తాయంటూ మాట దాటిస్తున్నారంటూ లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల ప్రకారం ప్రపోజల్ చేసి పంపిన తర్వాత 25 రోజుల వ్యవధిలో పడాల్సినప్పటికీ గడువు దాటిన బిల్లును పడటం లేదని కలత చెందుతున్నారు. వైరా నియోజక వర్గానికి మొత్తం 3,500 ఇళ్ల మంజూరు కాగా అందులో వైరా మున్సిపాలిటీకి 400 ఇందిరమ్మ ఇళ్ళను, వైరా రూరల్ మండలానికి 594 ఇల్లులు మంజూరయ్యాయి. మున్సిపాలిటీ రూరల్ మండలం లోని ఇప్పటికే 60 శాతం ఇల్లులు బేస్ మట్టం పూర్తి చేసుకోగా, మరో 40 శాతం స్లాబ్ దశకు చేరువలో ఉన్నట్లు అధికారులు ధ్రువీకరించారు.

### పెరిగిన ధరలు

గతంలో గోదావరి ఇసుక టన్ను రూ 1.200 నుంచి1.400 వరకు ఉంటే ప్రస్తుతం రూ2.200 నుంచి2.600 వరకు నడుస్తుంది. అలాగే కంకర గతంలో రూ 600 ఉండగా ప్రస్తుతం1.000 వరకు ధర పలుకుతుందని మండలంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు చెబుతున్నారు. ఇవే కాకుండా కంకర ఇటుక సిమెంటు బిల్లలు సిమెంటు ఇనప చువ్వలు ధరలు పెరగడంతో లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు. ఇంకా సుతారి కూలీలు, సెంట్రింగ్ అంటూ ధరలు అమాంతం పెంచడంతో లబ్ధిదారులు ఇల్లు కట్టాలో లేదో అర్థం కాక అయోమయంలో పడుతున్నారు. ప్రభుత్వం కూపన్ పేరుతో సమీపంలోని వాగుల నుంచి ఇసుకను రవాణా చేసుకోమని ఆదేశాలు జారీ చేసిన నాణ్యత కారణంగా గోదావరి ఇసుక వైపే మొగ్గ చూపుతున్నారు . ఇదే అదునుగా భావించిన బ్రోకర్లు ఇసుకదారులను అమాంతం పెంచేశారు.

# సమస్య ఏదైనా పరిష్కారం ఒక్క పిఆర్ టి యు టిఎస్ కే సాధ్యం

- గూడిపూడి శ్రీనివాసరావు



కామేపల్లి, ఖమ్మం, **(నేటి శుభోదయ):** సమస్య ఏదైనా పరిష్కారం ఒక్క పిఆర్ టి యు టిఎస్ కే సాధ్యమైందని పి ఆర్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారినా పరిష్కారం కానీ ఉద్యోగ ,ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులు చెల్లింపు, పెండింగ్ 5 డిఏ ల ప్రకటన, పిఆర్ సి ప్రకటన మొదలైన ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం 27-11-2025 నుండి 28-11-2025 వరకు పిఆర్ టి యు టిఎస్ 30 గంటల నిరాహార దీక్ష ఖమ్మం లో పెవిలియన్ గ్రౌండ్ దగ్గర అమరవీరుల స్థూపం వద్ద జరుగుతుందని తెలిపారు. ఈ ధర్నా గురించి కామేపల్లి మండలంలో కరపత్రాలతో విస్తృత ప్రచారం నిర్వహించి, విజయవంతం చేయవలసినదిగా ఉపాధ్యాయినీ ,ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పిట్టల రాములు, తేజావత్ వెంకన్న, మండల అసోసియేట్ అధ్యక్షులు ఎం మురళీధర్ రెడ్డి , కార్యదర్శి సుధాకర్ రెడ్డి, ఎం శ్రీనివాసరావు డివి సత్యం,ముజాహిద్, అంజయ్య, విజయ, వరలక్ష్మి, ప్రసాద్, శివ,రమప్రభ,రాంబాబు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో నాలుగు పంచాయతీలకు బ్రేక్

ఏన్కూర్, నవంబర్ 26 (నేటి శుభోదయం). ::: ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన పంచాయతీ ఎన్నికల షెడ్యూల్లో ఏన్కూరు మండలంలోని నాలుగు గ్రామ పంచాయతీల్లో ఎన్నికలకు బ్రేక్ పడింది. ఏన్కూరు, జన్నారం, నాచారం, ఆరికాయలపాడు గ్రామపంచాయతీలలో ఎన్నికలకు బ్రేక్ పడింది. ఈ నాలుగు పంచాయతీలపై కోర్టుకు వెళ్లడం వల్ల ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. మండలంలో మిగిలిన 21 పంచాయతీలకు నోటిఫికేషన్ ఇచ్చారు. దీంతో ఈ పంచాయతీలో స్థానిక సందడి మొదలైంది.

# దివ్యాంగులకు ఆటల పోటీలు

## జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్




మంచిర్యాల నవంబర్ 26 నేటి శుభోదయ బ్యూరో: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నవంబర్ 29 ఉదయం 9 గంటలకు మంచిర్యాలలోని బాయ్స్ హై స్కూల్ నందు దివ్యాంగులకు ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ మాట్లాడుతూ.. 18 సంవత్సరాలలోపు, 18 నుండి 54 సంవత్సరాలు వయస్సుల వారిగా వేరు వేరు క్రీడల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంధులకు రన్నింగ్, షాట్ పుట్, చెస్, మరియు బధిరులకు రన్నింగ్, షాట్ పుట్, జావెలిన్ త్రో, అలాగే శరీరక వైకల్యం గలవారికి షాట్ పుట్, జావెలిన్ త్రో, క్యారమ్స్, మరియు బుద్ధి మాంద్యం గలవారికి రన్నింగ్, షాట్ పుట్, వేరు వేరుగా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఆటల పోటీలో పాల్గొనాలని ఆసక్తి ఉన్న జిల్లాలోని దివ్యాంగ వాసులు సదరం సర్టిఫికెట్ మరియు ఆధార్ కార్డు తీసుకుని ఈ నెల 29వ తారీకు ఉదయం 9గంటలకు బాయ్స్ హై స్కూల్లో హాజరు కాగలరని తెలిపారు.. అనంతరం ఈ పోటీలో మొదటి విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపబడతాయని ఇట్టి అవకాశాన్ని జిల్లా దివ్యాంగులు సద్వినియోగం చేసుకోగలరని అన్నారు. మరిన్ని వివరాలకు మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల మరియు ట్రాన్స్ జెండర్ వ్యక్తుల శాఖ, జిల్లా కార్యాలయంను సంప్రదించాలని తెలియజేశారు.

# ఘనంగా జాతీయ రాజ్యాంగ దినోత్సవం



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం విద్యార్థినులు, కళాశాల సిబ్బంది, ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అందరూ కలిసి జాతీయ రాజ్యాంగ దినోత్సవంను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అందరూ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజ్యాంగ దినోత్సవ ప్రాముఖ్యం, రచించిన బిఆర్ అంబేద్కర్, సహకారం అందించిన మహామహుల అందరినీ స్మరించుకోవడంతో పాటుగా,వారు చేసిన కృషి గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం సునీత వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.సునీత ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ టి శశికళ, అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొని విజయవంతం చేశారు.




# కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లును రద్దు చేయాలంటూ కార్మికులు నిరసన



కూనవరం: నవంబర్ 26:( నేటి శుభోదయం): రంపచోడవరం.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్లను నోటిఫై చేయడాన్ని వ్యతిరేకిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక అంబేద్కర్ జంక్షన్ వద్ద కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.లేబర్ కోడ్లు పై రంపచోడవరం సిఐటియూ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి వెంకట్,ఎం వాణిశ్రీ అన్నారు.లేబర్ కోడ్లను నోటిఫై చేయడాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా పెద్దయెత్తున నిరసనలు తెలియజేయాలని నోటిఫై చేసిన ఉత్తర్వులను దగ్ధం చేసి నిరసనలు తెలపాలని సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రంపచోడవరంలో నిరసన,నోటిఫై చేసిన ఉత్తర్వుల కాపీలను దగ్ధం చేసే కార్యక్రమం చేపట్టడం




జరిగిందదన్నారు.ఈ సందర్భంగా సిఐటియు నేతలు వెంకట్,వాణిశ్రీ, తదితరులు మాట్లాడుతూ.కార్పొరేట్ శక్తులను కాపాడటానికి మాత్రమే బిజెపి ప్రభుత్వం పని చేస్తుందని మరోసారి తేటతెల్లమైందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ల ప్రయోజనం కోసం 4 లేబర్ కోడ్లను తెచ్చిందన్నారు.బీహార్ ఎన్నికల అనంతరం నోటిఫై చేయడంతో తన కుటిలత్వాన్ని బయటపెట్టుకుందని విమర్శించారు.మోడీ కార్మిక వ్యతిరేక విధానాలపై,లేబర్ కోడ్ల రద్దుకు భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని కార్మిక వర్గానికి సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందన్నారు. 26న సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమం లో సి.ఐ.టి.యు జిల్లా కోశాధికారి పాయం, సీతారామయ్య, సి ఐ టి యు సహాయక కార్యదర్శి పి.రామరాజు,సి.ఐ.టి.యు జిల్లా ఉపాధ్యక్షులు ఐ.వెంకటేశ్వర్లు,కే.శాంతిరాజు. పి.లక్ష్మణ్, చింతా, రాంబాబు.తీగల,శ్రీనివాస్.కొర్ర,రాణి. కే,రామలక్ష్మి. కె.మంగమ్మ.గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఇతపల్లి, సిరిమల్లిరెడ్డి కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారని తెలిపారు.





# విద్యార్థులు రాజకీయాల్లోకి వచ్చి సమాజంలో మార్పు తీసుకురావాలి

## హక్కులతోపాటు బాధ్యతలు కూడా గుర్తించి ముందుకు సాగాలి

## వికసిత్ భారత్ - 2047లో భావిపౌరులంతా భాగస్వాములు కావాలి

## తల్లిదండ్రులు కూడా తమవంతు బాధ్యత నిర్వర్తించాలి

## భారత రాజ్యాంగ దినోత్సవంలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్



అమరావతి, నేటి శుభోదయ ::: విద్యార్థులు భవిష్యత్ రాజకీయాల్లో కీలకపాత్ర వహించి, సమాజంలో మార్పు తీసుకురావాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆకాంక్షించారు. భారత రాజ్యాంగ దినోత్సవం (సంవిధాన్



దివస్) సందర్భంగా రాష్ట్ర శాసనసభ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, శాసనసభ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ పాల్గొన్నారు. అంతకుముందు విద్యార్థులచే




నిర్వహించిన నమూనా అసెంబ్లీ కార్యక్రమాన్ని తిలకించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ యువగళం పాదయాత్ర సమయంలో రాజ్యాంగ పుస్తకం పట్టుకుని తిరిగాను. పాదయాత్ర సమయంలో నన్ను అడ్డుకున్న పోలీసులకు ఆర్టికల్ 19లో పొందుపర్చిన రైట్ టు ఫ్రీడమ్ గురించి చెప్పాను. వారు అదంతా మాకు తెలీదు, ఎస్పీతో మాట్లాడమని చెప్పేవారు. పిల్లలకు చిన్నవయసులోనే రాజ్యాంగ హక్కులు, బాధ్యతల గురించి తెలియజేయాలని ఆనాడే నిర్ణయించుకున్నాను. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో నేను రాజకీయాల్లోకి వచ్చా. నేను స్టాన్ ఫోర్డ్ ప్రవేశపరీక్ష సందర్భంగా రాసిన వ్యాసంలో ప్రజాసేవ, పాజిటివ్ లీడర్ షిప్ తో సమాజంలో మార్పువస్తుందని రాశాను. మీరు భవిష్యత్తులో ఏ వృత్తిలోకి వెళ్లినా నైతికతను వీడొద్దు. రాజకీయాల్లో పాజిటివ్ లీడర్ షిప్ తేవడానికి కృషిచేయండి. ప్రపంచంలో ఏ దేశంలోకి వెళ్లినా భారతదేశం, ఆంధ్రప్రదేశ్ కు గర్వకారణంగా నిలబడాలని మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు.

### లివింగ్ క్లాస్ రూమ్ ఆఫ్ డెమొక్రసీ

రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో 7లక్షలమందితో పోటీపడి మీరంతా ఇక్కడకు రావడం చాలా ఆనందంగా ఉంది. మనసులో ఒకటి సాధించాలి అనుకున్నపుడు దాని వెనుక ఎంతో కష్టం ఉంటుంది. ఈ కార్యక్రమాన్ని అసెంబ్లీ ప్రాంగణంలో పెట్టాలని పోరాడాను. ఈ రోజు మనం చూసింది లివింగ్ క్లాస్ రూమ్ ఆఫ్ డెమొక్రసీ. శాసనసభ కార్యకలాపాలన్నీ మీరు ఈరోజు చూశారు. అనేక ప్రశ్నలు, బిల్లులు తెచ్చారు. ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమం చేయాలన్నది మన ప్రభుత్వ లక్ష్యం. రైతుల సమస్యలు, పిల్లలు సెల్ ఫోన్ ఎడిక్షన్, యాంటీ డ్రగ్స్ క్యాంపెయిన్ పై నమూనా అసెంబ్లీలో మాట్లాడారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు క్రమశిక్షణ, హుందాతనం ముఖ్యం. శాసనసభలో చాలా ఎమోషన్స్ ఉంటాయి. వాటిని అదుపు చేసుకున్నపుడే ప్రజాస్వామ్య భాగస్వామ్యం ఏర్పడుతుంది.

### ప్రజాస్వామ్యంలో ప్రతిస్వరం ముఖ్యమే

1949లో భారతదేశ రాజ్యాంగాన్ని అమలు చేయడం జరిగింది. ఎంతోమంది పెద్దల కృషితో, చర్చల ద్వారా ఏర్పాటుచేసుకున్నాం. కేవలం మన ప్రాథమిక హక్కుల గురించి కాదు, బాధ్యతల గురించి కూడా తెలుసుకోవాలి. విలువలు, సమిష్టి బాధ్యత గురించి ఆలోచించాలి. ప్రజాస్వామ్యంలో ప్రతివ్యక్తి స్వరం చాలా ముఖ్యం. ఇది మనమంతా గుర్తుపెట్టుకోవాలి. నమూనా అసెంబ్లీలో మీ వాయిస్ విన్నాం. మంత్రులంతా చూశారు. శాసనసభ చైతన్యవంతంగా నడవాలని అనుకున్నాం. హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తించి ముందుకెళ్లాలి. ఏడాది క్రితం ఇదే కాంపౌండ్ లో సిఎం నారా చంద్రబాబు నాయుడు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సమావేశం ఏర్పాటుచేశారు. పిల్లలకోసం బాలల భారత రాజ్యాంగాన్ని తెస్తాం, యావత్ దేశ పిల్లలకు అందించే బాధ్యత తీసుకుంటానని మాట ఇచ్చాను. మీ అందరి సమక్షంలో ఆ పుస్తకాన్ని ఈరోజు ముఖ్యమంత్రి చే ఆవిష్కరించాం. దీనిని పిల్లలకు అర్థమైనరీతిలో రూపొందించాం.



### పుస్తకంలో స్ఫూర్తిప్రదాతల గాథలు

రాజ్యాంగం భారతదేశానికి ఆత్మ లాంటిది. గాంధీజీ, నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, మౌలానా అజాద్ వంటి వారి స్ఫూర్తిప్రదాతల గాథలతో రూపొందించాం. మంగళగిరికి చెందిన కనకపుట్లమ్మను నిన్న ఇంటికి పిలిపించి మాట్లాడాను. వారి కుటుంబం నేపథ్యం నాకు స్ఫూర్తినిచ్చింది. ఆమె తండ్రి పోలియోతో బాధపడుతుంటే, తల్లితో కలిసి కూరగాయల వ్యాపారం చూసుకొని, పొద్దున స్కూలుకెళ్లి చదివుకొని క్లాస్ టాపర్ గా మనముందట



నిలచింది. మీ అందరి సక్సెస్ లో తల్లిదండ్రుల కృషి చాలా ఉంది. ఇటీవల చాగంటి కోటేశ్వరరావు తో నైతిక విలువలపై సమావేశం ఏర్పాటుచేశాం. ఆయన ఒక మంచి మాట చెప్పారు. మనం తీసుకోబోయే నిర్ణయం ఒక్కసారి ఆలోచించి, తల్లికి చెప్పలేని నిర్ణయం తీసుకోకూడదు అని అన్నారు.

### దేశభవిష్యత్ మీ చేతుల్లోనే

మీరంతా భవిష్యత్తులో ప్రయోజకులుగా మారతారు. భవిష్యత్తు మీ చేతిలో ఉంది. నరేంద్రమోదీజీ వికసిత్ భారత్ 2047 లక్ష్యానికి అనుగుణంగా భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తయారుచేయాలి. ఇది కేవలం అధికారులు, ప్రజాప్రతినిధులతో సాధ్యం కాదు, మీరంతా ఈ యజ్ఞంలో భాగస్వాములు కావాలి. ఈ లక్ష్యసాధనలో నైతిక విలువలు కూడా చాలా అవసరం. అందుకే ముఖ్యమంత్రి చాగంటి కి కేబినెట్ ర్యాంకు ఇచ్చి సలహాదారులుగా నియమించారు. ఆయన ప్రభుత్వ వాహనం, ఇతర సౌకర్యాలు కూడా తీసుకోవడం లేదు. సొంత ఖర్చుతో నా బాధ్యత నిర్వహిస్తానని చెప్పారు. మీరంతా రాబోయే తరం ప్రతినిధులు. మీ కోసం మేం అహర్నిశలు కష్టపడుతున్నాం. ప్రజాప్రభుత్వం వచ్చాక 9,600 పాఠశాలల్లో వన్ క్లాస్ వన్ టీచర్ విధానాన్ని తెచ్చాం. మెగా పేరెంట్



టీచర్ మీటింగ్ నిర్వహిస్తున్నాం. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అనుసంధానం కావాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వంగా చేయాల్సిన బాధ్యత మేం చేస్తాం. సమాజాన్ని ముందుకు నడపడంలో తల్లిదండ్రుల బాధ్యత ఉంది. నేను ఇక్కడ ఉన్నానంటే నా తల్లి భువనేశ్వరి కారణం. చిన్నతప్పు చేసినా నన్ను మా తల్లి



మందలిస్తుంది.

### మహిళలను గౌరవిస్తేనే అభివృద్ధి

తెలుగువాడుక భాషలో మహిళలను కించపర్చే పదాలకు వాటికి అడ్డుకట్ట వేయాలి. గాజులు తొడుక్కున్నావా, చీర కట్టుకున్నావా, అమ్మాయిలా ఏడవొద్దు వంటి పదాలకు ఫుల్ స్టాప్ పెట్టాలి. ఇంట్లో అలాంటివి వాడవద్దని నా మాటగా చెప్పండి. వికసిత్ భారత్ సాధించాలంటే సమాజంలో స్త్రీ, పురుషులు సమానమని నిరూపించాలి, ఆచరణలో తీసుకురావాలి. ఇది కేవలం టెక్స్ట్ బుక్ లో



కాదు, ఆచరణలో అమలుచేయాలి. మగవాళ్లతో సమానంగా ఆడవారిని గౌరవించినపుడే ఆ దేశం అభివృద్ధి చెందుతుంది. మహిళలను గౌరవించడం మనమంతా బాధ్యతగా తీసుకోవాలి. ఈనాటి కార్యక్రమాన్ని 45వేల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు లైవ్ లో చూస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు పోటీపడి రాలేకపోయిన వారికి ప్రభుత్వం మెరుగైన అవకాశాలు కల్పిస్తుంది, అధైర్యపడాల్సిన పనిలేదు. విద్యార్థులు స్పష్టతతో భయం లేకుండా మాట్లాడాలి. చర్చ వాస్తవాల ఆధారంగా ఉండాలి. ఎదుటివారి అభిప్రాయం నచ్చకపోతే కించపర్చకుండా విభేదించాలని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ నవంబర్ 26(నేటి శుభోదయ): భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ ఆమోదించిన రోజును దేశవ్యాప్తంగా రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటారని, రాజ్యాంగం ద్వారానే దేశ ప్రజలకు హక్కులు అవకాశాలు స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం,న్యాయం లభిస్తుందని వాటి అమలు కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని మాచర్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు అన్నారు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుధవారం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం



మాచర్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పార్కు నందు జరిగిన 76వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆయన దేశ ప్రజలకు భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మొదటిగా అంబేద్కర్ పార్కులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ కమిషనర్, ప్రజా సంఘాల నాయకులు కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిస్తూ జోహార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, వర్ధిల్లాలి భారత రాజ్యాంగం, కొనసాగిద్దాం అంబేద్కర్ ఆశయాలను అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ




విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ ఈ దేశ ప్రజలను రక్షించేది భారత రాజ్యాంగమేనని, అలాంటి రాజ్యాంగాన్ని మనమంతా కాపాడుకోవాలని, రాజ్యాంగాన్ని మనం రక్షిస్తే రాజ్యాంగం మనలను రక్షిస్తుందని, దేశ ప్రజలందరికీ హక్కులు రక్షణ రాజ్యాంగం ద్వారా కల్పించిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, భారత రాజ్యాంగంలో 25 భాగాలు,448 ఆర్టికల్స్ ,12 షెడ్యూల్స్ ఉన్నాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు దిశ నిర్దేశం చేసేది ఒక రాజ్యాంగమేనని, భారత రాజ్యాంగం ఈ దేశానికి అత్యున్నత చట్టమని ఆయన అన్నారు. దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులలో పూర్తి చేయటం జరిగిందని, భారత పౌరులందరికీ సమాన హక్కులు దళిత బహుజన అణగారిని కులాలకు రిజర్వేషన్లు మహిళలకు ఓటు హక్కు రాజ్యాంగం ద్వారా కల్పించారన్నారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గురజాల అప్పారావు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులు అవకాశాలను ప్రతి పౌరుడు వినియోగించుకోవాలని ప్రజా సంఘాలు అందరూ కలిసి రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను చట్టాలను న్యాయవిధులను అధికారులు పాలకులు సక్రమంగా అమలు జరిపినప్పుడే అందరికీ సామాజిక న్యాయం లభిస్తుందని రజక వృత్తిదారుల సంఘం మాచర్ల నియోజకవర్గ కార్యదర్శి బొడ్డుపల్లి ఈశ్వరయ్య అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ఈ దేశ ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించాడని ఈ దేశ ప్రజలు అనుభవిస్తున్న విద్య ఉద్యోగం ఉపాధి పదవి ప్రతిదీ అంబేద్కర్ పెట్టిన బిక్ష అని ఎం సి పి ఐ యు డివిజన్ కార్యదర్శి మాచవరపు నాగేశ్వరరా అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులలో ప్రధానమైనది భూమి అని ఈ భూమి పేదలకు పంపిణీ చేయడంలో ప్రభుత్వాలు శ్రద్ధ చూపాలని, పేదవారికి భూమి ఉన్నప్పుడే గౌరవం వస్తుందని బీఎస్పీ మాచర్ల నియోజకవర్గం అధ్యక్షులు మాచర్ల రామారావ, గుండాల సైదులు అన్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రారంభమైన శ్రీ దత్తాత్రేయ నవరాత్రి ఉత్సవాలు



మంథని, నవంబర్-26 నేటి శుభోదయ : మంథని పట్టణంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో బుధవారం శ్రీ దత్తాత్రేయ నవరాత్రి ఉత్సవములు ఘనంగా ప్రారంభమైనాయి. తొమ్మిది రోజులపాటు జరిగే నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో జరిగే దైవ కార్యక్రమాల్లో భక్తులు స్వామి వారిని దర్శించుకుంటారు. షష్ఠి తిథి నుండి పౌర్ణమి వరకు జరిగే నవరాత్రి ఉత్సవాల్లో చివరి రోజు హోమగుండం కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తారు. దూర్వాస మహర్షి అందించిన శాపమును విష్ణుమూర్తి గ్రహించి అనేక అవతారాలలో స్వీకరించారు. వాటిలో శ్రీ దత్తాత్రేయ అవతారం ఒకటి. ముఖ్యంగా ఈ అవతార ఉద్దేశము ప్రజలు సులభంగా మోక్షము పొందుటకు యోగాభ్యాసమును అభివృద్ధి పరచుట కొరకై అవతరించిన అవతారమే శ్రీ దత్తాత్రేయ అవతారం. మార్గశిర శుద్ధ పౌర్ణమి రోజున శ్రీ దత్తాత్రేయ జన్మదినం. శ్రీ దత్తాత్రేయ అవతారము శాశ్వతముగా నిలిచే అవతారము. ఆ క్రమంలో పిఠాపురంలో శ్రీపాద శ్రీ వల్లభునిగా, కరంజాలో శ్రీ నరసింహ సరస్వతిగా, షిరిడి లో శ్రీ సాయినాథునిగా అవతరించి జనులకు సుఖసంపదలను ప్రసాదిస్తున్నారు. రాత్రి 7 గంటల నుండి 10 గంటల వరకు 9 రోజులపాటు ప్రత్యేకంగా భజన కార్యక్రమం నిర్వహిస్తారు. పట్టణంలోని అన్ని వాడల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమములో పాల్గొంటారు. తొమ్మిది రోజులపాటు ఆలయంలో అన్నదాన కార్యక్రమం జరుగుతుంది. ఈ సందర్భంగా గ్రామంలోని పురవీధుల గుండా నవరాత్రుల చివరి రోజున శ్రీ దత్తాత్రేయ స్వామి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగిస్తారు. నవరాత్రి ఉత్సవములు అనంతరం అష్టమి తిథి రోజు శ్రీ అనఘా దేవి వ్రత కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయ పూజారి కొల్లారపు వెంకట రాజం తెలిపారు.

## గుమ్ములూరు ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు..

### భారత రాజ్యాంగం పట్ల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టిన అధ్యాపకులు.



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి(ఏ.కె): తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం గుమ్ములూరు ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక ప్రధానోపాధ్యాయులు గంగాభవాని అధ్యక్షతన జరిగింది, ముందుగా రాజ్యాంగ పీఠికను ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. తదనంతరం మాక్ పోలింగ్ మాక్ అసెంబ్లీ వంటి కార్యక్రమాలు పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీమతి లక్ష్మీ ప్రసన్న, కుమారీలు తనదైన పాత్రలు పోషించారు, ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీమతి లక్ష్మీ ప్రసన్న, శ్రీమతి కుమారీలను ప్రధానోపాధ్యాయురాలు దృశ్యాలువా, పూలమాలతో సత్కరించారు.. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థి జయ శేఖర్ అంబేద్కర్ వేషధారణలో పాఠశాలకు రావడం అందర్నీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ, కవిత ప్రియదర్శిని, లింగేశ్వరి, కృష్ణకుమారి, సుమతి, నాగేశ్వరరావు, జాకోబ్ రాజు, చిన్నారావు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





## దివ్యాంగ బాలల ప్రతిభకు వేదికగా జిల్లా క్రీడలు

### - హెలెన్ కెల్లర్ సంస్థ చైర్మన్ ఉమర్ ఖాన్



నేరేడ్ మెట్, నవంబర్ 26,: (**నేటి శుభోదయ**): ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని బుధవారం ఆర్కేపురంలోని వివేక్ అంబేద్కర్ ఫుట్‌బాల్ మైదానంలో జిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలను అదనపు కలెక్టర్ రాధికా గుప్తా ప్రారంభించారు. బుధవారం ఉదయం 10 గంటలకు బెలూన్లు వదిలి ప్రారంభించిన ఈ పోటీలకు జిల్లాలోని 15 ప్రత్యేక పాఠశాలల విద్యార్థులతో పాటు అనేక దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. సాయంత్రం ఐదు గంటల వరకు వివిధ క్రీడా విభాగాల్లో పోటీలు సాగాయి. దీదబ్యా ఓ శారద మాట్లాడుతూ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక చేసి పంపేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి విద్యార్థిలో ఒక ప్రత్యేక నైపుణ్యం ఉంటుందని, వారిని 'వికలాంగులు'గా కాకుండా 'దీపరెడ్డీ ఏబుల్డ్'గా చూడాలని అదనపు కలెక్టర్ రాధికా గుప్తా సూచించారు. ప్రత్యేక పాఠశాలలు నిర్వహిస్తున్న సంస్థలు, సేవలందిస్తున్న ఉపాధ్యాయులకు



ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రీడల్లో దాదాపు 700 మంది విద్యార్థులు, 100 మంది సంఘ ప్రతినిధులు పాల్గొన్నారని నిర్వాహక అధ్యక్షుడు ఉమర్‌ఖాన్ చెప్పారు. కార్యక్రమానికి అతిథులుగా మధుసూదన్ రెడ్డి, పాపారావు, శ్యాంసుందర్, సీడీపీవో స్వాతి, రేణుక, గుత్తికొండ కిరణ్, వెంకట్, ఎస్విఆర్డి వినయ్, బ్రిగర్ నరసింహ, చంద్రమోహన్, నాగరాజు గౌడ్ తదితరులు హాజరయ్యారు. దీదబ్యా సిబ్బంది, హెలెన్ కెల్లర్స్ పాఠశాల ఉపాధ్యాయులు కార్యక్రమ నిర్వహణలో పాల్గొన్నారు.

## ఘనంగా రాచకొండ కమిషనరేట్ కార్యాలయం లో రాజ్యాంగ దినోత్సవం



నేరేడ్ మెట్, నవంబర్ 26:(**నేటి శుభోదయ**): రాచకొండ కమిషనరేట్ నేరేడ్ మెట్ లో బుధవారం రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని కార్యక్రమం నిర్వహించారు. సీపీ సుధీర్ బాబు ఐపీఎస్ ఆధ్వర్యంలో రాజ్యాంగ ప్రవేశికను చదివి సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. భారత రాజ్యాంగ నిర్మాతలను స్మరించుకుంటూ రాజ్యాంగం అందించిన హక్కులు, బాధ్యతలు, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను ప్రతి పౌరుడు నిలబెట్టాలని సిపి పిలుపునిచ్చారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు రాజ్యాంగం మార్గదర్శకమైనదని, దాని స్ఫూర్తిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగం ఆమోదించబడిన సందర్భంగా ప్రతి ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు, ప్రవేశికను చదవడం ద్వారా రాజ్యాంగ భావజాలాన్ని పునరంకితమవుతున్నట్లు అని సిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ డీసీపీ జి. నరసింహారెడ్డి, డీసీపీ అడ్మిన్ ఇందిరా, అదనపు డీసీపీ శివకుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# కోరుకొండ శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి 25 లక్షలు రూపాయలతో స్వర్ణ వేలాయుధం..!!

### విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు సంకల్పం... తొలితగా 13 లక్షలు రూపాయలతో 100 గ్రాములు బంగారం కొనుగోలు...













కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి(ఏ.కె): తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ గ్రామం ప్రధాన రహదారిలో కొలివై ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి 25 లక్షలు రూపాయల వ్యయంతో స్వర్ణ వేలాయుధం చేయించడానికి అపర దానకర్ణ, ప్రముఖ దాత, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు సంకల్పించారు. గురువారం కోరుకొండలో ప్రారంభమైన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహెూత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. తొలిత ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికి పూలమాలతో సత్కరించారు. ఆలయంలో స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటీవలే సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయ నూతన పున :ప్రతిష్ట జరిగిందన్నారు. అప్పుడు ఆలయాన్ని సందర్శించినప్పుడు స్వామివారి చేతిలో ఉండే ఆయుధమైనా వేలాయుధం 25 లక్షలు రూపాయల వ్యయంతో, స్వర్ణ వేలాయుధం చేయిస్తానని, ప్రకటించడం జరిగిందన్నారు. అప్పుడు ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు కటకం చలంకి లక్ష రూపాయలు విరాళం ఇవ్వడం జరిగిందని, ఆయన వాటితో తులం బంగారం కొనుగోలు చేశారన్నారు. మంగళవారం ఆలయ కమిటీ సభ్యులతో కలిసి రాజమహేంద్రవరం భీమా జ్యువెలర్స్ లో 13 లక్షల రూపాయలతో 24 క్యారెట్ల 100 గ్రాములు బంగారాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఈ బంగారాన్ని షష్టి సందర్భంగా స్వామివారి సన్నిధిలో పెట్టడం జరిగిందన్నారు. అలాగే డిశంబర్ నెలలో మరో 14 తులాల బంగారాన్ని కొనుగోలు చేసి మొత్తం 25 తులాల బంగారంతో వేలాయుధం తయారు చేయించి, కోరుకొండ మండలంలో ప్రతి గ్రామానికి ప్రజల దర్శనార్థం ఊరేగించి, స్వామివారికి అలంకరించడం జరుగుతుందన్నారు. అలాగే కాప వీరబాబు అనే వ్యక్తి గత రెండేళ్ల క్రితం రథం కింద పడి కాలు నలిగిపోయి, కాలును తొలగించారు. కంబాల శ్రీనివాసరావు వద్దకు వచ్చి సహాయం చేయాలని కోరగా స్పందించిన ఆయన జైపూర్ నుంచి లక్ష రూపాయలు వ్యయంతో కృత్రిమ కాలును తెప్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఆలయ బ్రాహ్మణులు ఉండటానికి వసతి గృహాన్ని నిర్మించారు. అనంతరం రామసేన కార్యాలయం వద్ద భక్తులకు పుచాలని కమిటీ సభ్యులు కోరగా, నిర్మాణానికి సహాయం అందిస్తానని ప్రకటింలిహెూర ప్రసాదాన్ని పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

## భారతదేశానికి దిశ నిర్దేశించిన మహానుభావుడు అంబేద్కర్

### పులిగడ్డ సర్పంచ్ విజయకుమార్



అవనిగడ్డ, నవంబర్ 26 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): భారతదేశ రాజ్యాంగ నిర్మాత, దిశ నిర్దేశం చేసిన మహనీయుడు, ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ అన్నారు. బుధవారం పులిగడ్డ పంచాయతీ కార్యాలయంలో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని, ఆయన స్ఫూర్తితో ముందడుగు వేయాలన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు యువత ముందుకు సాగాలన్నారు. రాజ్యాంగ విలువలపై ప్రజలను చైతన్య పరచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. తొలత సర్పంచ్ విజయకుమార్, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు కలసి అంబేద్కర్ చిత్రపటానికి వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, హెల్త్ డిపార్ట్మెంట్స్, ఆశా వర్కర్లు,పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా కేంద్రంలో సహాయ వ్యవసాయ సంచాలకుల వారి కార్యాలయంలో సమయం 11 అయిన కూడా రాని అధికారులు



**నేటి శుభోదయ వికారాబాద్ 26(నవంబర్): అధికారులపై చర్యలు తీసుకొని ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు సమయపాలన పాటించని వ్యవసాయ అధికారులు**

**వ్యవసాయ అధికారుల కోసం ఎదురుచూస్తున్న రైతులు.**

## తెలంగాణలో పెరుగుతున్న మద్యం దుకాణాలపై హైకోర్టు సీరియస్!



నేటి శుభోదయ 26(నవంబర్): ఇలాగే కొనసాగితే తెలంగాణ పేరు మార్చాల్సి వస్తుంది: హైకోర్టు! తెలంగాణ హైకోర్టు తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రాష్ట్రంలో మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్ల సంఖ్య పెరుగుతుండటంపై ఆందోళన వ్యక్తం చేసిన హైకోర్టు.. ఈసందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. రాష్ట్రంలో ఇదే వేగంతో మద్యం దుకాణాల సంఖ్య పెరిగితే.. త్వరలోనే తెలంగాణ రాష్ట్రానికి కొత్త పేరు పెట్టాల్సి వస్తుందని వ్యాఖ్యానించింది. అయితే రాష్ట్రంలో మద్యం వినియోగం, దుకాణాల సంఖ్య విషయంలో హైకోర్టు పాత్ర చాలా తక్కువ అని కోర్టు తెలిపింది. అసలింత కు కోర్టు ఈ వ్యాఖ్యలు ఎందుకు చేసింది అంటే.. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సత్యనారా యణ కాలనీలో నివాసాల మధ్య మద్యం దుకాణాన్ని ఏర్పాటు చేశారు. దీనిపై స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మద్యం దుకాణాన్ని అక్కడి నుంచి తరలించాలని సూచించారు. కానీ వారి మాటలను ఎవరూ పట్టించుకోలేదు. దీంతో కాలనీ వాసులు ఈ అంశం పై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా ఈ పిటిషన్‌ని విచారించిన జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి ధర్మాసనం ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రాష్ట్రం లో ఇలా ఇష్టానుసారంగా మద్యం దుకాణాలను పెంచుకుంటూ పోతే.. త్వరలోనే తెలంగాణ రాష్ట్రానికి కొత్త పేరు పెట్టల్సి వస్తుందంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. అలానే రాష్ట్రంలో మద్యం షాపుల నియంత్రణ మీద తమకు పూర్తి అధికారాలు లేవని ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు తెలిపింది. అయినప్పటికీ ఈ అంశంలో తాము విధానపరమైన నిర్ణయం తీసుకునే వరకు ఆదేశాలు జారీ చేయగలమని కోర్టు స్పష్టం చేసింది. ఇప్పటికే రోడ్ల పైకి మద్యం షాపులు కనిపించకుండా ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసినా.. ప్రభుత్వం వాటిని కనీసం పట్టించుకోవడం లేదని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇక నాగారం మున్సిపాలిటీలో జనావాసాల మధ్య మద్యం షాపు ఏర్పాటు చేయడంపై వివరణ ఇవ్వాలంటూ రాష్ట్ర మున్సిపల్, ఎక్సైజ్ అధికారులతో పాటు.. షాపు ఏర్పాటు చేసిన వారికి కూడా తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది.

## మహాలక్ష్మీ అమ్మా.. రైతన్నను చల్లగా చూడమ్మా..!



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ నవంబర్ 26(నేటి శుభోదయ): మాచర్ల మండలం, చింతలతండా గ్రామంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ట మహెూత్సవంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని.., అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరిగి.., రైతన్నా మీకోసం కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.., రైతు శ్రేయస్సుకు కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను రూపొందిస్తుందని చెప్పారు. రైతు కంట ఆనందం కోసం సీఎం చంద్రబాబు, మంత్రి అచ్చెంనాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏడీ జగదీశ్వరరెడ్డి, ఏవో పాపకుమారి, టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ధారునాయక్, టీడీపీ మండల అధ్యక్షులు వీరాస్వామి, మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ మధుసూధన్ యాదవ్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గుండాల శ్రీనివాసరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కళ్లం అంజిరెడ్డి, స్వామీ నాయక్, సైదారావు, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గో ఆధారిత ప్రకృతి వ్యవసాయంతో లాభదాయకం

### రైతు సాధికార సంస్థ డైరెక్టర్ బాబురావు నాయుడు





(నేటి శుభోదయ) చింతూరు డివిజన్ న్యూస్:: రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా ఈరోజు అనగా బుధవారం 26/11/ 25 నా చింతూరు మండలం రత్నాపురం గ్రామంలో ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం రైతులు ఖాతాలో అన్నదాత సుఖీభవ పథకం క్రింద రాష్ట్ర ప్రభుత్వం ?5000/-కేంద్ర ప్రభుత్వం ?2000/- కలిపి ?7000 /- రూపాయలు జమ చేసిన సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సందేశాన్ని చదివి వినిపించి రైతు ఖాతాలో జమ అయినదో లేదో తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఇల్లా చిన్నరెడ్డి మాట్లాడుతూ డిమాండ్ ఆధారిత పంటలు పండించాలని సమాజంలో నేడు మారుతున్న ఆహార అలవాట్లకు అనుగుణంగా అన్నదాతలు సాగు పద్ధతులు మార్చుకోవాలి అని పంటల మార్పిడి పాటించాలని రాగులు జొన్నలు, సజ్జలు కొర్రలు,వంటి వాటికి మళ్లీ డిమాండ్ వచ్చిందని చిరుధాన్యాల సాగు మరింత పెరగాలని ప్రకృతిలో వచ్చే వాతావరణ మార్పులకు తట్టుకునే పరిష్కారం మార్గంగా ప్రకృతి వ్యవసాయం పెద్ద ఎత్తున అవలంబించాలని ఆయన తెలియజేసారు. రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాబురావు నాయుడు గారు మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలు ఏ



విధంగా అయితే మహిళా సాధికారత కోసం ఏర్పాటు చేయడం జరిగిందో అలాగే గో ఆధారిత వ్యవసాయం కోసం రైతులు సంఘాలుగా ఏర్పరచుకొని ప్రకృతి వ్యవసాయం చేయాలని,పురుగు మందులు వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు మరలాలాలి అని ప్రకృతి వ్యవసాయం పంటలకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉందని ఆ డిమాండ్ తగ్గట్టు రైతులు పండించాలని ఆయన కోరారు తదనంతరం రైతు ఖాతాలో అన్న దాత డబ్బులు జమ అయ్యింది లేదో తెలుసుకొన్నారు. డిస్టిక్ ఇంచార్జ్ భాస్కర్ గారు జీవామృతం ఎలా తయారు చేయాలో డెమో చేసి రైతులకు చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ ఓబిల్నేని నరసింహారావు, టీడీపీ సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు, సయ్యద్ ఆసిఫ్, రైతు సాధికార సంస్థ చింతూరు డివిజన్ ఇంచార్జ్ కొండ, సూపర్వైజర్ వెంకటేష్, వాలంటీర్ వెంకన్న జనసేన నాయకుడు కన్నారావు, సచివాలయ సిబ్బంది శివరామకృష్ణ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## గుడివాడ వైకాపా కార్యాలయంలో ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

### అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు నాయకులు



గుడివాడ, నవంబర్ 26 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏళ్లు పూర్తి అయిన నేపథ్యంలో గుడివాడ వైకాపా కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం మనదేనని విద్యార్థులకు భారత రాజ్యాంగం పై అవగాహన కల్పించాలని ,అంబేద్కర్ ఆశయాల సాధనకు యువత ముందుకు సాగాలని రాజ్యాంగాన్ని గౌరవించి ,రాజ్యాంగ విలువల పై ప్రజలను చైతన్య పరచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు.మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా ఎస్సీ విభాగ రాష్ట్ర అధికార ప్రతినిధి మెండా కిరణ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మట్టా జాన్ విక్టర్,చుండూరి శేఖర్,రేమల్లి నీలకంత్, తోట రాజేష్, కాకొల్లు ప్రసాద్,రావూరి చిన్న, బెజ్జం సువర్ణ రాజు, చింతా నాని, మెండా గంగాధర్, మెండా మధుబాబు, మెండా కరుణ్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## నేరెడ్మెట్ పోలీస్‌స్టేషన్‌లో రాజ్యాంగ దినోత్సవం



నేరెడ్ మెట్, నవంబర్, 26:(**నేటి శుభోదయ**): నేరెడ్మెట్ పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని అధికారులు ఘనంగా నిర్వహించారు.సీఐ సందీప్‌కుమార్ ఆధ్వర్యంలో రాజ్యాంగ ప్రస్తావిక (ప్రీయాంబుల్) పఠనం జరిగింది. అదేవిదంగా రాజ్యాంగ ప్రస్తావిక పఠనాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ సందీప్‌కుమార్ మాట్లాడుతూ "మన రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు ఆధారం. అందులోని న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వ విలువలను ప్రతి పౌరుడు గౌరవించాలి. పోలీసు అధికారులుగా రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడటం మన ప్రధాన బాధ్యత" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పోలీస్‌స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉప ఎన్నికల్లో జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గం నుండి ఎన్నికైన వి. నవీన్ యాదవ్ గారిచే శాసనసభలో సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేయించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్



నవంబర్ 26, 2025 హైదరాబాద్. నేటి శుభోదయ 26(నవంబర్): ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గం నుండి ఎన్నికైన వి. నవీన్ యాదవ్ గారిచే శాసనసభలో సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేయించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు. శాసనసభ భవనంలోని స్పీకర్ చాంబర్‌లో జరిగిన ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారు, మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి అజహరుద్దీన్, జి హెచ్ యం సీ మేయర్ విజయలక్ష్మి, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, కార్పోరేషన్ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు మరియు లెజిస్లేచర్ సెక్రటరీ వి. నరసింహా చార్యులు. నవీన్ యాదవ్ గారికి అభినందనలు తెలిపి అసెంబ్లీ రూల్స్ బుక్స్, ఐడెంటిటీ కార్డును అందజేసిన స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు.

## ఘనంగా భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం



చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవాన్ని చింతూరు దళిత కుటుంబ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రధాన సెంటర్ లో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డా:బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.అనంతరం చింతూరు దళిత కుటుంబ సంక్షేమ సంఘం న్యాయ సలహాదారులు ఆవులూరి సత్యనారాయణ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఏర్పాటు చేసి ఇప్పటికి 76 సంవత్సరాలు అయ్యిందని,ఇప్పటికే చాలా ప్రాంతాలలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న సామెత మాదిరిగానే ఉందని,రాజ్యాంగ ఫలాలు సక్రమంగా అనుభవించాలి అంటే ప్రతీ ఒక్కరూ రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను తెలుసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు.తదనంతరం సంఘ కార్యదర్శి ఇంటి సుదర్శన్ కుమార్ మాట్లాడుతూ దళిత కుటుంబ సభ్యులు అందరూ కుల మత భేదాలు వీడనాడి అందరూ ఐకమత్యంగా మేలుచుకోవాలని,ప్రతీ ఒక్కరూ రాజ్యాంగం గురించి చదివినట్టు అయితే చాలా సమస్యల నుండి బయటపడే మార్గం దొరుకుతుందని తెలిపారు.అనంతరం చదలవాడ కృపాకర్ మాట్లాడుతూ రాజ్యాంగం ఆవిర్భావించి 76 సంవత్సరాల కాలంలో ఇప్పటికి చాలా ప్రాంతాలలో ఏ మార్పు రాలేదని,చదువుకున్న యువత వీటిని మార్చడానికి తీవ్ర కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు లాడే శ్రీనివాసరావు, నక్కా రజనీ కుమార్,గుబ్బల ఆనంద్,మెల్లెం నాగేంద్ర,విజయ్,రాజేష్,సూరి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో ఆర్టీసీ డ్రైవర్ పై మరో దాడి!



నేటి శుభోదయ 26(నవంబర్): తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ డ్రైవర్ల పై ఈ మధ్య దాడులకు సంబంధించిన ఘటనలు రోజురోజుకు పెరుగుతూనే ఉన్నాయి. మొన్న హకీంపేటలో బస్సు డ్రైవర్ పై దాడి, రాజన్న సిరిసిల్ల జిల్లాలో కారుకు సైడ్ ఇవ్వలేదని ఆర్టీసీ డ్రైవర్ పై దాడి చేసిన ఘటన మరువక ముందే వరంగల్ జిల్లాలో మరో దాడి జరిగింది.. వరంగల్ జిల్లా నర్సంపేట దగ్గర బస్సు ఎక్కిన మందుబాబులు డ్రైవర్ తో గొడవకు దిగారు. గేర్ బాక్స్ పైన కూర్చొని బూతు పురాణం మొదలుపెట్టారు నర్సంపేట ఎమ్మెల్యే తన బంధువు అని చెప్పి మద్యం మత్తులో ఆర్టీసీ డ్రైవర్ పైదాడి చేశారు. అడ్డుకోబోయిన కండక్టర్ పై కూడా వారు దాడికి దిగారు. దీంతో డ్రైవర్ బస్సును నేరుగా పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లాడు మందు బాబు ల దాడికి సంబంధించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ మొదలుపెట్టారు.

## శ్రీ లక్ష్మీ కొత్త వెంకటరమణ స్వామి నూతన ధ్వజస్తంభానికి దాతలు సహకరించండి



యాడికి నవంబర్ 26 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ) : మండలంలోని కమలపాడు పంచాయతీ చింతరాయపల్లి సమీపంలో స్వయంభుగా వెలసిన శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ కొత్త వెంకటరమణ స్వామి (కొత్త రాయుడు) స్వామి గుడిలో ధ్వజస్తంభము శిధిలమైనది. అలాగే అభివృద్ధి కార్యక్రమాలు మొదలు పెట్టడం జరిగిందని ఆలయ అభివృద్ధి కమిటీ వారు తెలియజేశారు. కళ్యాణకట్టను విస్తరించి నూతన ధ్వజస్తంభము ఏర్పాటు చేసివిధంగా దాదాపుగా 12 లక్షల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలియజేశారు. మూఢం రాకముందే పూజలు నిర్వహించి కార్యక్రమం మొదలుపెట్టారు. మూఢం అనంతరం దాతలు భక్తులు సహకారంతో ఘనంగా పూజాధి కార్యక్రమాలు చేస్తామని లక్ష్మీ కొత్త వెంకటరమణ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ వారు తెలియజేశారు. ఆలయ ధ్వజస్తంభం కి సహాయం చేయదలచిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించాలని తెలియజేశారు. గంగవరం చంద్రయ్య శెట్టి గంగవరం రాజశేఖర (శేఖర్)9440515164



## డబ్బుల కోసం సర్వీస్ గన్ తాకట్టు పెట్టిన ఎస్ఐ..?



నేటి శుభోదయ 26(నవంబర్): హైదరాబాద్ అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో అనూహ్య ఘటన చోటు చేసుకుంది. ఎస్ఐ భాను ప్రకాష్‌కు చెందిన సర్వీస్ తుపాకీ అదృశ్యం కావడం తీవ్ర సంచలనం రేపింది. అయితే ఈ ఘటన వెనుక ఉన్న అనుమానాస్పద విషయాలు వెలుగులోకి రావడంతో పోలీస్ శాఖలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. దొంగతనం కేసు విచారణలో భాగంగా అసలు విషయం బయటికి రావడం.. డబ్బుల కోసమే సర్వీస్ గన్ ని తాకట్టు పెట్టారో..? లేదా అమ్మేశారో అనే అనుమానాలు హాట్ టాపిక్ గా మారాయి. జనవరిలో జరిగిన ఒక దొంగతనం కేసులో ఎస్ఐ భాను ప్రకాష్ స్వాధీనం చేసుకున్న బంగారం రికార్డుల్లో నమోదు కాలేదని పోలీసులు గుర్తించారు. ఈ నిర్లక్ష్యం బయట పడడం.. అదే సమయంలో అతని సర్వీస్ తుపాకీ కూడా కనిపించకపోవడంతో ఉన్నతాధికారులకు అనుమానం వచ్చింది. ఒకేసారి బంగారం, తుపాకీ రెండూ గల్లంతవడంతో ఇది కేవలం సాధారణ నిర్లక్ష్యం కాదని అధికారులు భావిస్తున్నారు. తాకట్టు పెట్టారా..? ఎస్ఐపై అనుమానాలు బిభాను ప్రకాష్ ఇటీవల ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నట్లుగా సహచరులు తెలిపారని సమాచారం. ఈ నేపథ్యంలో రికవరీ బంగారం, సర్వీస్ తుపాకీ రెండింటినీ తాకట్టు పెట్టి ఉండే అవకాశ

# గ్రామాల అభ్యున్నతే...దేశ అభ్యుదయం

### కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ రఘురాం, గుడివాడ ఎమ్మెల్యే రాము గుడ్లవల్లేరు కేడీసీసీ బ్యాంక్ లో ఘనంగా జరిగిన..పట్టాభి సీతారామయ్య, అస్వర్ధ నారాయణమూర్తి విగ్రహవిష్కరణ కార్యక్రమాలు ఎమ్మెల్యే రాముతో కలిసి కాంస్య విగ్రహాలను ఆవిష్కరించిన.... కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ రఘురాం




గుడ్లవల్లేరు, నవంబర్ 26 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): గ్రామాల అభ్యున్నతి ద్వారానే దేశ అభ్యుదయం సాకారమవుతుందని కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం,



గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గ్రామాలు స్వయం పోషకం కలిగి ఉండేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరు కేడీసీసీ బ్యాంకు ప్రాంగణంలో కేడీసీసీ సెంట్రల్ బ్యాంక్ వ్యవస్థాపకులు భోగరాజు పట్టాభి సీతారామయ్య,గుడ్లవల్లేరు భూమి తనకా బ్యాంక్ 35 ఏళ్ల అధ్యక్షులు అడుసుమిల్లి అశ్వర్ధ నారాయణమూర్తి కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాలు బుధవారం ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాముతో కలిసి రిమోట్ ద్వారా కాంస్య విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం రఘురాం, ఎమ్మెల్యే రాము, ఏపీ ఎస్డబ్ల్యుసి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు తదితర ప్రముఖులు సీతారామయ్య, నారాయణ మూర్తిల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.వేడుకల్లో భాగంగా జరిగిన సభలో బ్యాంకు చైర్మన్ రఘురాం, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడారు. గత కాలంలో సమాజం కోసం పాటుపడిన మహానుభావులను స్మరించుకుని వారి విగ్రహాలను ఏర్పాటు చేయడమే కాకుండా గతం,వర్తమానాన్ని బేరీజు చేసుకొని మనందరం ముందుకు వెళ్లాలన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నాటి రోజుల్లోనే విజన్ ఉన్న నాయకులు కృష్ణాజిల్లాలో అత్యధికంగా ఉండేవారన్నారు. వ్యవసాయం, విద్య,అనేక రంగాల్లో కృష్ణా జిల్లా దేశంలోనే ముందు వరుసలో ఉందనడానికి గత చరిత్ర సాక్ష్యం చెబుతుందనీ పేర్కొన్నారు. పట్టాభి రామ్ ,నారాయణ మూర్తి లాంటి మహాను బావులు ముందు చూపుతో వేసిన బాటలు నేటి తరానికి మేలు జరుగుతుందన్నారు. ప్రపంచానికి దిక్సూచిలా భారత్ ను నిలిపేందుకు ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు వికసిత్ భారత్ సాధనకు కృషి చేస్తున్నారని, వారి కృషిలో మనందరం భాగస్వామ్యం అవుదామని రఘురాం, ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. రావి,పిన్నమనేని మాట్లాడుతూ సమాజ ఉన్నతికి ఎన్నో సేవలు అందించిన మహానుభావుల విగ్రహాలను బ్యాంకు ప్రాంగణంలో ఏర్పాటు చేయడాన్ని హర్షం వ్యక్తం చేశారు.వారి ఆశయాలకు అనుగుణంగా మనందరం ముందుకు సాగాలని రావి,పిన్నమనేని ఆకాంక్షించారు.

అడుసుమిల్లి అశ్వర్ధ నారాయణమూర్తి ప్రైవేట్ ట్రస్ట్

ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గుడివాడ జనసేన ఇంచార్జి శ్రీకాంత్,బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు,మార్కెట్ యార్డ్ చైర్మన్ యార్లగడ్డ రవికుమార్, మండల టిడిపి అధ్యక్షుడు కొనరాజు బాపయ్య చౌదరి, గ్రామ టిడిపి అధ్యక్షులు రంగబాబు, గుడ్లవల్లేరు



పిఏసిఎస్ అధ్యక్షులు వెనిగళ్ళ నాగేశ్వరరావు, టిడిపి నాయకులు జంగం మోహన్ రావు, చాపరాల బాలాజీ,నవాబు, శివప్రసాద్, పోలవరపు వెంకట్రావు, నాగర్, రామారావు, దోకిపర్రు, వడ్లమన్నాడు, వెనుతురుమిల్లి, కౌతవరం సొసైటీ చైర్మన్లు శివాజీ రెడ్డి, బాబి, పిచ్చేశ్వరరావు, యుగంధర్,ట్రస్ట్ చైర్మన్ వల్లూరు పల్లి రామకృష్ణ,సభ్యులు వల్లూరుపల్లి సత్యనారాయణ, వల్లభనేని సుబ్బారావు,పూర్వపు ట్రస్టీ కొడాలి వెంకట కృష్ణారావు,కేడీసీసీ బ్యాంక్ సీఈఓ మనోహర్ శ్యాం, కేడీసీసీ ఉద్యోగులు, ట్రస్టు సభ్యులు, మండల ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# అనాదిగా బీసీలను మోసం చేస్తుంది కాంగ్రెస్

### సమన్వయంతో సర్పంచ్ అభ్యర్థులను ఎంపిక చేయండి
### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




మంథని, నవంబర్-26, నేటిశుభోదయ: అనాదిగా బీసీ సామాజికవర్గాన్ని మోసం చేస్తుంది కాంగ్రెస్ పార్టీనేనని, నెహ్రూ నుంచి మొదలు రాహుల్ గాంధీ వరకు మోసం చేస్తూనే ఉన్నారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపధ్యంలో బుధవారం మంథని పట్టణంలోని రాజగృహాలో నియోజకవర్గంలో ముఖ్య నాయకులతో సమీక్ష నిర్వహించి దిశా నిర్ధేశం చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హడావుడిగా ఎన్నికలకు వెళ్లి తమ మీద ఉన్న మచ్చను తొలగించుకోవాలనే ప్రయత్నం చేస్తోందని, జూబ్లీ ఎన్నిక గెలువడంతోనే ఇక మమ్మల్ని ఎవరూ నిలదీయరనే ఎదురు లేదనే ధీమాతో ఎన్నికలకు పోతాండ్లని బావించాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలలో ఒక్కటి కూడా నెరవేర్చకుండా దాడులు చేస్తూ ప్రజాస్వామ్యయుతంగా మాట్లాడితే నిలువరించే ప్రయత్నం చేస్తూ అనేక ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా కనీసం రెండు పనులు కూడా



చేయకుండా ముందుకు వెళ్తున్న విషయాన్ని ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అనాదిగా ఎక్కువ శాతం ఉన్న బీసీలను మోసం చేయడం పరిపాటిగా మారిందనే విషయాన్ని బీసీ సామాజికవర్గానికి అర్థం అయ్యేలా చెప్పాలన్నారు. నియోజకవర్గంలో ఎక్కువ సంఖ్యలో ఉన్న బీసీ సామాజిక వర్గాన్ని ప్రస్తుత ఎమ్మెల్యే కుటుంబం వాడుకుని ఈ వర్గాలకు మేలు చేస్తడని బావిస్తే ఎమ్మెల్యే కులం, కుటుంబం లేకపోయినా ఆదరించి అందలం ఎక్కిస్తే మనల్నే మోసం చేస్తున్నాడని అన్నారు. కులం మీద దూషిస్తాండ్లు నేను ఈ కులంలో పుట్టాలని అనుకున్ననా అని ఎమ్మెల్యే అంటున్నాడని, అయితే ఆ కులంలో పుట్టినా సంఖ్య లేకపోయినా 40ఏండ్లు అవకాశం ఇస్తే స్థానికంగా ఎన్ని ఓట్లు ఉన్నయో కుటుంబాలు ఎన్ని ఉన్నవో తెలియదా అని ప్రశ్నించారు. 60 నుంచి 70శాతం ఉన్న బీసీలు అధికారం ఇచ్చి అందలం ఎక్కిస్తే ఎమ్మెల్యే తన చేతితోనే మానీఫెస్టో రాసి మనల్ని పూర్తిగా మోసం చేశారని ఆయన గుర్తు చేశారు. బీసీలను మోసం చేయడంలో ఆనాడు నెహ్రూ అయితే ఈనాడు దుద్దిళ్ల శ్రీధర్ అని అన్నారు. సర్పంచ్ రిజర్వేషన్ విషయంలోనే తేటతెల్లమైందని, మహాముత్తారం, పలిమెల మండలాల్లో ఒక్క బీసీకి సర్పంచ్‌గా అయ్యే అవకాశం కల్పించలేదన్నారు. జిల్లాలో సంఖ్యను పూరిస్తు మండలాల్లో బీసీ సామాజికవర్గ సంఖ్య ఉన్నచోట తగిన ప్రాధాన్యత లేకుండా దుద్దిళ్ల నేతృత్వంలో రిజర్వేషన్ ప్రక్రియ జరిగిన విషయాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈవర్గాలకు అనాదిగా అలవాటు అయింది వీళ్లకు ఏమీ అర్థం కాదు ఏమీ చేయలేరని బావిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మనం చూస్తుంటే వింటుంటూగానే మోసం చేస్తున్నాడని, ఇటీవలికాలంలో ఎన్ని జీఓలు తీసుకువచ్చాడో అందులో ఏ జీఓ పనికి రాదని తెలిసినా జారీ చేసిన విషయాన్ని ఆయన వివరించారు. బీసీలకు రాజకీయంగా, విద్యా ఉపాధి అవకాశాల్లో రిజర్వేషన్‌లు కల్పిస్తామని మానీఫెస్టోలో పొందుపర్చారని, కానీ ఇప్పుడు అన్యాయం చేస్తున్నారని అన్నారు. రిజర్వేషన్‌ల విషయంలో న్యాయపరమైన ఇబ్బందులు రావచ్చు కానీ కాంట్రాక్ట్‌లు, బ్రాండీ షాపుల కేటాయింపులు వాళ్ల చేతుల్లోనే ఉంటాయని ఆయన తెలిపారు. అలాగే అన్ని కులాలకు కార్పోరేషన్‌లు పెడుతామని చెప్పిండ్లని గుర్తు చేశారు. ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న మంథని ఎమ్మెల్యే కాపోళ్లు కార్పోరేషన్ కోరుకుంటాండ్లని మాట్లాడిండే తప్ప కావాలని డిమాండ్ చేయలేదని, ఈనాడు అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి కూడా కాపులకు కార్పోరేషన్ ఇవ్వలేదన్నారు. ఆనాడు కార్పోరేషన్ కావాలంటేనే పాలాభిషేకాలు చేసిండ్లని ఆయన అన్నారు. కేవలం తాను కాపు సామాజికవర్గం కాబట్టే ఆనాడు కాపులపై ప్రేమ వొలకబోసారని, రైతులకు బోనస్ ఇస్తామని ప్రకటించి మోసం చేసిన విషయాన్ని గమనించాలన్నారు. ఎన్నికలు ఓట్లు వస్తే కులాలను వాడుకుని అధికారంలోకి రావడాన్ని గ్రామస్థాయిలో ప్రజలకు వివరించాలన్నారు. కాకా కలేల్కర్ కమీషన్ తుంగలో తొక్కిన విషయాన్ని ప్రతి బీసీ తెలుసుకోవాలన్నారు. నమ్మించి అందలం ఎక్కి మనల్ని ఇక్కడే వదిలేయడం అలవాటుగా మారిందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థులను గుర్తించి గెలుపుకోసం సమిష్టిగా పని చేయాలన్నారు. వర్గాలుగా కాకుండా సమిష్టిగా ఆలోచన చేసి అభ్యర్థిని ఎంపిక చేయాలని, కల్మషం లేకుండా నాయకులు పని చేయాలన్నారు. ఆనాడు కొంతమంది నాయకుల కోసం పోరాటం చేసి అందలం ఎక్కిస్తే నమ్మించి మోసం చేసి వెళ్లిపోయారని,అలాంటి వాళ్ల గురించి ఆలోచన చేయవద్దని అన్నారు. సమిష్టిగా కృషి చేస్తేనే ఫలితం సాధ్యమని ప్రతి ఒక్కరు గుర్తించాలని, ప్రభుత్వ వైఫల్యాలను, దుద్దిళ్ల మోసాలను ప్రజలకు వివరించాలని ఆయన పిలుపునిచ్చారు.

## గుడివాడ ఆర్డీఓ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించిన జిల్లా కలెక్టర్ డి. కె. బాలాజీ




గుడివాడ, నవంబరు 26 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ బుధవారం మధ్యాహ్నం గుడివాడ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాన్ని సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. వివిధ అంశాలకు సంబంధించిన రిజిస్టర్లు, నెలవారి నివేదికలు, పలు సర్వేల పురోగతి, కార్యాలయంలోని ఖాళీ పోస్టులు తదితర వివరాలపై గుడివాడ ఆర్డీఓను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ఆయన డిస్పాచ్ రిజిస్టర్, పే బిల్, ట్రెజరీ రీకన్సిలేషన్, ట్రెజరీ బిల్ రిజిస్టర్, టూర్ ప్రోగ్రాం, ల్యాండ్ అక్విజిషన్, ల్యాండ్ ఎంక్రోచ్మెంట్ యాక్ట్, ఆర్ ఓ ఆర్, హౌస్ సైట్స్ తదితర రిజిస్టర్లను స్వయంగా పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ వెంట ఆర్డిఓ జి బాలసుబ్రహ్మణ్యంతో పాటు కార్యాలయ ఉద్యోగులు ఉన్నారు.

## రాజ్యాంగదినోత్సవం సందర్భంగా అంబేడ్కర్ విగ్రహం కు ఘన నివాళులు..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి..: నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం ను పురస్కరిం చుకొని బుధవారం తెలంగాణ మైదాన ప్రాంత గిరిజన సంఘం రాష్ట్ర కన్వీనర్ వారిత్య తుకారం నాయక్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ అంబేద్కర్ సంఘము రాష్ట్ర అధ్యక్షులు పోతురాజు లాల్లయ్య హాజరయ్యారు చందా నగర్ జిహెచ్ఎంసి మున్సిపల్ సర్కిల్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. అనంతరం లాలయ్య మాట్లాడుతూ ప్రజలందరికీ భారత రాజ్యాంగమే ఒక ఆయుధంగా నిలబడి ఉన్నది అని పేర్కొన్నారు అందుకు నేటి 76వ రాజ్యాంగ దినోత్సవమే సజీవ సాక్ష్యం భారతదేశంలోని విద్య, వైద్యం, ఉద్యోగ తదితర ఆర్థిక రాజకీయ సమాజక పరమైన న్యాయపరమైన చట్టపరమైన రంగంలో సైతం అనేక హక్కుల కల్పించబడ్డాయి అని అన్నారు. ఈ కార్యక్రమం లో దేవనూరి నరసింహ, లక్ష్మి, నవీన్, ఖాజ మియా తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఏసిపి






ఏన్కూర్, నవంబర్ 26 ( నేటి శుభోదయం) ::: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఏసీపి వసుంధర యాదవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆమె అన్ని రికార్డులను సమీక్షించారు. పెండింగ్ లో ఉన్న ఎఫ్ఐఆర్ ల ను పరిశీలించారు. రౌడీలు, హిస్టరీ షీట్ ర ల పై నిఘా ఉంచాలని పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఆదేశించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదులను క్యూ ఆర్ కోడ్ విధానాన్ని అమలు చేయాలని సూచించారు. స్థానిక ఎన్నికలు నేపథ్యంలో గ్రామాలపై గట్టి నిఘా ఏర్పాటు చేయాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో క్రైమ్ రేటు ఎలా ఉందని ఎస్సై సంధ్య ను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా చూడాలని ఆమె తెలిపారు. ఎన్నికల సమయంలో సంఘ విద్రోహుల పట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. రాత్రి వేళలో పెట్రోలింగ్ ను గ్రామాలలో విస్తరింప చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వి ఎం బంజారా సీఐ ముత్తులింగం, ఎస్సై సంధ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సుబ్రహ్మణ్యస్వామి షష్టి మహోత్సవం



ఏన్కూర్, నవంబర్ 26, (నేటి శుభోదయం). ::: ఏన్కూరు మండల పరిధిలోని బురదరాఘవాపురంలో శ్రీ వల్లిసమేత సుబ్రహ్మణ్యస్వామి షష్టి మహోత్సవం వైభవంగా నిర్వహించారు. పురాతన శివాలయంలో ఉన్న సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో విగ్రహానికి



పంచామృతాలతో అభిషేకాలు చేశారు. స్వామివారి కావిడి సేవలో భాగంగా పూజలు నిర్వహించి ఉత్సవమూర్తులకు అభిషేకాలు చేశారు. అనంతరం కల్యాణోత్సవం, మహాఅన్నదానం వైభవంగా సాగింది. జిల్లా నలుమూలల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. కావిడిలతో దంపతులు గ్రామోత్సవం చేశారు. డప్పు వాయిద్యాలు, కోలాటాలతో జాతరను తలపించింది. హైకోర్టు న్యాయవాదులు మాదిరాజు శ్రీనివాసరావు,రామారావు, మధు, అర్చకులు హనుమత్ రామాచార్యులు, రంగాచార్యులు, గురుస్వాములు సీతారామచందర్‌రావు, చందర్‌రావు, రాము తదితరులు పాల్గొన్నారు.

# భాస్కర స్కూల్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం




చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ వేడుకులు శ్రీ భాస్కర విద్యానికేతన్ స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా భాస్కర స్కూల్ నుండి విద్యార్థులు మరియు సిబ్బంది భారత రాజ్యాంగం గురించి నినాదాలు ఇస్తూ ర్యాలీ గా చింతూరు ప్రధాన కూడలి నందు ఉన్న డా:బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి



ముఖ్య అతిథులుగా చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ మరియు సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ విచ్చేసారు.అనంతరం సిఐ గోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ భారత రాజ్యాంగం పట్ల పూర్తి అవగాహనా కల్గి ఉండాలని,అందులో విద్యార్థులు అయితే భారత రాజ్యాంగాన్ని చదివి అర్థం చేసుకొని,హక్కుల సాధన కొరకై పోరాట ప్రతిమ కనబరాచాలని పేర్కొన్నారు.తదనంతరం ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించడానికి డా:బీఆర్ అంబేద్కర్ ఎన్నో కష్టాలు అనుభవించి అనేక కష్టాలు పడుతూ,కులమత భేదాలను పక్కనపెడుతూ అందరి సంక్షేమం కోసం రాజ్యాంగం రచించారని,రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులకు భంగం వాటిల్లకుండా చూసుకోవాలని సూచించారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ రాంబాబు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ బీఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని,ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ముందుకు కొనసాగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పండెంట్ వేణు గోపాల్,పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

### రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



మచిలీపట్నం, నవంబర్ 26 ( అజయ్ నారగాని -నేటి శుభోదయ ): రానున్న తుఫాను కారణంగా రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. బుధవారం ఉదయం మంత్రివర్యులు మొవ్వ మండలం కారకంపాడు గ్రామ పర్యటన సందర్భంగా మార్గమధ్యలో పామర్రు సెంటరు నుండి గుడివాడ వెళ్లే రహదారిలో రైతులు ఒకవైపు ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ధాన్యం కొనుగోలుపై రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. మిల్లర్లు, అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో వాహనాలు రాక ధాన్యం కొనుగోలులో తాము ఇబ్బందులు పడుతున్నామని, రైతులు మంత్రి దృష్టికి తీసుకొని వచ్చారు. అంతేకాకుండా రంగు మారిన దాన్యం మిల్లర్లు తీసుకోవడం లేదని, ఆ ధాన్యాన్ని కూడా తీసుకునే విధంగా తగిన సహాయం చేయాలని రైతులు మంత్రికి విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రివర్యులు వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తో సెల్ఫోన్లో మాట్లాడుతూ రానున్న తుఫాను వలన రైతులకు ఎలాంటి నష్టము వాటిల్లకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. రైతులకు ఉన్న చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఇక్కడ రైతులంతా రహదారి వెంబడి ధాన్యం ఆరబోసుకుని ఉన్నారని, వెంటనే ధాన్యం రవాణాకు వాహనాలు ఏర్పాటు చేసి వచ్చే 4 రోజుల్లో మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు జిల్లా యంత్రాంగం వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. పామర్రు నియోజకవర్గానికి సంబంధించి మిల్లర్లు, ధాన్యం కొనుగోలుకు సంబంధించిన అధికారులందరినీ సమన్వయపరిచి రైతుల ఇబ్బందులను తొలగించే విధంగా చొరవ చూపాలన్నారు.

# భక్తిశ్రద్ధలతో సుబ్రహ్మణ్యస్వామికి పూజలు

## మంథనిలో శ్రీ సుబ్రహ్మణ్య షష్టి వేడుకలు

మంథని, నవంబర్-26 నేటి శుభోదయ : ఎంతో మహిమాన్వితము కలిగిన శ్రీ సుబ్రహ్మణ్యస్వామికి బుధవారం మంథనిలో సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా భక్తులు ఘనంగా పూజ నిర్వహించారు. ఉదయం 5 గంటల నుండి భక్తుల రాకతో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్మించిన శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయం భక్తులతో సందడి వాతావరణం నెలకొంది.

### శ్రీ సుబ్రహ్మణ్యస్వామి విశిష్టత :

దేవేంద్రుడు మార్గశిర శుద్ధ షష్ఠినాడు దేవసేనతో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి అత్యంత వైభవంగా వివాహము జరిపించిన ఈ రోజును శ్రీ సుబ్రహ్మణ్య షష్ఠి గా పరిగణిస్తారు.పూర్వం మూడు లోకాలను భయభ్రాంతులను చేస్తూ బాధిస్తున్న తారకా సురుడు అను రాక్షసుని బారి నుండి రక్షణ పొందుటకై దేవతలు బ్రహ్మదేవుని శరణువేడారు. దానికి బ్రహ్మ వారికి ఒక సూచన చేశారు. ఈ తారకాసురుడు అమిత తపోబల సంపన్నుడు, అమిత బలశాలి, వీనికి ఈశ్వర తేజాంశ సంభవుని వల్లకాని వానికి మరణము లేదని తెలిపారు. కావున మీరు సతివియోగ దుఃఖముతో ఉన్న ఈశ్వరునకు ఆ సతీదేవియే మరు జన్మయందు గిరిరాజు హిమవంతునకు పుత్రికగా అవతరించిన ఆ పార్వతీదేవికి వివాహం జరిపించండి. వారికి కలుగు పుత్రుడే తారకాసురుని సంహరించగల సమర్థుడు అవుతాడు అని అన్నారు. అప్పటికే తపోదీక్షలో ఉన్న పరమశివునకు సేవలు చేస్తున్న ఆ జగన్మాత పార్వతికి శివునకు అన్యోన్యత చేకూర్చే వాతావరణాన్ని కల్పించేందుకు దేవతలు మన్మధుని ఆశ్రయిస్తారు. మన్మధుని పూలబాణాలతో ఈశ్వరుని చలింపచేసి తాను ఈశ్వరుని ఆగ్రహానికి గురు అయినా పార్వతి పరమేశ్వరుల కళ్యాణానికి మన్మధుడు కారణ భూతుడవుతారు. కళ్యాణం అనంతరం దేవతల అభ్యర్థనమేరకు పునర్జీవింపబడతారు. ఇలా ఉండగా పార్వతీ పరమేశ్వరులు ఏకాంత ప్రణయానంద సమయములో అగ్నిదేవుడు పావురం రూపంలో వారి ఏకాంత మందిరంలోకి ప్రవేశిస్తాడు. అది గ్రహించిన పరమ శివుడు తన దివ్య తేజస్సును ఆ అగ్నిహోత్రునిలోకి ప్రవేశపెడతాడు. దానిని



భరించలేక ఆ దివ్య తేజమును గంగానదిలో విడచి పెడతాడు. ఆ తేజము ఆ సమయమందు ఆ నదిలో స్నానమాడుచున్న షట్‌కృత్తికల దేవతల గర్భాన ప్రవేశిస్తుంది. ఆ రుద్ర తేజమును వారు భరించలేక రెల్లుపొదలో విసర్జిస్తారు. అంత ఆ ఆరు తేజస్సులు కలసి ఆరు ముఖాలతో ఒక దివ్యమైన బాలుడుగా ఉద్భవిస్తాడు. ఇది తెలిసిన పార్వతీ పరమేశ్వరులు రుద్రాంశ సంభూతునిగా ఆ షణ్ముఖుని అక్కున చేర్చుకుని కైలాసం తీసుకుని వెళతారు. ఆ బాలుడు గంగాగర్భంలో తేజో రూపంలో ఉన్నందుకు గాంగేయుడని , షట్‌కృత్తికలు వానిని పెంచి పెద్దచేసిన కారణం వల్ల ఆరు ముఖాలు కలవాడు అగుటవల్ల షణ్ముఖుడని, కార్తికేయుడని, అతడు గౌరీశంకరుల పుత్రుడగుటచే కుమారస్వామి అని,సుబ్రహ్మణ్యస్వామి అని నామాలతో పిలువసాగారు. కారణజన్ముడైన ఈ స్వామి పార్వతి పరమేశ్వరులు, దేవతలు కోరిక మేరకు కుమారస్వామిగా చేసి , వానిని దేవతల సర్వ సైన్యాధ్యక్షునిగా నియమించి పరమేశ్వరుడు "శూలం" మొదలైన ఆయుధాలను ఇవ్వగా జగన్మాత పార్వతి కుమారుని దీవించి "శక్తి" అను ఆయుధాలను ఇచ్చి సర్వశక్తివంతుడ్నిచేసి, తారకాసురునిపై యుద్ధ శంఖారావాన్ని మ్రోగిస్తారు. స్వామి నెమలి వాహనారూఢుడై ఆరు ముఖాలు పన్నెండు చేతులతో ఉగ్రరూపందాల్చి ఆరు చేతులతో ధనస్సులను మరో ఆరు చేతులతో బాణాలు ధరించి కొన్ని అక్షౌహిణులను సంహరించి, రాక్షస సేనను ఒకేసారి సంహరించాలని తలచి సర్వరూపం దాల్చి వారిని ఉక్కిరి బిక్కిరి చేసి, భీకర యుద్ధములో తారకాసురుని సంహరించి విజయుడవుతారు. సర్వశక్తి స్వరూపుడైన ఈ స్వామికి దేవేంద్రుడు దేవసేనతో వివాహము జరిపిన ఈ రోజును "శ్రీ సుబ్రహ్మణ్యషష్ఠి"గా పరిగణిస్తారని , సర్వులకు పూజ్యనీయులైన శ్రీ వేదవ్యాసులవారు దీని విశిష్టతను వివరించారు. ఈ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి దేశమంతటా దేవాలయాలు ఉన్నాయి. ఈ రోజున "శ్రీవల్లి దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి" వారికి భక్తులు కళ్యాణోత్సవములు, సహస్రనామ పూజలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. స్వామి ఆరాధనవల్ల నేత్రరోగాలు చర్మవ్యాధులు తగ్గుతాయని పెళ్లికాని వారికి వివాహం జరిగి సత్‌సంతాన సౌభాగ్యం కలిగి ఆయురారోగ్య ఐశ్వర్యము లతో వర్ధిల్లు తారని ప్రజల విశ్వాసం. అలా సంతానం కలిగినవారు శ్రీ స్వామివారి సహస్రనామాలలో ఇష్టమైన పేరును వారి బిడ్డలకు పెట్టుకుంటారు. ఈ పుణ్యదినమున శ్రీ స్వామికి పాలు, పండ్లు , వెండి , పూలు పడగలు , వెండి కళ్ళు మొదలైన మొక్కుబడులు సమర్పిస్తారు.పుణ్యప్రదమైన శ్రీ సుబ్రహ్మణ్యషష్ఠి రోజున మనమంతా శ్రీ స్వామి విశేష పూజలు గావించి శ్రీ స్వామివారి కృపాకటాక్ష వీక్షణలు పొందుదామ.సుబ్రహ్మణ్య స్వామివారిని ఆరాధిస్తే పెళ్ళి కాని వారికి సంతానం లేని వారికి ఇది అమృత తుల్యమైన అవకాశం. సుబ్రహ్మణ్యుని అనుగ్రహముతో వివాహ ప్రాప్తి సత్సంతానం , వంశాభివృద్ధి , జ్ఞానము , తేజస్సు, పాప కర్మల నుండీ విముక్తి కలుగుతుంది.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

### - రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని

### ఎన్నికల ప్రవర్తనా నియమావళి కట్టుదిట్టంగా అమలు

### నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాట్లు

### పంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్




ఖమ్మం, నేటి శుభోదయ ::: పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో



కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయతీలకు సాధారణ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమీషన్ షెడ్యూల్ విడుదల చేసిందని తెలిపారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి గ్రామానికి అప్ డేట్ చేసిన రిజర్వేషన్లు, ఏ విడత పోలింగ్ ఉంటుంది, పోలింగ్ కేంద్రాల జియో లోకేషన్ వివరాలు వెంటనే టి-పోల్ వెబ్ సైట్, యాప్ లో నమోదు చేయాలని అన్నారు. టి-పోల్ వెబ్ సైట్, ఎన్నికల సందర్భంగా వచ్చే ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లాలో నోడల్ అధికారిని నియమించి ఫిర్యాదులను పరిష్కరించాలని అన్నారు. రెండు కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాల్లో ఉన్న భవనం దగ్గర హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, వెబ్ క్యాస్టింగ్ జరిగే పోలింగ్ కేంద్రాల వివరాలు పంపాలని, పోలింగ్ కేంద్రాలలో మంచి వెలుతురు, ఫర్నిచర్, పవర్ సరఫరా వంటి ఏర్పాట్లు చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 27న ఉదయం 10.30 గంటల వరకు విడుదల చేయాలని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు పంచాయతీ పరిధిలోని ఓటరు జాబితా వివరాలను ప్రచురించాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా అవసరమైన మార్గదర్శకాలను జిల్లా ఎన్నికల అధికారులు జారీ చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రింటర్లకు అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార కరపత్రాల ముద్రణ చేయవద్దని ఆదేశాలు జారీ చేయాలని, ఎన్నికల ప్రచారం సంబంధించి అభ్యర్థుల వ్యయ వివరాలను నమోదు చేసేందుకు ధరలను ఖరారు చేయాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ లకు ఎన్నికల కమీషనర్ సూచించారు. ప్రతి మండలానికి ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, ఒక ఏ.ఈ.ఓ. (సహాయ వ్యయ వివరాల నమోదు అధికారి), ప్రతి జిల్లాకు ఒక స్టాటిక్ సర్వేలెన్స్ బృందం ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తప్పనిసరిగా జరిగేలా పర్యవేక్షించాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎం.సి.ఎం.సి. కమిటి, జిల్లా మీడియా సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో వినియోగించే ఎలక్ట్రానిక్ వీడియోలకు ముందుగా ఎం.సి.ఎం.సి. అనుమతి ఉండాలని అన్నారు. ఎన్నికల దృష్ట్యా తనిఖీలు నిర్వహించే సందర్భంలో రైతులు పంట డబ్బులు తీసుకుని వెళ్లే సమయంలో తప్పనిసరిగా రశీదు పెట్టుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులతో మాట్లాడుతూ టీ- పోల్ లో రిజర్వేషన్, పోలింగ్ లోకేషన్, పోలింగ్ సిబ్బంది, మైక్రో అబ్జర్వర్ వివరాలు అప్ లోడ్ చేయాలని అన్నారు. 63 క్లస్టర్ పరిధిలో ఉన్న గ్రామ పంచాయతీలలో మొదటి విడత ఎన్నికల నిర్వహణకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల, ఓటరు జాబితా గ్రామంలోని మూడు ప్రాముఖ్య ప్రదేశాలలో అతికించడం, స్థానికంగా పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రశాంతంగా ఎన్నికలను నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ర్యాలీలు, ఇతర సభ్యుల నిర్వహణకు అనుమతులు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ కేంద్రాలకు 100 మీటర్ల దూరం మార్కింగ్ చేయాలని అన్నారు. ఎన్నికల వ్యయ వివరాల నమోదు కోసం రేట్ లిస్ట్ ఫైనల్ చేసి పోటీ చేసే అభ్యర్థులకు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించాలని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రింటర్ లకు నోటిసులు జారీ చేయాలని, అనుమతి లేకుండా ఎటువంటి రాజకీయ సంబంధ నోటిసులు ముద్రణ చేయవద్దని అన్నారు. ఎన్నికల




సంబంధించి బిల్లులు వెంటనే సమర్పించాలని, కలెక్టరేట్ లో జిల్లా మీడియా సెల్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. రాజకీయ పార్టీల, అభ్యర్థులకు సంబంధించిన ప్రకటనలు ముందుగా ఎం.సి.ఎం.సి. అనుమతి తీసుకోవాలని అన్నారు. ఎన్నికల సమయంలో సీజ్ చేసిన డబ్బులు ఆధారాలు పరిశీలించి విడుదల చేసేందుకు అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. నామినేషన్ స్వీకరణ, పోలింగ్ వివరాలు, ఇతర ఎన్నికల సంబంధించిన వివరాలు ప్రతి మండలం నుంచి అప్ డేట్ చేసే విధంగా వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికలకు సంబంధించిన రిపోర్టింగ్ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. పోలింగ్ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం తప్పనిసరిగా అందేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాలు, బ్యాలెట్ బాక్సులు, ఇతర పోలింగ్ సామాగ్రి మండల స్థాయిలో అందుబాటులో పెట్టాలని అన్నారు. ఎన్నికల ప్రచారంలో ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వ సిబ్బంది ,అధికారులు, పోలింగ్ సిబ్బంది, ఉద్యోగులు భాగస్వామ్యం కావద్దని సూచించారు. ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డీపీఓ ఆశాలత, డిఆర్డిఓ సన్యాసయ్య, ఎన్నికల నోడల్ అధికారులు, ఆర్డీఓ నరసింహా రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ఎం. అపూర్వ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రైతన్నా మీ కోసం కార్యక్రమం ప్రభుత్వం అండ



ఉరవకొండ నవంబర్ 26 మండల రిపోర్టర్ సీతామహలక్ష్మి ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ) మండలంలోని బూదగవి గ్రామం లో బుధవారం రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్క రైతు ఆధార్ తీసుకొని అన్న దాత సుఖీభవ అందిందా లేదా తెలుసుకుంటూ అగ్రికల్చర్ హేమ వెటర్నటి గురస్వామి ప్రతి ఒక్క రైతు ఫోటో తీయడం జరిగింది. అలాగే రానున్న ఐదు సంవత్సరాల్లో ఈ క్రింది ఐదు విధానాలుతో కార్యచరణ అమలుకు ఒకటి నీటిభద్రత రెండవ డిమాండ్ ఆధారిత పంటలు మూడు అగ్రిటేక్ నాలుగు ఫుడ్ ప్రోసిసింగ్ ఐదు ప్రభుత్వం నుంచి మద్దతు ఈ ఐదు విధానాలు తో కార్యచరణ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. అలాగే పాడి రైతు లకు అండగా ఉంటోంది అని చెప్పి పాంప్లేట్ ను ప్రతి రైతు కు అగ్రికల్చర్ హేమ వెటర్నటి గురస్వామి కు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అధికారులు రైతులు పాల్గొనడం జరిగింది..



# భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా

### తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఘన నివాళులు



యాడికి నవంబర్ 26 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శు భోదయ తెలుగు దినపత్రిక ) మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాజ్యాంగ రచయిత డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. టిడిపి మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ మాట్లాడుతూ భారతదేశంలో జాతీయ న్యాయ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నవంబరు 26న జరుపుకుంటారు. 1979లో నాటి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రతి సంవత్సరం నవంబరు 26న నేషనల్ లా డే నిర్వహించాలని ప్రకటించారు. 1949లో భారత రాజ్యాంగ కమిటి రాజ్యాంగ ముసాయిదాను చేపట్టిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ,మాజీ ఎంపిపి వేలూరు రంగయ్య, వేములపాడు సింగిల్ విండో ప్రెసిడెంట్ నాగముని రెడ్డి, తాడిపత్రి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పరిమి శ్రీహరి,టిడిపి నాయకులు ఆదినారాయణ,విశ్వనాథ్, తిరం పురం నీలకంఠ,రాజశేఖర్,తాంద్ర విక్రమ్ మధురాజు,గన్నే రమేష్, ఉదయ్, బొట్టు శేఖర్,హాజీపీరా, గోపాల్ నాయుడు,చంద్రశేఖర్ రెడ్డి, కూన వెంకట స్వామి,చాంద్ భాష,రఫీ, రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

# సేవలో అగ్రగామి వాసవి క్లబ్

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

**గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన...ఎమ్మెల్యే రాము**



గుడివాడ, నవంబర్ 26 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. గుడివాడ రూరల్ మండలం పర్ణాస గ్రామంలో పెంచేసి ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామివారి షష్టి వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. వేడుకల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, కూటమి నాయకులు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకల్లో పాల్గొన్న భక్తులకు ఎమ్మెల్యే రాము అభివాదాలు చేస్తూ షష్టి శుభాకాంక్షలు తెలిపారు. ఎంతో వైభవంగా జరుగుతున్న స్వామివారి షష్టి వేడుకల్లో పాల్గొనడం సంతోషకరమని ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు. భక్తులందరూ షష్టి వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజలందరిపై స్వామివారి దీవెనలు, కరుణ,కటాక్షాలు ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే రాము చెప్పారు. పూజా కార్యక్రమాల అనంతరం ఎమ్మెల్యే రాము మరియు కూటమి నాయకులకు వేద పండితులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించగా దేవస్థాన కమిటీ పెద్దలు గౌరవ సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, మండల టిడిపి నాయకులు కర్రె వెంకటగిరి, చీకటి శేషగిరిరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోరీపర్తి సుబ్బారావు, డైరెక్టర్ రషీద్ బేగ్, దేవస్థాన కమిటీ పెద్దలు కట్టా సుబ్రహ్మణ్యం, కుమారస్వామి, వెంకటేశ్వరరావు, గొర్ల ప్రసాద్, గొల్ల సుబ్బారావు, గోరిపర్తి శ్రీనివాసరావు, బచ్చుల శివ, పల్లపోతు బసవయ్య, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జనసైనికుల కష్టానికి!...

**ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యానే ఆదర్శం..**



వి.ఆర్.పురం,నవంబర్26(నేటి శుభోదయ ప్రతినిధి): జన సైనికుల సేవాభావం,ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, స్ఫూర్తితో వరరామచంద్రాపురం,మండలం చిన్నమట్టపల్లి,గ్రామంలో అంతర్గత రహదారి మట్టిపోసి తాత్కాలిక మరమ్మత్తులు చేశారు. ప్రజలకు నడవడానికి కొద్దిగా ఇబ్బందులు ఉన్ననేపథ్యంలో గుంతలు పూడ్చడం అటుగా తిరిగే వాహనాల ఇబ్బందులు తీర్చడం, అద్భుతమైన కార్యక్రమంగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ,కొనియాడారు.అంతర్గత రోడ్ల పరిస్థితి పై కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తాతామని చెప్పారు. జనసైనికులు చేసిన ఆ కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. ఇద్దరు సోదరులు కారం సత్తిబాబు,కారం నాగేంద్ర, మహోత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని హర్షం వ్యక్తం చేశారు.

## ఆడిగిందే తడవుగా!.. భరోసా ఇచ్చారు!..

**అన్నీ అందించి ఆదుకున్నారు!..**




వి.ఆర్.పురం,నవంబర్26(నేటి శుభోదయ ప్రతినిధి): చింతూరుమండలం, ఏడుగురాళ్లపల్లి,పంచాయతీ కాటుకపల్లి గ్రామానికి చెందిన కుంజా రామారావు,ఇల్లు ప్రమాద వశాత్తు మంగళవారం సాయంత్రం 4



గంటలసమయంలోభారీ అగ్నిప్రమాదం జరిగింది.విషయం తెలుసుకున్న!జె.కె.సి.టి ట్రస్ట్ చైర్మన్,చింతూరు మండల తెలుగుదేశంపార్టీఅధ్యక్షులు,ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్,తెల్లవారుజామున 5.25 గంటలకు సంఘటన స్థలానికి చేరుకునిపరిశీలించారు.బాధితులను ఓదార్చారు. అండగా ఉంటానని,భరోసా ఇచ్చారు. ఇచ్చిందే తడవుగా!ట్రస్ట్ ద్వారా సహాయం చేస్తామని,బాధితులను వెంటనే చింతూరు పిలిపించి, ఇంటికిసరిపడా10 రేకులు,10 పైపులు,20 కేజీ ల బియ్యం,నిత్యావసరాల కొరకు 5000/- రూపాయల నగదు, అందించడం జరిగింది.ఈకార్యక్రమంలో బొర్రా నరేష్,పిసల్మాన్రాజు, ఎం.డి,రియాజ్, ఉమామహేశ్వరావు, జానీ తదితరులు పాల్గొన్నారు.

## కుంజా శ్రీను పై దాడి చేసిన వారిపై తక్షణమే చర్య తీసుకోవాలి...

**క్వారీలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలి**

**రంపచోడవరం ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ...**




వి.ఆర్.పురం,నవంబర్ 26(నేటి శుభోదయ ప్రతినిధి): ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు కుంజా శ్రీనుపై,జరిగిన దాడిని ఆదివాసీ గిరిజన సంఘంజిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది.ఇలాంటి భవిష్యత్ లో పునరావృతం కాకుండా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.బుధవారం ఈసందర్భంగా ఆదీవాసి గిరిజనసంఘం జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్, మాట్లాడుతూ క్వారీ విషయమై!గత కొంతకాలంగా వివాదం నెలకొని ఉందని అట్టి విషయాన్నిఅధికారుల దృష్టికి తీసుకువెళ్లినా! ఇప్పటివరకు అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోవడం దారుణమని,ఆయన ఆరోపించారు.దీనిని ఆసరాగా చేసుకున్నటువంటి గుత్తేదారులు అక్రమాలను ప్రశ్నిస్తున్నటువంటి ఆదివాసి నాయకునిపై దాడికి ప్లాన్ చేసిఆదివాసీలచే దాడిచేయించే విధంగా చేసి భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నారని,ఇది మంచి పద్ధతి కాదని సూచించారు. ఫిఫ్త్ మరియు సిక్స్త్ షెడ్యూల్ ప్రాంతాల్లో ఉన్నటువంటి ఆదివాసి చట్టాలను అధికారులే తుంగలో తొక్కిచర్యలు తీసుకోకుండా ఉండడం వల్లే నేడు ఆగ్రామంలో గొడవలు సృష్టించబడుతున్నాయని తక్షణమే అధికారులు స్పందించి క్వారీ అక్రమాల విషయంపై సమగ్ర విచారణజరిపి అక్రమార్కులపై చర్యలుతీసుకోవాలని అన్నారు. సమస్యపరిష్కరించవలసినటువంటి అధికారుల ఉదాసీన వైఖరి,నేడు సమస్యలు వస్తున్నాయని వెంటనే దీనిపై సమగ్ర విచారణజరిపి చర్యలు తీసుకోవాలని దాడి చేసినటువంటి వారిని కఠినంగా శిక్షించాలని పత్రికా ప్రకటనలో కోరారు.ఈ ప్రకటన చేసినవారిలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్,పూనెం ప్రదీప్ కుమార్,బాబు,బోరయ్య పులి బోజ్జి,మొట్టం రాజయ్య, పోడియం శ్రీరామ్ మూర్తి,పూసం రవి వర్మ,తదితరులు పాల్గొన్నారు.

**రూ. 50 లక్షల స్థలం విరాళం, పారాయణ భవన్ నిర్మాణానికి 20 శాతం నిధులు ఇస్తామని హామీ!**

**అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ చేతుల మీదుగా లక్షల విలువైన స్థలం రిజిస్ట్రేషన్, బస్సు షెల్టర్లు ప్రారంభం.**

**షాద్‌నగర్‌లో రూ. 50 లక్షల స్థలం విరాళ పత్రాల అందజేసిన దాతలు ఎలుకుర్తి నారాయణ, శ్రీనివాస్ లు**

**హర్షం వ్యక్తం చేసిన భగవద్గీత పారాయణ కమిటి సభ్యులు**




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 26: వాసవి క్లబ్ షాద్‌నగర్, వాసవి క్లబ్ వనిత షాద్‌నగర్ వారి ఆధ్వర్యంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు వి.సి.గోల్డెన్ కే.సి.జి.ఎఫ్. ఇరుకుల రామకృష్ణ బుధవారం గుడ్ విల్ విజిట్




కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన పలు అభివృద్ధి, సేవా కార్యక్రమాలను ప్రారంభించారు.షాద్ నగర్ లోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆర్యవైశ్య సంఘం షాద్‌నగర్ కోశాధికారి పోల శశిధర్ సౌజన్యంతో ఆర్థికంగా వెనుకబడిన యువతి వివాహానికి అవసరమైన పుస్తెమెట్టెలను ఇంటర్నేషనల్ అధ్యక్షుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. అదేవిధంగా ? షాబాద్ మండలం కుర్వగూడ గ్రామంలో దాతలు పలపట్ల పాండురంగం, దండు శ్రీనివాస్, ఎలుకుర్తి శ్రీనివాస్ సహకారంతో నిర్మించిన బస్సు షెల్టర్ను ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ప్రారంభించారు. షాబాద్ మండలం సర్దార్‌నగర్‌లో దాత బూర్గు జగదీశ్వర్, అతని కుమారులు రాఘవేందర్, సతీష్ ఏర్పాటు చేసిన మరో బస్సు షెల్టర్‌ను కూడా ఇరుకుల రామకృష్ణ ప్రారంభించారు. ఈశ్వర్ కాలనీ అమ్మవారి టెంపుల్ వద్ద సిమెంట్ టేబుల్‌ను అందించారు.

**పారాయణ కమిటీకి రూ. 50 లక్షల స్థలం విరాళం:**

షాద్‌నగర్ పట్టణంలోని రామ్ మందిర్ దేవాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అత్యంత ముఖ్యమైన ఘట్టం జరిగింది. భగవద్గీత పారాయణ కమిటీకి ఇచ్చిన మాట ప్రకారం వారికి షాద్‌నగర్ లో భవన నిర్మాణం కోసం దాతలు ఎలుకుర్తి నారాయణ, ఎలుకుర్తి శ్రీనివాస్ పద్మావతి కాలనీలో దాదాపు రూ.50 లక్షలకు పైగా విలువైన 215 గజాల స్థలాన్ని విరాళంగా ఇచ్చారు. ఈ స్థలానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ ద్వారా పారాయణ కమిటీకి అందించారు. ?ఈ సందర్భంగా అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ మాట్లాడుతూ... డిసెంబర్‌లోగా పారాయణ భవన్ మొదటి దశ నిర్మాణం పూర్తి చేస్తే, నిర్మాణంలో 20 శాతం నిధులను వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా కేటాయిస్తామని హామీ ఇచ్చారు. వాసవి క్లబ్ షాద్‌నగర్, వనిత షాద్‌నగర్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా కోట్లాది రూపాయల సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ సేవలకు గాను భారత ప్రభుత్వం తమ క్లబ్‌ను ఉత్తమ సేవా క్లబ్‌గా గుర్తించి సేవ పురస్కారాన్ని ఇచ్చిందని గుర్తు చేశారు. ఆర్యవైశ్యుల ద్వారా సేకరించిన ధనాన్ని సమాజాభివృద్ధికి వెచ్చిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా భగవద్గీత పారాయణ కమిటీ అధ్యక్షులు టి. స్వరాజ్ బాబు, కమిటీ సభ్యులు భవన నిర్మాణానికి స్థలాన్ని ఇచ్చిన దాతలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. భవన నిర్మాణానికి ?దాతలు గుడిపాటి నిర్మల, డాక్టర్ గుడిపాటి సురేష్ భవన నిర్మాణానికి రూ. 1,11,000 విరాళం అందించారు. మరో దాత ?వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ అనంతం రూ. 11,000 ఇస్తున్నట్లు హామీ ఇచ్చారు. అదేవిధంగా ?వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులు సూరిశెట్టి నరసింహ గుప్త కూడా రూ. 11,000 విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమాల్లో అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణతో పాటు డిస్టిక్ గవర్నర్ డాక్టర్ అనంతం, సెక్రటరీ సంతోష, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ దొంతుపాడు రంగయ్య, సూరిశెట్టి నరసింహ గుప్తా, ఎలుకుర్తి శ్రీనివాస్, వాసవి క్లబ్ అధ్యక్షులు కల్వ మాణిక్యం, వనిత అధ్యక్షురాలు కల్వ మధుప్రియ, జోన్ చైర్మన్లు గుడిపల్లి వెంకటరమణ, కొండరమ, విజయలక్ష్మి, కార్యదర్శులు గుబ్బ సురేష్, స్వప్న కుమార్, కోశాధికారులు కొవ్వూరు నవీన్ కుమార్, స్రవంతి వాసవి క్లబ్, వనిత క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం అనుబంధ సంఘాల సభ్యులు, ఆర్యవైశ్యులు, భగవద్గీత పారాయణ కమిటీ సభ్యులు, పుర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పత్తి, వరి కొయ్యలను కాల్చకుండా ఉందాం

**వాతావరణాన్ని, మన ఆరోగ్యాన్ని, భూసారాన్ని పరిరక్షించుకుందాం**

**పంట పొలాలను నిస్సారం చేయవద్దు : డీఏఓ డి పుల్లయ్య**



ఖమ్మం, రఘునాధ పాలెం, నేటి శుభోదయ ::: పంట పొలాల్లో పత్తి, వరి కొయ్యలను తగులబెట్టి సారవంతమైన



భూమిని నిస్సారం చేయవద్దని జిల్లా వ్యవసాయాధికారి



పుల్లయ్య రైతులకు సూచించారు. ఖమ్మం జిల్లా, రఘునాథపాలెం మండలం చింతగుర్తి, పరికల బోడు తండా లో బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భం గా అయన రైతులతో మాట్లాడారు. సాగుచేసిన పొలం లోవ్యర్థాలను తాగులబెడుతున్న రైతులకుఅవగాహన కల్పించారు.



ఇలా చేయడం వలన భూమిలో పంటలకు మేలు చేసే బాక్టీరియా నశించి పోతుందనివివరించారు. అనంతరం పత్తి, మిర్చి పంటలని పరిశీలించారు. వర్షాలకు పత్తి దెబ్బ తిని పోయిందంటూ రైతులు ఆయనకు ఎకరువు పెట్టారు. మిర్చి పై తక్కువ పేస్టీసైడ్స్ వాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమమంలో ఆయనవెంట ఏఈఓ బాలాబత్తుల శిరిణ్మయి తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ లో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**రాజ్యాంగ విలువలను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత - ఎర్ర యాకన్న**



సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ కూకట్పల్లి, నవంబర్ 26, 2025.: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్‌లో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎర్ర యాకన్న అధ్యక్షత వహించారు. రాజ్యాంగ నిర్మాత, భారత మహా రత్నుడు, భారత ప్రజాస్వామ్యానికి శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎర్ర యాకన్న మాట్లాడుతూ, "భారత రాజ్యాంగం మనందరికీ సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం, న్యాయం అనే ప్రాథమిక హక్కులను ప్రసాదించిన గొప్ప పత్రం. భారత గణతంత్రాన్ని ప్రపంచంలో అత్యుత్తమ ప్రజాస్వామ్యంగా నిలబెట్టడానికి రాజ్యాంగం బలమైన పునాది" అని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ప్రజాస్వామ్యం బలోపేతం కావాలంటే యువత రాజ్యాంగాన్ని తెలుసుకోవాలని, సమాజంలో ఉన్న వివక్ష, అసమానతలను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ చైతన్యవంతులవ్వాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధిలో మీడియా పాత్ర ఎంతో ముఖ్యమని, నిజాయితీతో ప్రజలకు వాస్తవాలు తెలియజేయడం పత్రిక ధర్మమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి నగేష్, సాంస్కృతిక శాఖ కార్యదర్శి రంజిత్ ముదిరాజు, జాయింట్ సెక్రెటరీ అంజిబాబు, సుజాత, సభ్యులు బబ్బికాంత్, అనిల్ కిషోర్, శివ కుమార్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే అండర్ పాస్ బ్రిడ్జ్ లో నిలచిన నీటి సమస్య ను పరిష్కరించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు..

**మారబోయిన రవియాదవ్ స్వంత ఖర్చులతో**

**ఎనిమిదో సారి నీరు మోటార్ లతో తొలగింపు..**



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి.. : శేరిలింగంపల్లి నియోజకవర్గం, డివిజన్-106లోని పాపిరెడ్డి కాలనీ ప్రాంతంలోని చందానగర్ అండర్ పాస్ రైల్వే బ్రిడ్జిలో వర్షపు నీటితో పూర్తిగా నిండిపోవడంతో ఈ ప్రాంత ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్న విషయం తెలుసుకొని పాపి రెడ్డి కాలనీ అండర్ పాస్ బ్రిడ్జ్



లో మురుగు నీరు తొలగించిన మారబోయిన రవి యాదవ్ .సొంత ఖర్చుతో ఎనిమిదో సారి నీరు తొలగించడం జరిగింది. వర్షాకాలం అయిపోయి కూడా నెల రోజులు గడుస్తున్నా ఇంతవరకు ఏ అధికారి కానీ నాయకుడు కానీ ప్రస్తుతం ఉన్న కార్పొరేటర్ కానీ పట్టించుకోన్న పాపాన పోలేదు. ప్రస్తుతం ఉన్న అండర్ బ్రిడ్జ్ నుండి 40 నుంచి 50 వేల వాహనాలు రోజు ప్రయాణిస్తాయి. చందానగర్,హుడా కాలనీ వెళ్ళడానికి ఈ అండర్‌పాస్ ఉపయోగపడుతుంది ప్రత్యామ్నాయ మార్గంగా లింగంపల్లి చుట్టూ తిరిగివెళ్లితే సుమారు 5 కిలోమీటర్ల దూరం అవుతుంది, అండర్‌పాస్ ఉపయోగిస్తే ఇది కేవలం 2%-%3 కిలోమీటర్లు పరిధిలో ఉంటుంది. దిశాబద్ధత లేకపోవడంతో లింగంపల్లి అండర్‌పాస్ రోడ్డులో ట్రాఫిక్ జామ్ సంభవించటం, పాఠశాల విద్యార్థులు, ఉద్యోగులు ప్రయాణంలో తీవ్ర అసౌకర్యం అనుభవించటం సాధారణం అయింది.మారబోయిన రవి యాదవ్ విజ్ఞప్తి చేశారు సంబంధిత జి హెచ్ ఎం సి విభాగాలు, స్థానిక కార్పొరేటర్ కానీ నాయకులు కానీ ఈ సమస్య పరిష్కారాన్ని శాశ్వతంగా పరిష్కరించాలని కోరుకుంటున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమం లో కే.ఎన్.రాములు, వెంకటరెడ్డి, గడ్డం శ్రీనివాస్, గంగాధర్ గౌడ్, నవీన్ గౌడ్, మున్నా, వాకిటి శంకర్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, శ్రీకాంత్ యాదవ్, కృష్ణ, మోష తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ బైపాస్ రోడ్డులోని యూనియన్ బ్యాంకులో అగ్నిప్రమాదం



గుడివాడ, నవంబర్ 26 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): స్థానిక బైపాస్ రోడ్డులోని యూనియన్ బ్యాంక్ లో అగ్ని ప్రమాదం జరిగింది. సకాలంలో అగ్నిమాపక సిబ్బంది రావడంతో పెను ప్రమాదం తప్పింది.బైపాస్ రోడ్డులోనీ బ్యాంక్ కార్యాలయం నుండి పొగలు రావడంతో స్థానికులు అగ్ని మాపక శాఖకు సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది, బ్యాంక్ అద్దాలు పగల కొట్టి మంటలను అదుపు చేశారు. ప్రమాదంలో బ్యాంకులోని కంప్యూటర్లు,ఫర్నిచర్ దగ్ధం అయ్యాయి.విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగిందని బ్యాంక్ అధికారులు తెలిపారు.



అగ్నిమాపక శాఖ అధికారులు సకాలంలో రావడంతో పెద్దగా నష్టం జరగలేదనీ అధికారులు చెప్పారు చిన్న చిన్న ఫర్నిచర్ అంతా స్వవ్యంగానే ఉంది ఎవరు ఆందోళన చెందనవసరం లేదని ఖాతాదారులకు బ్యాంక్ అధికారులు తెలిపారు.

## గ్రామాల్లో ఎన్నికల కోలాహలం



**గ్రామపంచాయతీలలో అభ్యర్థుల కోసం పార్టీల వేట**

**రహస్య మంతనాల్లో నాయకులు బిజీబిజీ**

**అటు బిఆర్ఎస్ ఇటు కాంగ్రెస్ పార్టీల్లో పోటాపోటీ**

**జనరల్ స్థానాల్లో తీవ్ర పోటీ**

**కొన్ని గ్రామాల్లో కత్తి మీద సాముల అభ్యర్థుల ఎంపిక**

షాద్నగర్ నియోజకవర్గం మీరు శుభోదయ ప్రతినిధి నవంబర్ 26: కొత్తూరు మండలంలోని ఆయాగ్రామాల్లో ఓట్ల పండగ మొదలైంది.రెండు ఏళ్లుగా ఎదురుచూసిన ఆశావాహులను బుజ్జగించే ప్రయత్నంలో పడ్డాయి ఆయా పార్టీలు..రహస్య మంతనాలకు వేదికైనా ఫామ్ హౌస్ లు,మామిడి తోటలు, కళకళలాడుతున్నాయి.మండలంలోని చాలా గ్రామాల్లో పోటీ తీవ్రంగా ఉంది. ముఖ్యంగా జనరల్ స్థానాల్లో అన్ని పార్టీల అభ్యర్థులు పోటీ పడుతున్నారు. తామంటే తాము సర్పంచ్ అభ్యర్థికి పోటీ చేస్తామని చెబుతున్నారు.దీంతో అభ్యర్థుల ఎంపిక ఆయా పార్టీలకు కష్టతరంగా మారింది.జనరల్ ఇనుముల నర్వ,ఎస్ బి పల్లి,తీగాపూర్, మల్లాపూర్,గూడూర్ లలో జనరల్ రావడంతో అక్కడ పోటీపడే అభ్యర్థుల సంఖ్య కూడా పెరిగింది.దీంతో ఎవరిని బుజ్జగించాలో పార్టీలకు అర్థం కావడం లేదు.అధికార పార్టీలో పోటీ కోసం ముగ్గురు నలుగురు అభ్యర్థులు కసరత్తు చేస్తున్నారు. దీంతో అభ్యర్థులను ఎంపిక చేయడం పార్టీ అధిష్టానానికి కత్తి మీద సాములా మారింది.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# బీసీలకు మొండి చేయి చూపించిన రాష్ట్ర ప్రభుత్వం

## బీసీ లకు అన్యాయం జరిగితే సహించేది లేదు :

## బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ శీలం పాపారావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారాల్లోకి వచ్చేందుకు బీసీలకు అనే వాగ్దానాలు చేసి కనీసం రిజర్వేషన్ కూడా అమలు చేయకుండా వారికి మొండి చెయ్యి చూపించిందని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ శీలం పాపారావు ఆరోపించారు. తెలంగాణలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్ విధానం లోపభూయిష్ట గా ఉందని దుయ్యబట్టరు. తెలంగాణా రాష్ట్రంలో 50శాతంకి పైగా జనాభా ఉన్న బీసీ లకు కేవలం 17 శాతం రిజర్వేషన్ కేటాయించి వారికి తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం ఇస్తామని ప్రగల్భాలు పలికి ఇప్పుడు అసలుకే మోసం చేసి తీవ్రమైన అన్యాయం చేసిందని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ఏమైందని ప్రశ్నించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఒక్క సర్పంచ్ స్థానానికి కూడా బీసీ కేటాయించకపోవడం, రాష్ట్రంలోని కొన్ని మండలాలో సర్పంచ్ స్థానాలలో ప్రాతినిధ్యం బీసీ లకు లేకపోవడం ఇదెక్కడి రిజర్వేషన్ విధానం అని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం నేటి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తూ ఎన్నికల హామీలతోనే సరిపెడుతూ బీసీలకు తీరని అన్యాయం చేసిందన్నారు. అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిఎస్ఎన్ఎల్ పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తూ ఏదో చేస్తాడన్న భ్రమలు కల్పించి దామాషా ప్రకారం బీసీలకు కనీసం రిజర్వేషన్ కూడా కల్పించలేని స్థితిలో ఉన్నారని విమర్శించారు. ఇది ఇలానే కొనసాగితే రాష్ట్రంలో బీసీలుతగిన గుణపాఠం చెబుతారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# పటేల్ రోడ్డు సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన్న ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయంప్రతినిధి నవంబర్ 26 : రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ పటేల్ రోడ్డు నుంచి చటాన్ పల్లి గేట్ వరకు నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను మున్సిపల్ అధికారులు స్థానిక నాయకులతో కలిసి రోడ్డు పనులను పరిశీలించిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, కాంట్రాక్టర్ అఫ్జల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్ గిరిజన ఆదివాసి రాష్ట్ర కోఆర్డినేటర్ రఘునాయక్ సీనియర్ నాయకులు అగ్గనూర్ బస్వం చెంది తిరుపతిరెడ్డి, మహమ్మద్ ఇబ్రహీం పటేల్ రోడ్డు వాసులు నీరటి వాసు,షఫీద్దిన్, రాజమౌని జగదీష్, మన్నే రవి ముదిరాజ్,కొప్పునూరి ప్రవీణ్, బచ్చలి నరేష్ ,తదితరులు పాల్గొన్నారు..



# కేసీఆర్ అమరణ నిరాహారదీక్షనే ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు మార్గం వేసింది

## మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

## జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన దీక్షా దివాస్ సన్నాయక సమావేశంలో పాల్గొన్న అంజయ్య యాదవ్




నేటి శుభోదయ :2009లో ప్రత్యేక రాష్ట్ర సాధనే లక్ష్యంగా బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నాడని, ఆ నిరసన దీక్షనే ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు మార్గం సూచించిందని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దీక్షా దివాస్ సన్నాహక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ నవంబర్ 29 న దీక్షా దివాస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజల చిరకాల వాంచను అడ్డుకునేందుకు అప్పటి పాలకులు అడుగడుగునా అడ్డుపడ్డారని, సమైక్యవాదుల కుట్రలను ఎప్పటికప్పుడు భగ్నం చేస్తూ స్వరాష్ట్రాన్ని సాధించుకునే అంతవరకు ఆయన ఉద్యమించిన తీరు ఎప్పటికీ ఆదర్శనీయమని అభిప్రాయపడ్డారు. స్వరాష్ట్ర ఏర్పాటు అనంతరం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని, సకలజనులకు సంక్షేమ పథకాలు అందాయని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో కేసీఆర్ ది ప్రముఖ పాత్ర అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, సీనియర్ నాయకులు క్యామ మల్లేష్, కార్తిక్ రెడ్డి తదితరులు, మాజీ ప్రజాప్రతినిధులు, జిల్లా నాయకులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయమే భవిష్యత్తు..!



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ నవంబర్ 26(నేటి శుభోదయ): రైతులకు రానున్న రోజుల్లో ప్రకృతి వ్యవసాయమే భవిష్యత్తు అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. బుధవారం చింతలతండా గ్రామంలో పర్యటించిన ఆయన.., వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతన్నా మీ కోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో హేమంత్ నాయక్ అనే రైతు తన గృహంలో పండిస్తున్న కిచెన్ గార్డెన్ ను సందర్శించారు. 3 సెంట్ల స్థలంలోనే సహజ సిద్ధంగా పండించిన పది రకాల కూరగాయాల పంటలను పరిశీలించి, రైతును అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీ జగదీశ్వరరెడ్డి, ఏవో పాప కుమారి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 26(నేటి శుభోదయ): భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్)లో ప్రతిజ్ఞ చేశారు.జిల్లా పాలనాధికారి టి.వినయ్ కృష్ణారెడ్డి సమక్షంలో కలెక్టరేట్ అధికారులు, సిబ్బందిప్రతిజ్ఞ చేశారు.'భారతదేశ ప్రజలమైన మేము దేశ సార్వభౌమ్య, సామ్యవాద,లౌకిక,ప్రజాస్వామ్య,గణతంత్ర రాజ్యముగా నెలకొల్పుటకు,పౌరులందరికీ సామాజిక,ఆర్థిక,రాజకీయ, న్యాయమును, భావము, భావ ప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధన-వీటి స్వాతంత్ర్యమును, అంతస్తులోనూ,అవకాశంలోనూ సమానత్వాన్ని చేకూర్చుటకు,అందరిలోనూ వ్యక్తి గౌరవమును,జాతి ఐక్యతను,అఖండతను కాపాడేందుకు అంకిత భావంతో కృషి చేస్తామని 'ప్రతిజ్ఞ చేశారు.ప్రతిజ్ఞ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్,కిరణ్ కుమార్,కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్,వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# మిరప తోటలను పరిశీలించిన ఉద్యాన యూనివర్సిటీ శాస్త్రవేత్తలు

ఖమ్మం, నేటి శుభోదయ ::: మిరపలో వేరుకుళ్ళు తెగులు ఆశించిన మిరప పంటలను, నల్ల తామర పురుగు పురుగుల యాజమాన్య పద్ధతుల గురించి ఉద్యాన యూనివర్సిటీ శాస్త్రవేత్తలు బుధవారం ఖమ్మం జిల్లాలో ఉద్యాన విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రశాంత్, ఉద్యాన పరిశోధన స్థానం మల్యాల డాక్టర్ భాగ్యశాలి, కూరగాయల పరిశోధన స్థానం, హైదరాబాద్ వారు, జిల్లా ఉద్యాన అధికారి ఎంవి మధుసూదన్ అలాగే పట్టు పరిశ్రమ




అధికారి (డిడి) ముత్యాలు, మధిర, పాలేరు, వైరా ఉద్యాన అధికారులు విష్ణు, అపర్ణ ఆకుల వేణు లోతో కలిసి వేరుకుళ్ళు తెగులు ఆశించిన మిరప పరిశీలించడం జరిగింది. గోపాలరావుపేట గ్రామం కూసుమంచి మండలం లోక్యతండ కూసుమంచి మండలం, బచ్చోడు గ్రామం తిరుమలాయపాలెం మండలం, తూటికుంట్ల , బోనకల్ మండలం, కామేపల్లి మండలంలోని ముచర్ల లలో మిరప పంటలను సందర్శించడం జరిగింది. అక్టోబర్ వరకు ఉన్న వర్షాల వల్ల వేరు కుళ్ళు తెగులు ఎక్కువగా వ్యాప్తి అయిందని, ఇప్పుడిప్పుడే నల్ల తామర పురుగు యొక్క ఉధృతి ప్రారంభం అవుతుంది. ఈ రెండు రకాల రోగాలకు సంబంధించి నివారణ చర్యలు ఈ విధంగా తెలియజేయడం జరిగింది.




### వేరు కుళ్ళు తెగులు నివారణ చర్యలు:

వేరు కుళ్ళు తెగులు నివారణ కు మొక్క మొదలలో (డ్రెస్సింగ్ ) చేసుకోవాల్సిన

1. టెబూకోనాజోల్ లీటరు నీటికి 1 మి.లీ పొటాషియం ఫాస్ఫోనేట్, లీటరు నీటికి 3 మి.లీ 2. మెటలాక్సిల్-ఎం ం మాంకోజెబ్, లీటరు నీటికి 2.5 గ్రాములు 3. ఫ్లూపైరామ్, లీటరు నీటికి 1.5 మి.లీ 4. హెక్సాకోనాజోల్, లీటరు నీటికి 2 మి.లీ కాపర్ ఆక్సీక్లోరైడ్, లీటరు నీటికి 3 గ్రాములు పైన తెలిపిన రసాయనాలు మాత్రమే మొక్క మొదలలో వారం వ్యవధిలో మార్చి-మార్చి వేరు కుళ్ళు తెగులు ఆశించిన మొక్కకు దాని చుట్టుపక్కల నాలుగు ఐదు వరసలు కవర్ చేసుకుంటా పోసుకోవాలి.

### నల్ల తామర పురుగులు నివారణకు:

ఎకరాకు పది నుంచి 15 నీలిరంగు జిగురు హట్టాలు అమర్చుకోవాలి. తర్వాత కానుగ నూనె, 5 మిల్లీ లీటర్లు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. స్పినోసాడ్ 45 ఎస్ సి, లీటరు నీటికి 0.3 మి.లీ లేదా స్పినెటోరామ్ 11.7 ఎస్ సి లీటరు నీటికి 1 మి.లీ బ్రోఫ్లానిలైడ్ 30 ఎస్ సి లీటరు నీటికి 0.16 మి.లీ లేదా ఫ్లూక్సామెటమైడ్ 10 ఈసి లీటరు నీటికి 0.8 మి.లీ. టోల్ఫెన్పైరాడ్



15 ఈసి లీటరు నీటికి 2 మి.లీ లేదా ఫిప్రోనిల్ 5 ఎస్ సి లీటరు నీటికి 2 మి.లీ. సయాంట్రానిలిప్రోల్ 10.26 శాతం ఓడి



లీటరు నీటికి 1.25 మి.లీ లేదా స్పైరొటెట్రామాట్ 15.31 ఓడి లీటరు నీటికి 0.8 మి.లీ లేదా ఏసిఫేట్ 95 ఎస్ జి లీటరు నీటికి 1.6 గ్రాములు. నల్ల తామర పురుగులు నివారణకు పైన సూచించిన మందులను మాత్రమే మార్చి మార్చి వారం పిచికారీ చేసుకుంటే నల్ల తామర పురుగులను నివారించుకోవచ్చు అని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి ఎం వి మధుసూదన్ తెలిపారు.

# నాపరాతి లోడ్ తో వెళుతున్న ట్రాక్టర్ రోడ్డు దాటుతున్న యువకున్ని ఢీకొట్టడంతో దుర్మరణం



నేటి శుభోదయ వికారాబాద్ 26(నవంబర్): నాపరాతి లోడ్ తో వెళుతున్న ట్రాక్టర్ రోడ్డు దాటుతున్న యువకున్ని ఢీకొట్టడంతో దుర్మరణం చెందాడు. ఈ సంఘటన తాండూరు ఎస్ మండలం కరణ్ కోట్ పోలీస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంభీకులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. తాండూరు మండలం కోటబాస్పల్లి గ్రామానికి చెందిన వడ్డె రాజు, వడ్డె గంగమ్మల మూడో కుమారుడు వడ్డె చిన్న యాదగిరి(17) కుటుంబంతో పాటు నాపరాతి గనుల్లో కూలీ పనులు చేస్తున్నాడు. బుధవారం మధ్యాహ్నం గ్రామంలోని ఆంజేయ స్వామి దేవాలయం వద్ద రోడ్డు దాటుతుండగా నాపరాతి లోడుతో వస్తున్న ట్రాక్టర్ యాదగిరిని ఢీ కొట్టడంతో దాని కింద పడిపోయాడు. తీవ్రగాయాలు కావడంతో గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు యాదగిరి మృతి చెందినట్లు తెలిపారు. దీంతో తమ కుమారుడు మృతి చెందడంతో తల్లిదండ్రులతో పాటు కుటుంభీకులు బోరున విలపించారు. కుటుంభ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు కరణ్ కోట్ పోలీసులు తెలిపారు.

# వివిధ శుభకార్యాలలో పాల్గొన్న మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్

## యువకులు స్వశక్తితో పనిచేసే అభివృద్ధి చెందాలి



నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండపల్లి మండల మాజీ ఎంపీపీ,బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సి.ఎల్ శ్రీనివాస్ యాదవ్ పలు శుభ కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది.కడ్తాల్ పట్టణంలో ఆంతారం గ్రామానికి చెందిన నరసింహ (స్వామి) ఎన్ ఎస్ టీ టైం నూతన టీ స్టాల్ ని ప్రారంభించారు. తలకొండపల్లి మండల కేంద్రంలో ప్రకాష్ గౌడ్ గారి నూతన (ఫ్లెక్స్ )షాప్ ప్రారంభోత్సవం లో పాల్గొన్నారు.కందుకూరు చందుపట్ల నర్సింహ రెడ్డి గార్డెన్స్ లో చల్లంపల్లి గ్రామ వాస్తవ్యులు మర్ల మల్లయ్య యాదవ్ కూతురి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశిర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాఘవేందర్ గౌడ్,విజయ్ యాదవ్,రాములు గౌడ్,జంగయ్య యాదవ్,మహేశ్ యాదవ్,శివ తదితరులు పాల్గొన్నారు...



# కుటుంబ నియంత్రణలో పురుషుల భాగస్వామ్యం పెంచండి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 26(నేటి శుభోదయ): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పురుషుల కుటుంబ నియంత్రణ వేసెక్టమి(ఎన్ఎస్వి) జిల్లా స్థాయి పక్షోత్సవాల అవగాహన సదస్సును డి ఎం హెచ్ ఓ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించడం జరిగింది.ఈ సదస్సుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి.రాజశ్రీ ముఖ్యఅతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వేసెక్టమి పక్షోత్సవాలు నవంబర్ 21వ తేదీ నుండి డిసెంబర్ 4వ తేదీ వరకు ఉంటుందని.కుటుంబ నియంత్రణలో పురుషులకు చేసే ఎన్ ఎస్ వి(నో స్కాల్ పాల్ వేసెక్టమీ)కోత కుట్టులేని సురక్షితమైన శస్త్ర చికిత్స ఉత్తమమైనది,కావున కుటుంబ నియంత్రణలో పురుషుల భాగస్వామ్యం పెంచాలని,పీహెచ్ సీ స్థాయిలో జరిగే అవగాహన సదస్సులో ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలకు వేసెక్టమీ పక్షోత్సవాలపై వివరించాలని అన్నారు.గృహ సందర్శన ద్వారా అర్హులైన దంపతుల జాబితాను తయారుచేసి వేసెక్టమీ శిబిరాలు నిర్వహించే కేంద్రాలకు తరలించి శస్త్ర చికిత్స చేయించాలన్నారు.అర్హులైన వారికి వారి ఇష్ట ప్రకారం కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతులైన ఓరల్ పిల్స్ అంతర ఇంజక్షన్,పీపీ ఐయూసీడీ,కాపర్ టీ,నిరోద్ లాంటి వాటిని వాడేలా ప్రోత్సహించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో డిఎంఒ డాక్టర్ వెంకటేష్,ఏ ఎం ఓ సలీం,డి హెచ్ఇ వెంకటేశ్వర్లు,వివిధ పీహెచ్సీల పర్యవేక్షణ అధికారులు పాల్గొన్నారు.



# పెదగొల్లపాలెం లో శ్రీకృష్ణ స్వామివారి విగ్రహ ప్రతిష్ఠ వైభవం



బాపట్ల ప్రెస్ మీది నవంబర్ 26 (నేటి శుభోదయ): కర్లపాలెం మండలం పెదగొల్లపాలెం గ్రామంలో శ్రీ రాధాసమేత శ్రీకృష్ణ స్వామివారి నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం భక్తి భావం నిండిన వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ పూజా, ఆశీర్వాద కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "సమాజానికి శాంతి, అభివృద్ధి చేకూరాలని, ప్రతి ఇంటా సౌఖ్యం నిండాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నా" అని తెలిపారు. ఉత్సవ ప్రాంగణానికి భారీ సంఖ్యలో భక్తులు, గ్రామస్థులు తరలివచ్చి స్వామివారి దివ్యదర్శనం చేశారు. తీర్థప్రసాదాలు స్వీకరించి ఆనందభరితులయ్యారు. భజనలతో, కీర్తనలతో, "గోవింద గోపాల కృష్ణయ్యా" నినాదాలతో గ్రామం అంతా ఉత్సాహంగా మారిపోయింది.



# ఖరీఫ్ సీజన్ కి బాపట్ల జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



బాపట్ల ప్రతినిధి నవంబర్ 26 (నేటి శుభోదయ):ఖరీఫ్ సీజన్ కి బాపట్ల జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగినందున దానికి సంబంధించి ధాన్యం మిల్లులు సిద్ధం గా ఉన్నది లేనిది ఈరోజు బాపట్ల ఆర్డీవో గ్లోరియ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ బృందము తనిఖీ చేయడం జరిగింది అందులో భాగంగా వెంకట నాగసాయి ట్రేడర్ ను తనిఖీ చేశారు. ఈ టీమ్ నందు తహసీల్దార్ షలీమ, సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసిల్దార్ ఫణి కుమార్, ఫైర్, ఎనర్జీ, లీగల్ మెట్రోలజీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు పాల్గొన్నారు.



# బాపట్లలో రాజ్యాంగ దినోత్సవం సందర్బంగా శుభ్రత కార్యక్రమం రోజువారి తనిఖీలో భాగంగా బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘువీర్ రెడ్డి



బాపట్ల ప్రతినిధి నవంబర్ 26 (నేటి శుభోదయ): బాపట్ల పట్టణంలో రోజువారీ శానిటేషన్ తనిఖీల్లో భాగంగా, జమ్మలపాలెం అంబేద్కర్ విగ్రహ ప్రాంతాన్ని ప్రత్యేకంగా శుభ్రపరిచే కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ శ్రీ జి. రఘునాథ రెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలో శుభ్రత-%హరితహారం కార్యక్రమాలు మరింతగా బలోపేతం చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. అంబేద్కర్ బొమ్మ వద్ద చెత్తను తొలగించడం, పరిసరాలను శుభ్రంగా, ఆకర్షణీయంగా మలచడం ద్వారా పట్టణ ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. పౌరులందరూ శుభ్రతలో భాగస్వామ్యం కావాలని మున్సిపల్ అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత నాయకుడు డాక్టర్ చారువాక మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సయ్యద్ నజీర్ సిహెచ్ కరుణ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పి. సి. సి సెక్రటరీ గంటా అంజి బాబు ఆధ్వర్యంలో బాపట్ల లో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు..



బాపట్ల ప్రతినిధి నవంబర్ 26 (నేటి శుభోదయ) కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పి. సి. సి సెక్రటరీ గంటా అంజి బాబు ఆధ్వర్యంలో బాపట్ల లో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు... కార్యక్రమం లో పాల్గొన జిల్లా లోని ఆరు నియోజకవర్గల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి లు

# భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం



**బాపట్ల ప్రతినిధి నవంబర్ 26 (నేటి శుభోదయ) భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా బాపట్ల పట్టణంలోని జమ్ములపాలెం ఫ్లైఓవర్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి నివాళులర్పించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు.**

## పోలేరమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలి ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ, భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్



బాపట్ల ప్రతినిధి నవంబర్ 26 (నేటి శుభోదయ): బాపట్ల:శ్రీ పోలేరమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలని మాజీ ఎమ్మెల్సీ,భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు.బాపట్ల గ్రామ అధిష్టాన దేవత శ్రీ పోలేరమ్మ తల్లినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయం పునర్నిర్మాణ పనులకు బుధవారం ఆయన ఆలయ కమిటీ సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆలయం ను పునర్నిర్మాణ పనులు చేపట్టాలని ఆలయ కమిటీ సభ్యులు తమ దృష్టికి తీసుకు వచ్చారని ప్రతి ఒక్కరి సహకారంతో ఆలయం నిర్మాణం చేపట్టి త్వరితగతిన పూర్తి చేసే విధంగా కృషి చేస్తామన్నారు. బాపట్ల గ్రామ అధిష్టాన దేవత పోలేరమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణ పనులపై తాను వ్యక్తిగతంగా శ్రద్ధ వహించి త్వరలో త్వరలో ప్రారంభమయ్యేలా అందరికి కలుపుకొని ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామాన వెంకట శివ నారాయణ, దేవస్థానం అధ్యక్షుడు నరాలశెట్టి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడు రామాంజనేయులు, కార్యదర్శి శ్రీనివాస్ నాయుడు, రంజిత్ కుమార్, శివరామ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయం ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 26(నేటి శుభోదయ): తెలంగాణ విశ్వవిద్యాలయం ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం యూనివర్సిటీ కాలేజ్ అఫ్ లా లో నిర్వహించినారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎన్ ఎస్ ఎస్ సమన్వయకర్త ప్రొఫెసర్ కె.అపర్ణ మాట్లాడుతూ భారత రాజ్యాంగం




ఆమోదం,అమలులోకివచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని రాజ్యాంగం యొక్క ప్రాధాన్యతను విలువలను విస్తృతంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రచారం చేయాలన్నారు.ఆధునిక భారతదేశ నిర్మాణంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దూరదృష్టి ని,దార్శనికతను కొనియాడారు.ఈ సందర్భంగా అతిథులు విద్యార్థినీ విద్యార్థులు ఏకస్వరంతో నిలబడి భారత రాజ్యాంగ పీఠికను చదవడం ద్వారా న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే రాజ్యాంగ మౌలిక విలువల పట్ల తమ నిబద్ధతను చాటినారు.ఈలాంటి కార్యక్రమాలు రాజ్యాంగం పట్ల అవగాహన,పౌర బాధ్యత,ప్రజాస్వామ్య విలువలతో జాతీయ సమైక్యతను బలోపేతం చేస్తాయని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామర్ డాక్టర్ మహమ్మద్ హలీంఖాన్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి.స్రవంతి వాలంటీర్లు బోధనా, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో సిపిఎం పట్టణ శాఖ సమావేశం పంచాయతీ ఎన్నికల్లో 14 వార్డులు, సర్పంచ్ స్థానంలో పోటీ



దమ్మపేట ప్రతి నిది నేటి శుభోదయ- దమ్మపేట మండలంలోని సిపిఎం పార్టీ దమ్మపేట మండల కమిటీ ఆధ్వర్యంలో పట్టణ శాఖ సమావేశం బుధవారం నిర్వహించరు ముందున్న రెండవ విడత దమ్మపేట గ్రామపంచాయితీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ 14 వార్డులలో అలాగే సర్పంచ్ పదవికి కూడా పోటీ చేయాలని శాఖ ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకుంది. సిపిఎం మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూపార్టీ రాష్ట్ర, జిల్లా కమిటీలు ఇచ్చిన సూచనల మేరకు కాంగ్రెస్, బీజేపీ పార్టీలతో ఎటువంటి పొత్తులు ఉండవని,మిగతా పార్టీలతో కలిసి వచ్చే అవకాశాన్ని పరిశీలిస్తామని,అలాంటి పరిస్థితులు లేకపోతే ఒంటరిగానే అన్ని స్థానాల్లో సిపిఎం పోటీ చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో దమ్మపేట శాఖ సభ్యులు, మాజీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డా లక్ష్మీనారాయణ, మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావులు, కొప్పుల శ్రీనివాస్, చామర్తి సాయి ప్రసాద్ శాస్త్రి, మురహరి రఘు, శీలం శ్రీనివాస్ రావు లు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న గర్భిణీకి రక్తమిచ్చి ఆదుకున్న జనసైనికుడు



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ నవంబర్ 26(నేటి శుభోదయ): పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలం జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కరెడ్ల నరసింహారావు అన్న కరెడ్ల వెంకటేష్ భార్య త్రివేణి గర్భిణీ నరసరావుపేట ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీ కి వెళ్లగా రక్తం ఎక్కించాలని చెప్పగా వెంటనే జనసేన కారంపూడి మండలం ప్రధాన కార్యదర్శి మైల శ్రీనివాసరావు మరియు ప్రధాన కార్యదర్శి కరెడ్ల నరసింహారావు లను సంప్రదించగా నరసరావుపేట జనసేన పార్టీ కార్యకర్త సురేష్ ని సంప్రదించి స్త్రీ కి రక్తదానం చేయడం జరిగింది అతి తక్కువ టైమ్ లో రక్తదానానికి సహకరించిన కరెడ్ల నరసింహారావు కారంపూడి మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి అలాగే మరో ప్రధాన కార్యదర్శి మైల శ్రీనివాసరావు ధన్యవాదాలు చెప్పిన కరెడ్ల వెంకటేష్ కరెడ్ల నరసింహారావు మండల ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రక్తం కావాలని చెప్పగానే రెస్పాన్స్ అయినా మైల శ్రీనివాసరావు అలాగే నరసరావుపేట సురేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు రక్తదానం చేయండి మరో ప్రాణాన్ని కాపాడండి ప్రాణదాత కండి అని అన్నారు

## రంగాపూర్ లో సన్నిధానం నిర్మాణానికి దాతల విరాళం

**51000 విరాళం అందజేసిన తోట రాజగోపాల్**

**తోట చంద్రయ్య 21,000, వీరభద్ర మెడికల్ రవి 5000, రంగు కిరణ్ 5000, తోట యాదగిరి 5000, మదర్ షాప్ ప్రథమ చికిత్స కేంద్రం 1016, విరాళం**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 26 : షాద్నగర్ నియోజకవర్గంలోని నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వాముల సన్నిధానం నిర్మాణానికి దాతలు తమ వంతు అయంగా విరాళాలు అందజేస్తున్నారు. తోట రాజగోపాల్ స్వామి 51 వేల రూపాయల విరాళం అందజేశారు. అదేవిధంగా రంగు కిరణ్ స్వామి 5000, తోట యాదగిరి స్వామి 5000 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వారికి సన్నిదాన నిర్మాణ కమిటీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో.నావపేట రాజశేఖర్,కావాలి సాంబయ్య,జింకలా నగేష్, కలవకోల్ యాదయ్య,కావాలి అంజయ్య,కావాలి కృష్ణ, పాల్కొండ రమేష్ ,తోట అవినాష్, నావపేటశ్రీకాంత్ ,కావాలి శనిత,బీర్ల పర్వతాలు,జింకలా రాజు,గుండె అఖిల్,కావాలి శరత్ , కావాలి అభిషేక్ పాల్గొన్నవారు



## బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు ఆదేశాలు మేరకు బాపట్ల డిఎస్పి రామాంజనేయులు నేతృత్వంలో బాపట్ల టౌన్ సిఐ రాంబాబు ఆక్స్ఫర్డ్ స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు



బాపట్ల ప్రతినిధి నవంబర్ 26 (నేటి శుభోదయ): ఈ రోజు గౌరవనీయులైన బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు బాపట్ల టౌన్ సీఐ రాంబాబు బాపట్ల పట్టణంలోని భీమా వారి పాలెం నందు ఉన్న ఆక్స్ఫర్డ్ స్కూల్ నందు స్కూలు పిల్లలకు అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా సైబర్ క్రైమ్ గురించి, ఎన్ డి పి ఎస్ డ్రగ్స్ నిర్మూలన గురించి , శక్తి టీం గురించి, ట్రాఫిక్ అవేర్నెస్ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల టౌన్ సిబ్బంది, శక్తి టీం సభ్యులు, ఆక్స్ఫర్డ్ స్కూల్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాపట్ల పట్టణ గడియార స్తంభం వద్ద వాహన తనిఖీ నిర్వహించిన ఎస్సై విజయ్ కుమార్




బాపట్ల ప్రతినిధి నవంబర్ 26 (నేటి శుభోదయ): బాపట్ల పట్టణ టౌన్ సిఐ రాంబాబు ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం బాపట్ల పట్టణంలోని గడియార స్తంభం దగ్గర బాపట్ల టౌన్ ఎస్ఐ విజయ్ కుమార్ వారి బృందం వాహన తనిఖీలు నిర్వహించడం జరిగింది. లైసెన్స్ లేని వారికి హెల్మెట్ ధరించని వారికి ఫైన్ విధించడం జరిగింది. బాపట్ల టౌన్ ఎస్ఐ విజయ్ కుమార్ వాహనదారులతో మాట్లాడుతూ వాహనదారులు వాహనం నడిపేటప్పుడు పలు జాగ్రత్తలు తీసుకొని వాహనం నడపాలి , వాహనదారులు వాహనం నందు వాహన పత్రాలు కలిగి ఉండాలి. చిన్నారులకు వాహనాలు ఇవ్వరాదు మద్యం సేవించి వాహనం నడపరాదు గత కొద్ది రోజుల నుంచి యాక్సిడెంట్స్ ఎక్కువ జరుగుతున్నాయి వీటి గల కారణాలు అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి అతివేగంగా నడపటం అని బాపట్ల టౌన్ ఎస్ఐ విజయ్ కుమార్ వాహనదారులతో మాట్లాడారు .

## నేడు మాచర్ల ఇన్నర్ బైపాస్ రోడ్డుకు భూమిపూజ..!

**ముఖ్య అతిథులుగా ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి**



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ నవంబర్ 26(నేటి శుభోదయ): కేంద్ర రోడ్డు రవాణా జాతీయ రహదారుల సంస్థ నిధులతో మచర్ల ఇన్నర్ బైపాస్ రోడ్డు పనులకు రాయవరం జంక్షన్ లో గురువారం భూమిపూజ జరగనున్నది. ఈ కార్యక్రమానికి నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై.., ఈ విస్తరణ పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం స్థానిక వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రసంగిస్తారని శాసన సభ్యుల వారి కార్యాలయం ఓ ప్రకటనలో బుధవారం పేర్కొంది.

## దివ్యంగులకు మూడుచక్రాల బ్యాటరీ వాహనాలు పంపిణి



విస్సన్నపేట : నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్): చీమలపాడు గ్రామానికి చెందిన,తూముల అప్లా చారి దివ్యాంగులైన ఏ.కొండూరు గ్రామానికి చెందిన తూముల భిక్షమాచారి నకు మూడు చక్రాల బ్యాటరీ తో నడిచే వాహనం ఇవ్వటం జరిగింది మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలతో గ్రీవెన్స్ లో మాదిగ కార్పోరేషన్ చైర్మన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి కి అర్జీ పెట్టుకోగా విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్(చిన్ని),తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావుల ఆదేశాల మేరకు విస్సన్నపేట మండలం తెల్లదేవరపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోరంపూడి రవిబాబు ఆధ్వర్యంలో మూడు చక్రాల బ్యాటరీ వాహనం ఇవ్వడం జరిగింది ఇంకా ఎవరికైనా మూడు చక్రాల బ్యాటరీ వాహనాలు కావాలంటే సధరన్ సర్టిఫికేట్ ఆధార్ కార్డుతో మోరంపూడి రవిబాబుని సంప్రదించినట్లయితే సంబంధిత సమాచారం తీసుకొని అర్హులకు ఈ వాహనాలు అందించేదుకు ఏర్పాటు చేస్తాము అని మోరంపూడి రవిబాబు తెలిపారు, గతంలో కూడా దివ్యంగులకు మోరంపూడి సహకారంతో మూడు చక్రాల బ్యాటరీ వాహనాలు అందించిన విషయం తెలిసిందే ఈ రోజు ఈ కార్యక్రమములో ఎంపీడీవో,కూటమి నాయకులు,డేవిడ్ నరసింహారావు,పాల్గొన్నారు

## నిబంధనలు పాటించని వడ్డీ వ్యాపారులకు జరిమానాలు

**కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 26(నేటి శుభోదయ): నిబంధనలు పాటించని వడ్డీ వ్యాపారులకు జరిమానాలు విధించడం జరిగిందని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం తెలిపారు.మనీ లెండర్స్ యాక్టు కేసులను అనుసరిస్తూ నిజామాబాద్ నగరానికి చెందిన ఐదుగురు వడ్డీ వ్యాపారులకు రూ.25 వేల నుండి రూ.50 వేల వరకు జరిమానాలు విధించామని వివరించారు.మొదటి తప్పుగా గుర్తించి సాధారణ జరిమానాలు మాత్రమే విధించడం జరిగిందని అన్నారు.వడ్డీ వ్యాపారాలు చేసే వారందరూ తప్పనిసరిగా తగిన అనుమతులు(లైసెన్స్) కలిగి ఉండాలన్నారు.నియమ,నిబంధనలు తు.చ తప్పక పాటించాలని,ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.అనుమతులు లేకుండా వడ్డీ వ్యాపారాలు నిర్వహించే వారిపై,నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## ఎమ్మెల్యే భూపతి రెడ్డి మీద కేసు నమోదు చేయాలి

**బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 26(నేటి శుభోదయ): బుధవారం బీజేపీ జిల్లా బృందం అదనపు డీసీపీ బస్వారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించరు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి మాట్లాడుతూ ఎమ్మెల్యే భూపతి రెడ్డి జిల్లా రాజకీయాలను నేరస్థుల మాదిరిగా నడుపుతున్నారు.కబ్జాలు,మొరం-ఇసుక దందాలు,లంచగొండి వ్యవహారాలు మాత్రమే కాదు,ఇప్పుడు బహిరంగంగా గుండాయిజం,రౌడీయిజం కూడా పెంచుతున్నారని ఆరోపించారు.నిన్న పాల్ద గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో భూపతి రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తూ "సన్నబియ్యం,ఉచిత కరెంట్ ఇస్తున్నాం" అని చెప్పినప్పుడు అక్కడే ఉన్న యువకులు సన్నబియ్యం కేంద్ర ప్రభుత్వం ఇస్తోంది,కరెంట్ బిల్లు మేమే కడుతున్నాం,అని నిజం చెప్పగానే ఎమ్మెల్యే భూపతి రెడ్డి మండిపడి,ఇక్కడ బీజేపీ నాయకులు ఉన్నారు వారిని తరిమేయండి" అంటూ బహిరంగంగా రెచ్చగొట్టారని తెలిపారు.ఎమ్మెల్యే మాటతో కాంగ్రెస్ గుండాలు అక్కడే యువకులపై దాడి చేశారాని చెప్పారు."బీజేపీ నాయకుల మీద రౌడీయిజం చేస్తే చూసి ఊరుకునే పరిస్థితి లేదు.భూపతి రెడ్డి హద్దులు దాటుతున్నారు.కబ్జాలు మొరం దంద చేస్తున్న నాయకులను వెంట వేసుకొని దాడులు చేయిస్తున్నారు అన్నారు రూరల్ లో భూపతి రెడ్డి మీద ప్రజల్లో తీవ్ర వ్యతిరేక పెరిగింది అన్నారు.అడగడగునా ఎమ్మెల్యేను అడ్డుకుంటే సహనం కోల్పోతున్నారు అన్నారు ఇటువంటి దాడులకు బీజేపీ నాయకులు బయపడరని అన్నారు నీ పద్ధతి మార్చుకోకుంటే రూరల్ నుంచి తరిమె రోజు దగ్గరలోనే ఉందన్నారు జిల్లా పోలీస్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోకపోతే,పెద్ద ఎత్తున బీజేపీ ధర్నాలు,ఆందోళనలు జరుగుతాయి అన్నారు.అడుగడుగునా భూపతి రెడ్డిని అడ్డుకుంటాం."అన్నారు.యువకులపై దాడికి పాల్పడిన కాంగ్రెస్ రౌడీలపై వెంటనే కేసు నమోదు చేయాలి వారిని రెచ్చగొట్టి దాడులు చేయించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి కాంగ్రెస్ హైకమాండ్కు కూడా ఒక విజ్ఞప్తి చేస్తున్న పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ వెంటనే భూపతి రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి.బలహీన వర్గాలపై దాడులు చేస్తూ ఎమ్మెల్యే అహంకారం ప్రదర్శిస్తే ప్రజలు కూడా చూస్తూ ఉండరు"అని అన్నారు.గతం లో టిఆర్ఎస్ నాయకులు కూడా ఇలాగే రౌడీయిజం చేసి చివరకు ప్రజల కోపం ఎలా ఎదుర్కొన్నారు చూసాం.అలాగే ఇప్పుడు కాంగ్రెస్ నాయకులకు కూడా అదే గతి పడుతుంది అన్నారు.తమ అహంకారం తగ్గించుకోవాలి'' అని దినేష్ పటేల్ కులాచారి హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో రూరల్ కన్వీనర్ పద్మారెడ్డి,జగన్ రెడ్డి,కార్పొరేటర్ ప్రమోద్,శంకర్,జిల్లా అధికార ప్రతినిధి శంకర్ రెడ్డి,ఆనంద్,ఆమందు విజయ్ కృష్ణ,జిల్లెల శ్రీనివాస్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు

## శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో విశేష పూజలు



పులిచెర్ల, నవంబర్ 26,(నేటి శుభోదయ) : చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం కల్లూరు శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో మార్గశిర మాసం షష్ఠి సందర్భంగా ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు ఆలయంలో ఉదయం స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు పూజలు జరిపారు. అనంతరం స్వామివారికి నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి గావించారు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు ఆలయ ప్రధాన అర్చకులు మల్లేష్ భరద్వాజ్ పూజా కార్యక్రమాలు నిర్వహించారు పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

## ఎస్ సి.రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 75 వ భారత రాజ్యాంగ దినోత్సవం

**రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జీనుకుంట్ల భాస్కర్**



నేటిశుభోదయ తలకొండపల్లి : భారత రాజ్యాంగ దినోత్సవం 75 సంవత్సరాల వేడుకలు రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించడం జరిగింది, 75వ రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాకి వినోద్. దేవేందర్, విజయ్, మహేష్, గణేష్, రాజు, వాసు, రాహుల్, నవీన్ పాల్గొనడం జరిగింది.

# పిన్నెల్లి భూదందాలపై చర్యలు తప్పవు ..!

### ఆంజనేయస్వామి మాన్యం కబ్జాపై ఆరా ..! ప్రజాదర్బర్ లో ఎమ్మెల్యే జూలకంటి ఫైర్..!

మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ నవంబర్ 26(నేటి శుభోదయ): పిన్నెల్లి భూదందాల చిట్టాలన్నీ విప్పుతామని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. బుధవారం స్థానిక నెహ్రూనగర్ టీడీపీ కార్యాలయం ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొని.., ప్రజలు నుంచి అర్జీల రూపంలో వినతులు స్వీకరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ సమస్యలపై 50 అర్జీలను ప్రజలు అందజేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.., గత వైసీపీ ప్రభుత్వ హయంలో పిన్నెల్లి సోదర్లు నియోజకవర్గాన్ని దోచుకున్నారని, ఎందరో రైతుల భూములను సర్వే నెంబర్లు మార్చి బ్యాంకు రుణాలు తీసుకుని మరి దోచుకున్నారని ఆగ్రహ వ్యక్తం చేశారు. ప్రజాదర్బార్ లో అధిక శాతం వైసీపీలో జరిగిన భూదందాలపైనే ప్రధానంగా బాధితులు ఫిర్యాదు చేస్తున్నారని.., వీటన్నింటికీ పరిష్కారం మార్గం చూపేలా రెవిన్యూ అధికారులను ఆదేశించినట్లు ఆయన వెల్లడించారు.

### ఆంజనేయస్వామి మాన్యం కబ్జాపై ఆరా .!

మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కనుసన్నల్లో వందాలది ఎకరాల ఆలయ భూములు అన్యాక్రాంతం జరిగాయని ప్రజా దర్బార్ వేదికగా అందుతున్న ఫిర్యాదుల అర్జీలే సాక్ష్యం..! ఈ నేపథ్యంలో పాతూరు అంజనేయ స్వామి వారి దేవస్థానం మాన్యం 3.08 ఎకరాల భూమిని రాయవరం జంక్షన్ లో వైసీపీ కబ్జాకోరులు చేరపట్టారని




ఎమ్మెల్యే జూలకంటికి ఆర్యవైశ్య సంఘాలు బుధవారం ఫిర్యాదు చేశాయి. దీనిపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే.. భూమి సర్వేపై రెవిన్యూ అధికారులను ఆదేశించారు. భూమిని సర్వే అనంతరం హద్దులు పెట్టి.., కబ్జాకోరల్లో ఉన్న స్వామి వారి భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని సూచించారు.

# చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్

**మండల విద్యాధికారి శ్రీ రామ్ దాసు.**

**యుటిఎఫ్ మంచాల మండల అధ్యక్షులు డాక్టర్ అజ్మత్ ఖాన్.**

**విద్యార్థులు శాస్త్ర విజ్ఞానం పట్ల అవగాహన కలిగి ఉండాలి.**

**చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో 15 ఉన్నత పాఠశాలలు పాల్గొన్నారు.**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి నవంబర్ 26: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర మంచాల మండలంలో మండల స్థాయి జన విజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ మండల స్థాయిలో నిర్వహించడం జరిగింది . మంచాల మండలంలోని దాదాపు 15 ఉన్నత పాఠశాలలు ఈ పరీక్షలో పాల్గొన్నాయి. మండల స్థాయి పరీక్షలో దాదాపు 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు పరీక్షా చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పరీక్ష పేపర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరవనీయులు నారాయణ రెడ్డి రిలీజ్ చేస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియ జేశారు. తదుపరి విద్యార్థులు పరీక్షల్లో పాల్గొని పరీక్షలు రాశారు ఈ పరీక్షలో జిల్లాస్థాయి పోటీలకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఆరుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మంచాల బాలురు తెలంగాణ మోడల్ స్కూల్ ఆరుట్ల వివే కానంద పాఠశాల జిల్లా స్థాయి పరీక్షలకు ఎంపికయ్యారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీ రామ్ దాస్ విద్యార్థులకు ప్రమాణ పత్రాలు బహూకరిస్తూ పరీక్షలో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు పాల్గొన్న ప్రతి పాఠశాల విద్యార్థులను అభినందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పోటీ పరీక్షలను ఛాలెంజ్ గా తీసుకొని చదివి ఉత్తీర్ణులు కావాలన్నారు. పరీక్ష నిర్వహణలో పాల్గొన్న ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.విద్యార్థులు ఇంకా ముందు కూడా పోటీ పరీక్షల్లో నెగ్గి మంచి భవిష్యత్తును సంపాదించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జాపాల్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ భీమ్లా నాయక్,మండల కన్వీనర్ డాక్టర్ అజ్మత్ ఖాన్, తుల్జా రామ్, డాక్టర్ జగన్నాథ్ పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు తులజారామ్, సలీం ఖాన్, ఆనంద్ కుమార్ సాయి బాబు, మండల యాదయ్య,మోతిలాల్,తాళ్ల పల్లి గూడ ఉపాధ్యాయులు జ్ఞానేశ్వర్,ఆదర్శ పాఠశాలఉపాధ్యాయులు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యా వైజ్ఞానిక,ఇన్స్పైర్ అవార్డ్స్ మానాక్ ప్రదర్శనలో శ్రీ భాషిత పాఠశాల రాష్ట్రస్థాయికి ఎంపిక



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 26(నేటి శుభోదయ): ఆర్మూర్ లోని శ్రీ భాషిత పాఠశాల విద్యార్థులు బోధన్ లో జరిగిన జిల్లా స్థాయి ఇన్స్పైర్ అవార్డ్స్ మానాక్ లో తమ నాల్గు ప్రాజెక్టులకు విద్యార్థులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.అందులో 9వ తరగతికి చెందిన పి.నిహారికశ్రీ,ఎన్.అక్షయ ప్రదర్శించిన "వాయు నాణ్యతను కొలిచే దాన్ని నియంత్రించే ప్రాజెక్ట్ రాష్ట్రస్థాయి కి ఎంపిక కావడం వారికి జిల్లా విద్యాశాఖ అధికారుల ద్వారా ప్రశంస పత్రం,బహుమతులు అందుకున్నారని తెలిపారు.శ్రీ భాషిత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నాలుగు ప్రాజెక్టులు సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథం,సామాజిక ప్రయోజనం, నూతన ఆవిష్కరణలతో జడ్జిలను ఆకట్టుకున్నాయి.




శ్రీ భాషిత పాఠశాల ప్రతి సంవత్సరం నూతన మెలకువలతో ఇలాంటి సైన్స్ ప్రాజెక్టులు చేస్తూ జిల్లా స్థాయిలో అవార్డులు పొందడమే కాకుండా రాష్ట్రవ్యాప్త గౌరవాన్ని కూడా సొంతం చేసుకొంటోంది.పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ మాట్లాడుతూ విద్యా వైజ్ఞానిక ప్రదర్శన"లో ఇన్స్పైర్ అవార్డ్స్ మానాక్ శ్రీ భాషిత పాఠశాల రాష్ట్రస్థాయి కి ఎంపిక కావడం విద్యార్థులకు ప్రోత్సాహకరమని,ఈ ప్రాజెక్ట్ జాతీయ స్థాయిలో కూడా ఎంపిక అవుతుందని ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.ఆధునిక విజ్ఞానాన్ని విద్యార్థులకు అందించడానికి శ్రీ భాషిత పాఠశాల ఎప్పుడు ముందజ లో ఉంటుంది అని సుందర్ తెలిపారు.ఈ విజయానికి దోహదం చేసిన విద్యార్థులకు,మార్గనిర్దేశం చేసిన ఉపాధ్యాయులకు,అభినందనలు తెలియజేశారు.మా విద్యార్థులు రాబోయే రాష్ట్రస్థాయి పోటీలలో కూడా ప్రతిభను ప్రదర్శించి,జాతీయ స్థాయికి వెళ్లాలని,అంతేకాకుండా తోటి విద్యార్థులకు మార్గదర్శకంగా నిలవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్,ప్రిన్సిపల్స్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణాకు పాల్పడితే చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది

**జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా,ఐపిఎస్.**




నేటి శుభోదయ వికారాబాద్ : జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణాకు పాల్పడితే చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా,ఐపిఎస్. జిల్లాలో ఇసుక, ఎర్రమట్టి మరియు ఎర్ర రాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపిఎస్ గారు కఠిన చర్యలకు ఆదేశించారు. ఎస్పీ గారి ఆదేశాల మేరకు, జిల్లా టాస్క్ ఫోర్స్ నేతృత్వంలోని ప్రత్యేక బృందాలు జిల్లావ్యాప్తంగా అక్రమ రవాణాదారులపై ఉక్కుపాదం మోపాయి. ప్రభుత్వ అనుమతులు లేకుండా సహజ వనరులను తరలిస్తున్న వారిపై నిఘా పెంచి, వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏకకాలంలో మెరుపు దాడులు నిర్వహించారు. గత నాలుగు రోజులలో జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు 6 ఇసుక ట్రాక్టర్లను, 3ఎర్రమట్టి టిప్పర్ లను, ఒకటి ఎర్రరాయి లారీ ని మరియు ఒక జేసిబి తో కలిపి మొత్తం 10 వాహనాలను సీజ్ చేసి నిందితులపైనా కేసులు నమోదు చేయడం జరిగింది. అట్టి వివరాలలోకి వెళ్ళగా, ఈ విస్తృత తనిఖీలలో భాగంగా బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను, అలాగే, వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గిరిగేట్‌పల్లి గ్రామంలో అనుమతి లేకుండా ఎర్రమట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్ లారీలను మరియు ఒక జేసీబీ వాహనాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తాండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ఇసుక ట్రాక్టర్‌ను, యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎర్రరాయిని తరలిస్తున్న లారీని టాస్క్ ఫోర్స్ అధికారులు అదుపులోకి తీసుకొని, సంబంధిత పోలీస్ స్టేషన్లలో బాధ్యులైన డ్రైవరుల,యజమానులపైనా చట్టపరమైన కేసులు నమోదు చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహా మెహ్రా గారు మాట్లాడుతూ, ఈ అక్రమ రవాణా వలన ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లడమే కాక, పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని ఎస్పీ గారు తెలిపారు. జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ దాడులు నిరంతరం కొనసాగుతాయని తెలియజేశారు. జిల్లా ప్రజలు ఎవరైనా ఎక్కడైనా అక్రమ తరలింపులు జరిగిన, అసాంఘిక కార్యక్రమాలు జరిగిన వెంటనే జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులకు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ గారు తెలిపినారు.







# నేటి నుంచి నామినేషన్స్ షురూ

**క్లస్టర్ ల వారీగా రిటర్నింగ్ అధికారులు**



కేశంపేట (ప్రతినిధి నేటి శుభోదయ): రెండవ సాధారణ ఎన్నికల దృష్ట్యా కేశంపేట మండలం మొదటి పేస్ లో నిర్వహించబడుతున్నందున సందర్భంగా ఎలక్షన్ సిబ్బంది,రిటర్నింగ్ అధికారులు జోనల్ అధికారులు,పంచాయతీ కార్యదర్శులతో బుధవారం కేశంపేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రవిచంద్ర కాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం



ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో 29గ్రామ పంచాయతీలకు గాను 9 క్లస్టర్లను ఏర్పాటు చేశారన్నారు.సర్పంచ్,వార్డు సభ్యులకు నామినేషన్ వేసేందుకు కింద ఇచ్చిన క్లస్టర్లలో గురువారం 27/11/2025 నుండి 29/11/2025 వరకు మాత్రమే నామినేషన్స్ వేయాలని మీడియాకు రిటర్నింగ్ అధికారులు తెలిపారు.క్లస్టర్ల వివరాలు... కొత్తపేట, కేశంపేట, నిర్దవెల్లి, తొమ్మిది రేకుల,సంగెం,ఆల్వాల్,ఇప్పలపల్లి,పాపిరెడ్డి గూడ,వేముల్ నర్వ క్లస్టర్లలో నామినేషన్ వేయాలన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్, సిఐ,ఎస్ఐ,ఎంఈఓ,ఎంపీఓ. ఇతర అధికారులు హాజరయ్యారు..

## నిఘా నెత్రాల ఏర్పాటుకు 15 వేలు విరాళం



నేటిశుభోదయ తలకొండపల్లి : నేర రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని తలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఎ. శ్రీకాంత్ అన్నారు. బుధవారం చంద్రధన గ్రామానికి చెందిన బండేలా ప్రవీణ్ కుమార్ రెడ్డి 10000 రూపాయలు మరియు ఎన్నెడ్ల రాఘవేందర్ రెడ్డి (పోలీస్ హెడ్ కానిస్టేబుల్ ) 5000 రూపాయలు సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ. 15 వేల రూపాయలు ఎస్సై కె. శేఖర్ కి అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. నేరాలను అరికట్టడంలో, నేరస్థులను త్వరగా పట్టుకోవటంలో సీసీ కెమెరాలు కీలకంగా పనిచేస్తాయన్నారు.కార్యక్రమంలో ఏఎస్ఐ విష్ణువర్ధన్ రెడ్డి, కానిస్టేబుల్ జాషువా,శ్రీనివాస్ చంద్రధన గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి,రమేష్ శివాజీ,సత్తయ్య, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ పై అత్యాచారం చేసిన నిందితులను అరెస్టు చేసి రిమాండుకు తరలించిన కొత్తూరు పోలీసులు

**మహిళ దగ్గర నుంచి బంగారు ఆభరణాలు దొంగలించిన దుండగులు**




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 26 : కొత్తూరు మండలంలోని అక్కినేనిగూడ సమీపంలో మహిళను అత్యాచారం చేసిన నిందితులను కొత్తూరు పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు పంపించారు. కొత్తూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసయ్య వివరాల ప్రకారం రాజు తండ్రి తిరుమలయ్య మరియు అతని సమీప బంధువు అయిన ఎరుకలి లోకేష్ ఇద్దరు కలిసి బూర్గుల ఎక్స్ రోడ్ నుంచి ఒక మహిళను బైక్ పై ఎక్కించుకొని కొత్తూరు మండలంలోని అక్కినేని గూడ సమీపంలో ఒక నిర్మానుష్యమైన ప్రదేశంలో మహిళను అత్యాచారం చేసి ఆమెపై ఉన్న బంగారు వెండి ఆభరణాలు దొంగలించుకొని పరారయ్యారు మహిళ కుటుంబ సభ్యులు కొత్తూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా వెంబడి కేసును చేదించి నిందితులైన నల్లబోతుల సలేశ్వరం రాజు తండ్రి తిరుపతయ్య ఎలుకలి లోకేష్ అనే ఇద్దరి నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. కొత్తూరు సర్కులర్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఎవరైనా మహిళలపై అగత్యాలు చేసే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు

## చింత నిప్పు సుధాకర్ రావు కుటుంబ సభ్యులను పరామర్శించిన పొంగులేటి



వైరా నేటి శుభోదయ: వైరా నియోజకవర్గ కేంద్రంలోని వైరా మున్సిపాలిటీలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పార్టీ కుటుంబ సభ్యులను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రఘురామరెడ్డి,వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పరామర్శించారు వైరా మున్సిపాలిటీలోని ఆరో వార్డులో నివసిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు చింత నిప్పు సుధాకర్ రావు ఇటీవల అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు అదేవిధంగా పోలా శ్రీనివాసరావు





మాతృమూర్తి జయలక్ష్మి ఇటీవల మృతి చెందారు శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైరా పట్టణంలోని పలు పార్టీ కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించి పార్టీ కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫైడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్ర రాజశేఖర్, పీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు మున్సిపాలిటీ మాజీ చైర్మన్ జైపాల్, కాంగ్రెస్ నాయకులు ధర్నా రాజశేఖర్ , మిట్టపల్లి నాగి , బిడికి రత్నం, పోల శీను , కట్ల నాగరాజు, మచ్చ రామారావు వీరంశెట్టి సీతారాములు, జాలాది రామకృష్ణ, రేచర్ల సత్యం, అయిలూరి మోహన్ రెడ్డి , మండల నాయకులు పాల్గొన్నారు

## ఏడీ రామారావు కు ఘన సన్మానం

**స్థానిక విద్యుత్ శాఖ ఏఈ కె.రామారావు ఏడీ గా పదోన్నతి పోందిన**




నేలకొండపల్లి, నేటి శుభోదయ : బదీలీ పై వెళ్తున్న సందర్భంగా బుధవారం ఘనంగా సన్మానించారు. ఏఈ నుంచి ఇల్లందు ఏడీ గా పదోన్నతి పొందిన సందర్భంగా స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో పలువురు కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు... వినియోగదారులకు మంచి సేవలు అందించి ఉత్తమ అధికారిగా పేరుపొందారని ప్రశంసించారు. మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు తోళ్ల సురేష్, పట్టణ అధ్యక్షుడు గుండెపొంగు శ్రీకాంత్, మద్దెల కాళహస్తి. జర్నలిస్టు సంఘం ' నాయకులు పోలంపల్లి నాగేశ్వరరావు, పెంటమళ్ల కోటయ్య.గంజికుంట్ల వెంకన్న, అత్తులూరి హనుమంతరావు, మల్లేబోయిన ఉపేందర్, వడ్లమూడి వెంకటేశ్వర్లు. తేజావత్ గిరి, బీ.రాంబాబు

# నామినేషన్లు రిజక్ట్ కాకుండా చూసుకోవాలి




**రాజకీయ ప్రలోభాలకు గురికావద్దు**

**తహశీల్దార్ వి.వెంకటేశ్వరరావు.**

నేలకొండపల్లి, నేటి శుభోదయ : పంచాయతీ ఎన్నికల కు సంబంధించిన నామినేషన్లు తిరస్కరణ కు గురి కాకుండా సవి వివరంగా వివరించాలని నేలకొండపల్లి తహశీల్దార్. వి.వెంకటేశ్వర్లు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... నామినేషన్ల నుంచి కౌంటింగ్ వరకు ఆర్.వో లు అప్రమతంగా ఉండాలని సూచించారు. హెల్ప్ డెస్క్ ద్వారా అనిన వివరాలు ను తెలియజేయాలని సూచించారు. నామినేషన్ల ను క్షుణ్ణంగా పరిశీలించాలని... వారికి చైతన్యం కల్పించాలని సూచించారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఎలాంటి ప్రలోభాలకు గురి కావద్దని సూచించారు. ఈ నెల 30 న గ్రామ పంచాయతీ బోర్డుల వద్ద నోటిఫికేషన్ ను అంటించాలని సూచించారు. మూడు రోజుల పాటు నామినేషన్ల ను స్వీకరించాలని పేర్కొన్నారు. స్క్రూట్నీ, విత్ డ్రా, అభ్యర్థుల కు గుర్తుల ప్రక్రియలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికలలో ఆర్.వో.లు, ఏ.ఆర్.వో లు, సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ట్రైనర్ పెద్ది జగన్నాధం వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి శివ, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మణికంఠ నూతన ఫ్లెక్సీ,డిజైనింగ్ షాప్ ప్రారంభోత్సవం

**యువత స్వయం ఉపాధితో ఎదగాలి**

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకుడి ప్రభాకర్ రెడ్డి**




నేటిశుభోదయ తలకొండపల్లి: తలకొండపల్లి పట్టణంలో ప్రకాష్ గౌడ్ నూతనంగా ఏర్పాటు చేసినటువంటి మణికంఠ ఫ్లెక్స్ అండ్ డిజైనింగ్ షాప్ ఓపెనింగ్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథిగా తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకురి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ యువత స్వశక్తితో ఎదగాలని ప్రకాష్ గౌడ్ ఆదర్శంగా తీసుకొని యువత స్వశక్తితో జీవితంలో ఎదగాలని, ఫ్లెక్సీ, డిజైనింగ్ షాప్ మండల కేంద్రంలో మరింత అభివృద్ధి చెందాలని కోరుతున్నాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ డైరెక్టర్ మిట్టపల్లి అంజయ్య గుప్త ,పవన్ వాల్మీకి, ఎం డి గౌస్,ఇంద్రకంటి మల్లేష్ ,పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## అక్రమంగా గోవుల రవాణా చేస్తున్న లారీ ను పట్టుకున్న




**- పోలవరం డి.ఎస్.పి**

**ఒడిశా నుంచి హైదరాబాద్‌కు 45 ఆవుల అనధికార రవాణ్నా**

**డ్రైవర్లు, యజమాని పై కేసు నమోదు - పశువులను గోశాలకు తరలింపు**

**ఎస్ ఐ క్రాంతి కుమార్..**

జీలుగుమిల్లి : (నేటి శుభోదయ): జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ సమీపంలో బుధవారం ఉదయం వాహన తనిఖీలు నిర్వహించారు. పోలవరం డిఎస్పి వెంకటేశ్వరరావు, జీలుగుమిల్లి సీఐ బి. వెంకటేశ్వరరావు, ఎస్ ఐ వాసం క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో వారికి వచ్చిన సమాచారంపై పోలీసులు కట్టుదిట్టంగా తనిఖీలు చేపట్టారు. అనంతరం ఎస్ ఐ క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఒడిశా రాష్ట్రంలోని మోనాసంత ప్రాంతం నుంచి హైదరాబాద్ దిశగా బయలుదేరిన ఒక లారీని ఆపి పరిశీలించగా, అందులో 45 ఆవులను ఎటువంటి అనుమతులు లేకుండా, అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారని అన్నారు. రవాణాకు సంబంధించిన ఆధారాలు లేకపోవడంతో వెంటనే లారీని సీజ్ చేశారని. డ్రైవర్లతో పాటు పశువులను కొనుగోలు చేసిన వ్యక్తిపై కూడా కేసు నమోదు చేసినట్టు ఎస్ ఐ క్రాంతి తెలిపారు. పశువుల రక్షణ, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వాటిని సమీప గోశాలకు తరలింపు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. అక్రమ పశువుల రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టి, ఇలాంటి ఘటనలను అరికట్టేందుకు మరింత కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. జాతీయ రహదారులపై నిరంతర తనిఖీలు కొనసాగుతాయని, చట్టవిరుద్ధ రవాణాకు పాల్పడే వారికి ఉపశమనం ఉండదని హెచ్చరించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ఎస్ ఐ క్రాంతి - ప్రత్యేక చర్యలు



జీలుగుమిల్లి : (నేటి శుభోదయ): ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ కిషోర్ ఉత్తర్వులు మేరకు, జీలుగుమిల్లి స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ ఐ క్రాంతి కుమార్ అధ్యర్యంలో ద్విచక్ర వాహనదారుల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మోటార్ సైకిల్ ప్రమాదాలను, వాటి వల్ల జరిగే ప్రాణనష్టాన్ని నివారించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్లను ధరించాలని ఎస్ ఐ క్రాంతి కుమార్ సూచించారు.



హెల్మెట్ ధరించడం వల్ల జరిగే ప్రయోజనాలను ఆయన వాహనదారులకు వివరించారు. రోడ్డు భద్రత నియమాలపై వాహనదారులకు వ్యక్తిగతంగా కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎస్ ఐ స్వయంగా దగ్గరుండి కొంతమంది వాహనదారులకు హెల్మెట్లను ధరింపజేసి ఆదర్శంగా నిలిచారు. ప్రాణాలను కాపాడే హెల్మెట్‌ను నిర్లక్ష్యం చేయవద్దని, ఇది ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు.

## జీలుగుమిల్లి లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



జీలుగుమిల్లి : (నేటి శుభోదయ): జీలుగుమిల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ వాదుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం జరిగి విశేష ఆదరణ పొందింది. ఈ కార్యక్రమానికి ముఖ్యతిధిగా ఆంధ్రప్రదేశ్ మాజీ ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, క్రిస్టియన్, ముస్లిం మైనార్టీ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక సమానత్వంపై ఆయన అభిప్రాయాలు వ్యక్తం చేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్



చూపిన మార్గమే దేశ ప్రగతికి దిక్సూచి అని సభలో పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రాముఖ్యతను యువతలో పెంపొందించేందుకు భాగంగా వ్యాసరచన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో కందుల ప్రకాష్ మాష్టర్, న్యాయవాది జువ్వాల బాబ్జీ, బొంతు వెంకటేశ్వరావు, జనసేన



సీనియర్ నాయకులు చిర్రి శ్రీను, చిట్టిబొమ్మ శ్రీనివాసరావు, బూరుగు ప్రేమ్ కుమార్, సి ఐ టి యు మండల కార్యదర్శి చిట్టిబొమ్మ కొండలరావు, అందుగుల ఫ్రాన్సిస్, బొంతు రవి తేజ, గుమ్మళ్ళ దుర్గారావు, కంచర్ల సుబ్రహ్మణ్యం, పొనుగుమాటి సాయి, రవి, సీనియర్ జర్నలిస్ట్ బొంతు రామారావు, క్రొవ్విడి ప్రసాద్, బొంతు రాంబాబు, తదితరులు గ్రామస్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు



## వికసిత్ భారత్ లక్ష్యంగా.. ప్రధాని మోదీ లేఖ

ఢిల్లీ: రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం దేశ పౌరులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



లేఖ రాశారు. వికసిత్ భారత్ సాధనకు ప్రజలందరూ తమ విధులను నిబద్ధతతో ఆచరించాలని పిలుపునిచ్చారు. ఓటుహక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకొని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలన్నారు. 18 ఏళ్లు దాటిన విద్యార్థులను సన్మానిస్తూ కాలేజీలు, పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించాలని కోరారు. బలమైన ప్రజాస్వామ్యాన్ని నిర్మించడానికి పౌరులందరూ తమ రాజ్యాంగ విధులను తప్పక నిర్వర్తించాలని ప్రధాని మోదీ ఆ లేఖలో పేర్కొన్నారు. ఓటు హక్కును సక్రమంగా వినియోగించడం ద్వారా భారత ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యతను ఆయన గుర్తు చేశారు. ఈ పవిత్రమైన రోజున, 18 ఏళ్లు నిండి, మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకుంటున్న యువతను పాఠశాలలు, కళాశాలలలో ప్రత్యేకంగా గౌరవించాలని ప్రధాని మోదీ సూచించారు. తద్వారా యువతలో రాజ్యాంగం పట్ల అవగాహన పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ బోధించిన 'కర్తవ్యాల నిర్వహణ నుంచే హక్కులు ప్రవహిస్తాయి' అనే సూత్రాన్ని ప్రధాని గుర్తుచేస్తూ, విధులను నెరవేర్చడమే సామాజిక, ఆర్థిక పురోగతికి అసలైన పునాది అని అన్నారు. మనం తీసుకునే ప్రతి నిర్ణయం రాబోయే తరాల జీవితాలను రూపుదిద్దుతాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భారతదేశం వికసిత్ భారత్ దార్శనికత వైపు దూసుకుపోతున్న ఈ సమయంలో, పౌరులంతా రాజ్యాంగ విధులను అత్యంత ప్రధానమైనవిగా భావించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతీ మనిషికి గౌరవం, సమానత్వం, స్వేచ్ఛ అందించేందుకు రాజ్యాంగం అత్యంత ప్రాముఖ్యతనిస్తుందని అన్నారు. రాజ్యాంగం మనకు హక్కులతో సాధికారత కల్పిస్తున్నప్పటికీ, పౌరులుగా మన విధులను కూడా గుర్తు చేస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ?ప్రధాని మోదీ రాజ్యాంగాన్ని రూపొందించిన నిర్మాతలకు ఘన నివాళులర్పించారు. వారు అందించిన దార్శనికత, దూరదృష్టి వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రేరణగా నిలుస్తున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## ఢిల్లీలో పడిపోయిన గాలి నాణ్యతలు

న్యూఢిల్లీ : ఢిల్లీలో గతకొన్నిరోజులుగా 'వెరీ పూర్' కేటగిరిలోనే గాలి నాణ్యతలు నమోదవుతున్నాయి.



బుధవారం ఉదయం దేశ రాజధాని ప్రాంతంలో ఎక్యూఐ స్థాయిలు 335 వద్ద నమోదయ్యాయి. దీంతో ఈ స్థాయిల్ని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి వెరీ పూర్ కేటగిరీగా వర్గీకరించింది. అయితే గాలి నాణ్యతలు తీవ్ర ప్రమాదకర స్థాయి నుంచి వెరీ పూర్ కేటగిరీకింద ఎక్యూఐ నమోదైంది. రాబోయే ఐదు రోజుల్లో కూడా ఎక్యూఐ స్థాయిలు చాలా పేలవంగానే నమోదవ్వొచ్చు అని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది. ఈ పరిస్థితుల్లో బుధవారం ఢిల్లీలో 24 డిగ్రీ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు భారత వాతావరణ శాఖ వెల్లడించింది.

## 'సెన్యార్' తుపాన్ గా బలపడిన వాయుగుండం



తాడేపల్లి : మలక్కా జలసంధి ప్రాంతంలో తీవ్ర వాయుగుండం తుపాన్ గా బలపడిందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఈ తుపానుకు 'సెన్యార్'గా నామకరణం చేశారు. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా నెమ్మదిగా కదులుతూ ఈరోజు తుపానుగా బలపడిందని వెల్లడించింది. నైరుతి బంగాళాఖాతం, దక్షిణ శ్రీలంక మరియు హిందూ మహాసముద్రం మీదుగా అల్పపీడనం కొనసాగుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఇది రాబోయే 12 గంటల్లో ఉత్తర-వాయువ్య దిశగా కదులుతూ తీవ్ర అల్పపీడనంగా మారే అవకాశం ఉందంది. ఆ తదుపరి 24 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వివరించింది. గురువారం నుంచి మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని హెచ్చరించింది. వేటకు వెళ్లిన మత్స్యకారులు వెంటనే తిరిగి రావాలని సూచించింది. వీటి ప్రభావంతో శనివారం నుంచి మంగళవారం వరకు (నవంబర్ 29 నుంచి డిసెంబర్ 2) కోస్తాంధ్ర, రాయలసీమలో అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. రైతులు అప్రమత్తమై వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.ు

## 'అరుణాచల్' వివాదం: చైనా వాదనపై భారత్ మండిపాటు




న్యూఢిల్లీ: చైనాలోని షాంఘై విమానాశ్రయంలో అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన ఒక భారత మహిళను 18 గంటలకు పైగా నిర్బంధించడంపై భారత్ తన దౌత్యపరమైన నిరసన తెలియజేసింది. చట్టబద్ధంగా చెల్లుబాటు అయ్యే భారత పాస్‌పోర్ట్ ఉన్నప్పటికీ, ప్రేమా వాంగ్ థాంగ్‌డాక్.. లండన్ నుండి జపాన్‌కు వెళుతుండగా ట్రాన్సిట్ సమయంలో అడ్డుకోవడంతో ఈ వివాదం మొదలయ్యింది. చైనా అధికారులు ప్రేమా వాంగ్ థాంగ్‌డాక్ జన్మస్థలం అరుణాచల్ ప్రదేశ్ అయినందును ఆమె పాస్‌పోర్ట్ చెల్లదని ప్రకటించి, ఆమెను వేధింపులకు గురి చేశారు. కాగా ఈ ఘటన అంతర్జాతీయ విమానయాన నిబంధనలు, చైనా వలస నిబంధనలను స్పష్టంగా ఉల్లంఘించినట్లున్నదని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ)పేర్కొంది. ఈ ఘటనపై భారత ప్రభుత్వం చైనా తీరుపై తీవ్ర నిరసన తెలిపింది. ఈ వివాదం చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ జారీ చేసిన ప్రకటనతో మరింత తీవ్రమైంది. 'జాంగ్నాన్ చైనా భూభాగం. భారతదేశం చట్టవిరుద్ధంగా ఏర్పాటు చేసిన అరుణాచల్ ప్రదేశ్‌ను చైనా ఎప్పుడూ అంగీకరించలేదు' అని చైనా ప్రతినిధి పేర్కొన్నారు. దీనికి ప్రతిస్పందనగా ఎంఈఏ ప్రతినిధి రణధీర్ జైస్వాల్.. 'అరుణాచల్ ప్రదేశ్ భారతదేశంలో అంతర్భాగం. ఇది విడదీయరాని భాగం. ఇది వాస్తవం. చైనా వైపు నుండి ఎంత తిరస్కరణ వచ్చినా, ఈ వాస్తవాన్ని మార్చలేం' అని స్పష్టం చేశారు. ప్రయాణికురాలు థాంగ్‌డాక్ తన అనుభవాన్ని 'ఎక్స్'లో వివరిస్తూ, తన జన్మస్థలాన్ని లక్ష్యంగా చేసుకొని వేధించారని, పదేపదే ప్రశ్నించారని, విరుద్ధమైన సూచనలు ఇచ్చారని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన భారత్ ప్రభుత్వం చైనా అధికారులు హాస్యాస్పద కారణాలతో ప్రేమా వాంగ్ థాంగ్‌డాక్‌ను నిర్బంధించారని ఆరోపించింది. ఇది ద్వైపాక్షిక సంబంధాలను దెబ్బతీస్తుందని పేర్కొంది. భారత పౌరులను లక్ష్యంగా చేసుకోవడం సహించదగినదికాదని, అరుణాచల్ ప్రదేశ్ స్థితిపై చర్చకు అవకాశం లేదని న్యూఢిల్లీ స్పష్టంగా చైనాకు తన సందేశం పంపింది.

# కొల్లేరుకు అతిథులొచ్చారు!

### శీతాకాలంలో విడిది పక్షుల సందడి

### ఏటా 71 జాతులకు చెందిన 1.20 లక్షల విదేశీ వలస పక్షులు

### అక్టోబరు నుంచి మార్చి చివరి వరకు కనువిందు

### స్థానికంగా 210 రకాల పక్షి జాతులు ఉన్నట్టు గుర్తింపు

కైకలూరు: శీతాకాలపు విడిది పక్షుల కిలకిలారావాలతో కొల్లేరు కళకళలాడుతోంది. లక్షల కిలోమీటర్ల దూరం నుంచి తన రెక్కల చప్పుళ్లతో కొల్లేరుకు విదేశీ అతిథి పక్షులు వచ్చేశాయ్. ఏటా నవంబర్ నుంచి ఫిబ్రవరి వరకు కొల్లేరు పక్షుల వీక్షణకు అనువైన కాలం. ఈ ఏడాది ఎక్కువ మంది పర్యాటకులు కొల్లేరుకు విచ్చేస్తారని అటవీ శాఖ అంచనా వేస్తోంది. సర్వేల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 482 పక్షి జాతులు ఉన్నాయి. సింహభాగం 210 పక్షి జాతులు కొల్లేరులో సంచరిస్తాయి. కొల్లేరు ప్రాంతానికి రష్యా, బ్రిటన్, సైబీరియా, బంగ్లాదేశ్, నైజీరియా, ఆస్ట్రేలియా, శ్రీలంక తదితర 29 దేశాల నుంచి 71 జాతులకు చెందిన వలస జాతి పక్షులు 1.20 లక్షలు వస్తాయని అంచనా. ప్రపంచంలో పక్షి జాతులు 11,145 ఉండగా, భారతదేశంలో 1,378 ఉన్నాయి. భారతదేశ పక్షి జాతుల వాటా 12.3 శాతంగా ఉంది. కొల్లేరులో స్వదేశీ, విదేశీ అన్ని పక్షులూ కలిపి 4 లక్షల వరకు శీతాకాలంలో విహరిస్తాయి.

### పక్షుల అత్తారిల్లు కొల్లేరు

రెండు తెలుగు రాష్ట్రాల్లో రామ్‌సార్ సదస్సు గుర్తించిన ఏకైక చిత్తడి నేలల ప్రాంతం కొల్లేరు. దీని విస్తీర్ణం 2,22,300 ఎకరాలు. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో విస్తరించింది. కొల్లేరు 5వ కాంటూరు వరకు 77,135 ఎకరాలను కొల్లేరు అభయారణ్యంగా గుర్తించారు. ఇరు జిల్లాల్లో ఆటపాక, మాధవాపురం పక్షుల విహార కేంద్రాలు ప్రసిద్ధమైనవి. ఏటా శీతాకాలంలో విదేశీ పక్షులు ఇక్కడ గూళ్లు కట్టుకుని సంతానోత్పత్తితో మార్చి మొదటి వారంలో పుట్టింటికి వెళతాయి. కైకలూరు మండలం ఆటపాక పక్షుల కేంద్రంలో పెలికాన్ పక్షులు అధికంగా రావడంతో దీనికి పెలికాన్ ప్యారడైజ్‌గా నామకరణ చేశారు.



### బార్ టెయిల్డ్ గాడ్విట్

నిర్విరామంగా అత్యధిక దూరం ప్రయాణించే పక్షి బార్ టెయిల్డ్ గాడ్విట్. ఈ పక్షి ఎక్కడా ఆగకుండా 11 వేల కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. ఇవి కొల్లేరు అభయారణ్య ప్రాంతానికి ఏటా వస్తాయి.

### ఆర్కిటిక్ టర్న్

అత్యధిక దూరం వలస పోయే పక్షి ఆర్కిటిక్ టర్న్. ఏకంగా 12,200 కిలోమీటర్ల దూరాన్ని కేవలం ఎనిమిదిన్నర రోజుల్లోనే చేరుకుంటుంది. అలస్కా నుంచి న్యూజిలాండ్‌కు వలస వెళ్తుంది.

### బార్ హెడెడ్ గీస్

ఎక్కువ ఎత్తున ఎగిరే వలస పక్షి బాతు జాతికి చెందిన బార్ హెడెడ్ గీస్. ఇది సముద్రమట్టానికి దాదాపు 8.8 కిలోమీటర్ల ఎత్తున ఎగురుతుంది. ఈ జాతికి చెందిన పక్షులు హిమాలయాల నుంచి ప్రయాణించి, భారత భూభాగంలోని చిలుకా, పులికాట్ తదితర సరస్సులకు వస్తాయి.

### గ్రేట్ స్నైప్

అత్యధిక వేగంతో ప్రయాణించే వలస పక్షి గ్రేట్ స్నైప్, ఈ పక్షి గంటకు 96.5 కిలోమీటర్ల వేగంతో దాదాపు 6,500 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. దీనిని పరికరాలతో వీక్షించడం కూడా కష్టం.

### కొల్లేరుకు ప్రతి ఏటా వచ్చే విదేశీ వలస పక్షులు..

నార్తరన్ పిన్‌టైల్ (సూది తోక బాతు), రెడ్ క్రిస్టడ్ పోచర్డ్ (ఎర్రతల చిలువ), కామన్ శాండ్ పైపర్ (ఉల్లంకి పిట్ట), పసిఫిక్ గోల్డెన్ ప్లోవర్ (బంగారు ఉల్లంకి), కామన్ రెడ్ షాంక్ (ఎర్రకాళ్ల ఉల్లంక్), బ్రాహ్మణి షెల్ డక్(బాపన బాతు), గ్రేట్ వైట్ పెలికాన్ (తెల్ల చిలుక బాతు), బ్లాక్ క్యాప్డ్ కింగ్‌ఫిషర్(నల్ల తల బుచ్చిగాడు), గుల్ బిల్డ్ టర్న్(గౌరి కాకి ముక్కు రేవుపిట్ట), కాస్పియన్ టర్న్(సముద్రపు కాకి), గ్రేటర్ శాండ్ ప్లోవర్(పెద్ద ఇసుక ఉల్లంకి), రూఫ్ (ఈల వేసే పెద్ద చిలువ), మార్ష్ శాండ్‌పైపర్ (చిత్తడి ఉల్లంకి) వంటివి దాదాపు 71 జాతులు ఉన్నట్టు గుర్తించారు.

### పక్షులకు ఎల్లలుండవు

ఆకాశంలో స్వేచ్ఛగా ఎగిరే పిట్టలకు ఎల్లలుండవు. శీతాకాలంలో హిమాలయాలకు దూరంగా నార్తరన్ దేశాలు మంచుతో ఉంటా యి. దీంతో ఆహారం కోసం పక్షులు వలస వస్తాయి. చిత్తడి నేలల ప్రాంతమైన కొల్లేరు వీటికి అనువైన ప్రాంతం. ఈ ప్రాంతంలో కాలుష్యం కారణంగా వలస పక్షులు తగ్గుతున్నాయి. చిత్తడి నేలల పరిరక్షణ అందరి బాధ్యతగా ఉండాలి.

### పక్షులను ప్రేమించాలి

పక్షులను నేస్తాలుగా భావించి ఆదరించాలి. కొల్లేరు వాతావరణం అనుకూలంగా ఉండటంతో పక్షులు వలస వస్తున్నాయి. అటవీ శాఖ పక్షుల రక్షణకు అనేక చర్యలు తీసుకుంటోంది. ఈ ఏడాది డిసెంబర్ చివరన ఏషియన్ వాటర్ బర్డ్స్ సెన్సస్(ఏడబ్ల్యూసీ) చేయాలని భావిస్తున్నాం. ఏలూరు జిల్లాలో ఆటపాక, మాధవాపురంలో పక్షుల విహార కేంద్రాలను అభివృద్ధి చేశాం. కొల్లేరు పక్షుల వీక్షణకు ఇదే అనువైన సమయం.

# జీ20 సరికొత్త మార్గం

దేశాల మధ్య సహకారం పెంపొందించటం ద్వారా అంతర్జాతీయ ఆర్థిక సుస్థిరత సాధించాలన్న సంకల్పంతో పదిహేడేళ్ల క్రితం ఏర్పడిన జీ20 తొలిసారి అమెరికాను ధిక్కరించింది. దక్షిణాఫ్రికాలోని జొహాన్నెస్‌బర్గ్‌లో వరసగా రెండు రోజులు కొనసాగి ఆదివారం ముగిసిన సంస్థ శిఖరాగ్ర సదస్సుకు అమెరికా ముఖం చాటేయగా, దాన్ని బతిమాలటా నికీ, నచ్చజెప్పి ఒప్పించటానికీ ఒక్కరంటే ఒక్కరు ప్రయత్నించిన దాఖలా లేదు. డోనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడయ్యాక తన విపరీత పోకడలతో ఇంటా బయటా వ్యతిరేకత మూటగట్టుకుంటున్నారు. శ్వేతజాతి అమెరికన్లకు ఏదో ఒరగబెడుతున్నట్టు కనబడటం కోసం ప్రమాదకర నిర్ణయాలు తీసుకుంటున్నారు. పర్యావరణ క్షీణత పెద్ద బోగస్ అని వాదించటమేగాక, బొగ్గు, ఇతర శిలాజ ఇంధనాలను వినియోగించే పరిశ్రమలకు రాయితీలిస్తున్నారు. వేరే దేశాలు కూడా తన బాటలోనే నడవాలంటూ ప్రోత్సహి స్తున్నారు. మానవ కార్యకలాపాల పర్యవసానంగా భూగోళం వేడెక్కుతున్నదని, ఇది ధరిత్రి మనుగడకే పెను ముప్పని శాస్త్రవేత్తలంతా ముక్తకంఠంతో చెబుతున్నా మొండిగా వ్యవహరిస్తున్నారు. అంతర్జాతీయంగానూ అదే బాణీ అందుకున్నారు. జొహాన్నెస్‌బర్గ్ సదస్సు ప్రధాన ధ్యేయమే వాతావరణ మార్పులపై చర్చించి తగు చర్యల కోసం ప్రపంచ దేశాలకు పిలుపునివ్వటం గనుక ట్రంప్ గుర్రుగా ఉన్నారు. సదస్సు ఎజెండాను మార్చమంటూ గత కొన్ని వారాలుగా ఒత్తిడి తెచ్చారు. అది సాధ్యపడక పోవడంతో శ్వేత జాతి మైనారిటీల పట్ల దక్షిణాఫ్రికా ప్రభుత్వం వివక్ష ప్రదర్శిస్తున్నదని, అందుకు నిరసనగానే సదస్సుకు గైర్హాజరు కాదల్చుకున్నట్టు ప్రచారం లంకించు కున్నారు. ట్రంప్‌కు వంతపాడే అర్జెంటీనా అధ్యక్షుడు జావియర్ మిలీ కూడా సదస్సుకు రాలేదు. కావడానికి జీ20 సంపన్న రాజ్యాల సంస్థే అయినా దక్షిణాఫ్రికా వంటి వెనకబడిన దేశంలో సదస్సు జరిగింది. ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న సమస్యలపై ఉమ్మడి అవగాహ నకు రావాలన్న ధ్యేయంతో ఈ సంస్థ ఏర్పాటైంది. ఇందులో వర్ధమాన దేశాలకు సైతం భాగస్వామ్యం కల్పించారు. ప్రపంచంలో మూడింట రెండొంతుల జనాభా గల దేశా లకూ, ప్రపంచ స్థూల ఉత్పత్తిలో దాదాపు 85 శాతం వాటా ఉన్న ఆర్థిక వ్యవస్థలకూ ఇది ప్రాతినిధ్యం వహిస్తోంది. ఈ సదస్సు నుంచి దూరం జరిగితే






ప్రపంచంలో ఏకాకిగా మిగులుతామన్న స్పృహ ట్రంప్‌కు లేకపోయింది. 'నేను లేకుండా శిఖరాగ్ర సదస్సు డిక్లరేషన్‌ను విడుదల చేయొద్దని ట్రంప్ తీవ్రంగా ఒత్తిడి తెచ్చినా సదస్సు బేఖాతరు చేసింది. అంతేగాక సంప్రదాయానికి భిన్నంగా తొలి రోజునే డిక్లరేషన్‌ను ఆమోదించింది. తన గైర్హాజర్ అయోమయాన్ని సృష్టించి, డిక్లరేషన్ ఆమోదానికి అధినేతలు తటపటా యిస్తారని ట్రంప్ అనుకున్నారు. కానీ 'అయ్య వచ్చేదాకా అమావాస్య ఆగద'ని జీ20 తేల్చిచెప్పింది. వాస్తవానికి సంస్థ అధ్యక్ష పదవి అమెరికాకు రావాలి. కానీ సదస్సుకు ట్రంప్ గైర్హాజరు కావటం, కనీసం ఉన్నతాధికారులనైనా పంపక, జూనియర్ అధికారితో సరిపుచ్చటానికి నిరసనగా అధ్యక్ష పదవి బదిలీకి దక్షిణాఫ్రికా నిరాకరించింది. అది ఎప్పుడుంటుందో, అసలు జీ20లో అమెరికా కొనసాగుతుందో లేదో చెప్పలేని స్థితి ఏర్పడింది. అమెరికాలోని మియామిలో వచ్చే ఏడాది జరగాల్సిన తదుపరి సదస్సుపైనా అనిశ్చితి అలుముకుంది. భారత, చైనా, రష్యాలేకాక అమెరికా శిబిరంలో ఉండాల్సిన జర్మనీ, ఫ్రాన్స్, బ్రిటన్, జపాన్, కెనడాలు సైతం ఈ సదస్సులో పాల్గొని వాతావరణ సమస్యలపైనా, ప్రపంచ అసమానతలపైనా దృష్టిపెట్టిన డిక్లరేషన్‌ను ముక్తకంఠంతో ఆమోదించాయి. పునరుత్పాదక ఇంధన వనరులపై, నిరుపేద దేశాల రుణవిమోచనపై కూడా అవగాహన కుదిరింది. భారత్ సూచించిన విధంగా ఉగ్రవాదంపైనా, మాదకద్రవ్యాలపైనా సమష్టిగా తలపడటానికి ఆమోదం తెలిపాయి. వాతావరణ సమస్యలపై శిఖరాగ్ర సదస్సు అంగీ కారానికి రావటం ట్రంప్ జీర్ణించుకోలేనిది. సదస్సు ఆమోదించిన అంశాల్లో మెజా రిటీ పేద దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలకు సంబంధించినవే. తనది ఇక గత వైభవమేనని, ఇటువంటి సదస్సులకు దూరంగా ఉంటే అంతిమంగా తన ప్రతిష్ఠ మరింత మసకబారుతుందని అమెరికా గ్రహించాలి.

# స్వేచ్ఛ ప్రజల స్వేచ్ఛను చోరీ చేసిన రాజ్యాంగ ద్రోహి జగన్ రెడ్డి..

### కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే పంచాయతీ వ్యవస్థను గాడి లో పెట్టారు,,,

### పత్రిక స్వేచ్ఛను కాలరాసిన వైసిపి ప్రభుత్వం,,,

### టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్,,,

అమరావతి నవంబర్ 26,(నేటి శుభోదయ): 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజు.. ప్రతి ఏటా ఈ రోజును మనం రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తెలిపారు అమరావతిలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రెండు సంవత్సరాలు, 11 నెలలు, 18 రోజుల్లో రూపొందించబడిన ప్రపంచంలోనే గొప్ప లిఖిత రాజ్యాంగం భారత రాజ్యాంగమని. భారత రాజ్యాంగం ఆమోదం పొంది నేటికీ 76 ఏళ్లు.ఎందరో మేధావుల కృషితో సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా భారతావనిని నిలబెట్టేలా రాజ్యాంగాన్ని రూపొందించి భారత ప్రజలకు స్వేచ్ఛా వాయువులను అందించిన మహనీయుడు భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, బాబా సాహెబ్ అంబేద్కర్ దేశంలో ఎన్నో మతాలు, కులాలు, జాతులు కలిసి మనుగడ సాగిస్తున్నాయంటే అది రాజ్యాంగం గొప్పతనమని ఆయన కొనియాడారు ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడటంలో రాజ్యాంగం పాత్ర కీలకం పోషిస్తుందని. ప్రధాని నరేంద్ర మోదీ ప్రేరణతో 2015 మంచి ఏటా రాజ్యాంగ దినోత్సవం నిర్వహిస్తున్నామని గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో ప్రజాస్వామ్యం పరిహాసం అయిందని ఆయన మండిపడ్డారు ప్రజాస్వామ్యం అన్న పదానికి అర్థమే మారిపోయిందని ఎస్సీ ఎస్టీ బీసీ లు రాజ్యాధికారం చేపట్టడంలో రత రాజ్యాంగం కీలక పాత్ర పోషించిందని గత పాలనలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాలరాసి, అనైతికమైన, అప్రజాస్వామిక విధానాల ద్వారా ప్రజల గొంతుకను అణచి బ్రిటిష్ పాలనను తలపించే విధంగా పాలన సాగిందని ఆయన విమర్శించారు. జగన్ వైసీపీ మంత్రులు, వైసీపీ ఎమ్మెల్యేలు, వైసీపీ పే-టీఎం బ్యాచ్ తో సహా న్యాయ వ్యవస్థపై పగడ్డందిగా దాడులు చేశారని గత ఐదేళ్ల పాలనలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాలరాస్తూ విధ్వంసాని పునాదులు వేశారని అధికారం చేపట్టిన 20రోజుల్లోనే ప్రజా వేదిక కూల్చి ప్రజాస్వామ్యానికి తూట్లు



పొడిచారని ఆయన విమర్శించారు అప్పటి వైసీపీ ఎంపీ రఘు రామకృష్ణం రాజును అక్రమంగా అరెస్టు చేసి థార్డ్ డిగ్రీ ప్రయోగించి రాష్ట్రంలో ప్రజా స్వామ్యానికి తూట్లు పొడిచారని ఆయన విమర్శించారు గత ప్రభుత్వంలో జీవో నెంబర్ 2430 తీసుకొచ్చి పత్రికా స్వేచ్ఛను కాలరాస్తూ ఏబీఎన్ టీవీ 5 చానళ్ళ ప్రసారాలు నిలిపివేయాలంటూ వైసీపీ నాయకులు ఎం ఎస్ ఓ ల మీద బలవంతంగా ఒత్తిడి తెచ్చారని ప్రశ్నించిన జర్నలిస్టులపై దాడులు చేశారని ఆయన మండిపడ్డారు రాజధాని కోసం తమ భూములు త్యాగం చేసిన రైతులపై దాడి చేసి దళిత రైతుల చేతులకు బేడలు వేసి తీవ్రవాదులు లాకెళ్లినట్టు లాకెళ్లి దళిత రైతులను 18 రోజులు జైల్లో పెట్టారని ఆయన విమర్శించారు తమ పార్టీకి శాసనమండలిలో బలం లేదని మండల్ లేని రద్దు చేయాలని చూసిన దుర్మార్గుల పాలనలో నాడు మనం చూసామని ఆయన గుర్తు చేశారు గత ఐదేళ్ల రాష్ట్ర ప్రభుత్వం 5 వేలకు పైగా కోర్టు దిక్కరణ కేసులు ఎదుర్కొంటుందంటే రాష్ట్రంలో ఎంతగా రాజ్యాంగ వ్యతిరేకత పాలన నడిచిందో ప్రజలు అర్థం చేసుకున్నారని కాబట్టే నేడు వైసీపీ పార్టీకి 11 సీట్లు మాత్రమే ఇచ్చారని ఆయన గుర్తు చేశారు గత ప్రభుత్వంలో హైకోర్టు న్యాయవాదులను దూషిస్తే వారే పిటిషన్ వేసుకోవాల్సి వచ్చిందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పైనే ఆరోపణ చేస్తూ సాక్షాత్తు అప్పటి ముఖ్యమంత్రి లేఖ రాయడం దేశ చరిత్రలో మొట్టమొదటిసారి అని ఆయన గుర్తు చేశారు గత ప్రభుత్వ పంచాయతీ నిధులు దారి మళ్ళించి పంచాయతీ వ్యవస్థను జగన్ రెడ్డి సర్వ నాశనం చేశాడని ఆయన విమర్శించారు కూటమి ప్రభుత్వంలో అధికారులకు వచ్చిన 18 నెలల్లోనే పంచాయతీ వ్యవస్థను ఆర్టికల్ 73, 74, సవరణ గాడిలో పెట్టామని కేంద్రం విడుదల చేసిన నిధులను పంచాయతీలకు నేరుగా విడుదల చేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు గత ఐదేళ్లలో రాజ్యాంగాన్ని కాలరాస్తూ ప్రజల స్వేచ్ఛను చోరీచేసిన రాజ్యాంగ ద్రోహి జగన్ రెడ్డి అని దేశ ఐక్యత రాష్ట్ర ప్రగతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పాతర్ల రమేష్ తెలిపారు

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620